పాఠకుల
గత వారం రోజుల్లో వివిధ దేశాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
30-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 241 పేజీలు : 10+4 వెల : 6.50



3న తెలంగాణలో కేంద్ర ఎన్నికల సంఘం పర్యటన 2లో

మహిళా బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం 5లో


# టిక్కెట్ల పరుగు ఇంకెంత దూరం!

## సమస్యల పరిష్కారానికి రాహుల్ రంగప్రవేశం

## కెసి, రేవంత్, సునీల్‌తో వర్చువల్ చర్చలు

## అక్టోబర్ రెండో వారంలో తొలి జాబితా!

## అంతఃకలహాలకు దారితీసిన 'స్క్రీనింగ్' సమావేశాలు



శుక్రవారం న్యూఢిల్లీలో రాహుల్‌తో భేటీ అయిన మైనంపల్లి. చిత్రలో మాణిక్‌ఠాక్రే, రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త :** తెలంగాణ శాసనసభ ఎన్నికల బరిలో నిలిపేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియకు మెరుపు సర్వేక్షణ ఆలస్యంతో గ్రహణం పట్టింది.మెరుపు సర్వేక్షణ ఆలస్యంగా కొనసాగుతుండటంతో శుక్రవారం జరుగాల్సిన స్క్రీనింగ్ కమిటీ సమావేశం వాయిదా పడింది. తెలంగణ టికెట్ల పంచాయతీ తీర్పరిగా రాహుల్ గాంధీ రంగ ప్రవేశం చేసినట్లు తెలిసింది. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్,సునీల్ కనుగోలుతో రాహుల్ సమాలోచనలు చేశారు.అభ్యర్థుల ఎంపిక విషయంలో స్క్రీనింగ్ కమిటీలో తలెత్తిన భిన్నాభిప్రాయాలను రాహుల్ దృష్టికి తీసుకెళ్లారు. అర్థగంట పాటు సాగిన సమాలోచనలో మెరుపు సర్వేక్షణ తీరు తెన్నులు కూడా సమీక్ష చేసినట్లు తెలిసింది.

రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి, కెసివేణుగోపాల్, సునీల్ కనుగోలు టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నట్లు తెలిసింది. వ్యక్తిగత రాగద్వేషాలకు వెళ్లకుండా సర్వే చేసి అభ్యర్థుల విజయావకాశాలను నిర్ధారించాలని రాహుల్ వారికి సూచించినట్లు తెలిసింది. మెరుపు సర్వేక్షణ సమాచార ఫలితాలు ఆలస్యం కావడంతో అభ్యర్థుల జాబితా విడుదల ప్రహసనం అక్టోబర్ రెండో వారం ప్రారంభ వరకు కొనసాగే అవకాశం వుంది. స్క్రీనింగ్ కమిటి సెప్టెంబరు 21,22,23 తేదిలలో ఢిల్లీలో సమావేశమైనపుడు కాంగ్రెస్ నాయకుల మధ్య విభేధాలు రచ్చరచ్చగా మారి అర్థాంతరంగా సమావేశం ముగించాల్సి వచ్చింది. సునీల్ కనుగోలు సర్వేల విశ్వసనీయతపై కూడా పాత కాంగ్రెస్ నాయకులు అనుమానాలు వ్యక్తం చేసినట్లు తెలిసింది.

పిసిసి రేవంత్‌రెడ్డికి అనుకూలంగా సర్వేఫలితాలు వుంటాయని ఎత్తిచూపారు. హైదరాబాద్‌లో స్క్రీనింగ్ కమిటీ ఆమోదించి రూపొందిచిన జాబితాలో పేర్లు కూడా మార్పు వుండటంతో స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ ≫2



## 'జమిలి' ఇప్పుడే కాదు..

# 2029 నుంచి!

## తేల్చి చెప్పిన 'లా' కమిషన్

## నివేదికకు మరికొంత వ్యవధి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** దేశవ్యాప్తంగా శాసనసభల పదవీకాలం కుదించడం లేదా పొడిగించడంద్వారా లోక్‌సభతోపాటే అసెంబ్లీలకు సైతం ఎన్నికలు నిర్వహించే ప్రతిపాదనను లాకమిషన్ పరిశీలన చేస్తోంది. ప్రస్తుతం వచ్చే ఏడాదిజరిగే లోక్‌సభ ఎన్నికలతో రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించడం కష్టమని లాకమిషన్ తేల్చిచెప్పింది. 2029లో జరిగే ఎన్నికల్లో మాత్రమే జమిలి ఎన్నికలు సాధ్యం అవుతుందని అంచనావేస్తున్నారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకోసం ప్రభుత్వం ఇప్పటికే ఒక ఉన్నతస్థాయి కమిటీపనిచేస్తోంది. జాతీయస్థాయిలోను, రాష్ట్రాలకు ప్రస్తుత ఆదేశంతో పాటు మూడోశ్రేణి జరిగే ఎన్నికలను కూడా చేర్చాలని లాకమిషన్‌ను కేంద్రం కోరుతోంది. లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఉపయోగపడే విధంగా ఉమ్మడి ఓటర్ల జాబితాను నిర్ధారించేందుకు లా ప్యానెల్ ఒక యంత్రాంగాన్ని రూపొందిస్తున్నట్లు ఇపుడు ఎన్నికల సంఘం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లు నిర్వహిస్తున్న దాదాపు ఒకేవిధమైన కసరత్తుకోసం వ్యయాన్ని మరియు మానవ వనరులు ఉపయోగించడాన్ని కూడా తగ్గించేందుకు వీలుగా లాకమిషన్ కసరత్తులుచేస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగా ఉన్నందున ఏకకాల ఎన్నికలపై లా కమిషన్ నివేదిక సిద్ధంగా లేదని వారంటున్నారు.

2029 నుంచి మాత్రమే అన్ని ఎన్నికలను ఒకేసారి ననిర్వహించే విధంగా వివిధ అసెంబ్లీల గడువు పెంచడం లేదా పొడిగించడం వంటివి సిఫారసు చేస్తుందని సమాచారం. అలాగే ఓటర్లు కూడా ఐదేళ్లకొకసారి మాత్రమే పోలింగ్ బూత్‌లకు వెళ్లే ప్రక్రియను అమలుచేయాలని లాకమిషన్ ప్రతిపాదిస్తోంది. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగేందుకు విధివిధానాలను రూపొందిస్తున్నామని కమిషన్ చెపుతోంది. ప్రస్తుతం అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలను కలిపి నిర్వహించే ≫2



## ప్రధాని పర్యటనకు అంతా సిద్ధం

మహబూబ్‌నగర్‌లో రూ. 13,545 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు

బహిరంగసభల్లో ప్రసంగించనున్న ప్రధాని

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

# రేపు పాలమూరు 3న ఇందూరు

**హైదరాబాద్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి అక్టోబరు 1, 3తేదీలలో రాష్ట్రంలో పర్యటించనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అక్టోబరు 1వ తేదిన పాలమూరులో, 3వ తేదిన ఇందూరు పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతో పాటు, పూర్తయిన ప్రాజెక్టులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రధాని పర్యటనకు వచ్చినప్పుడల్లా సిఎం కెసిఆర్‌కు జ్వరం వస్తుందని ఎద్దేవా చేశారు.

తెలంగాణకు కేంద్రం ఏం చేసింది అన్నదారిపై చర్చకు రావలన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనలో ప్రధాని చేతుల మీదుగా రూ.13,545 కోట్ల విలువైన పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. రూ.505 కోట్లతో నిర్మించిన మునీరాబాద్- మహబూబ్‌నగర్ ప్రాజెక్టులో భాగమైన జక్లేర్ కృష్ణ కొత్తలైను జాతికి అంకితం చేస్తాన్నారు. దీని ద్వారా హైదరాబాద్-గోవా మధ్య 3గంటల దూరం తగ్గుతుంది. కృష్ణస్టేషన్ నుంచి కాచిగూడ, -రాయచూర్- కాచిగూడ డెమో సర్వీస్ ప్రారంభించడంతో పాటు రూ.6404కోట్ల విలువైన జాతీయ రహదారులకు సంబంధించిన పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. రూ.2457కోట్లతో నిర్మించిన ఎన్‌హెచ్ 365బిబిలో భాగమైన సూర్యాపేట-ఖమ్మం ఫోర్ లైన్‌ను ప్రారంభిస్తారని, దీంతోపాటు రూ.2661 కోట్ల విలువైన హసన్-చర్లపల్లి ఎల్‌పిజి పైప్‌లైన్ పనులను జాతికిం అంకితం చేస్తారన్నారు. తెలంగాణ 230 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ ఉండగా, ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో 130 కిలోమీటర్లు ఉంది. దీంతోపాటు రూ.1932కోట్లతో కృష్ణపట్నం-హైదరాబాద్ మధ్య మల్టీ ప్రాజెక్టు పైప్‌లైన్‌కు శంకుస్థాన, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రూ.81.27కోట్లతో నిర్మించిన స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ భవనాన్ని ప్రారంభించనున్నారు. రూ.1200 కోట్లతో 76 కిలోమీటర్ల మేర నిర్మించిన మనోహరబాద్-సిద్దిపేట కొత్త ≫2



## రెండోరోజునా ప్రశాంతంగా నిమజ్జనం

### - మీడియాతో కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** జంట నగరాలలో గణేష్ నిమజ్జనం రెండవరోజుకూడా ప్రశాంతంగా కొనసాగిందని సిటీ కొత్వాల్ ఆనంద్ తెలిపారు. నిమజ్జనం సాఫీగా సాగేందుకు పోలీసులంతా సమిష్టిగా నిద్రాహారాలు మాని కృషిచేశారని ఆయన అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం నెక్లెస్ రోడ్‌వద్ద నిమజ్జనం జరిగే ప్రాంతంలో ఆయన మీ డియాతో మాట్లాడుతూ శుక్రవారంరాత్రివరకు అంతా ముగుస్తుందన్నారు. ≫2

## బాలుడి హత్య కేసులో నిందితునికి ఉరిశిక్ష

సంచలన తీర్పు ఇచ్చిన మానుకోట జిల్లా జడ్జి

## త్వరలో కాంగ్రెస్ గూటికి మోత్కుపల్లి నర్సింహులు

బెంగుళూరులో డికెతో భేటీ

3లో

# లైఫ్‌సైన్స్‌లో రూ. 16650 కోట్ల పెట్టుబడులు

**హైదరాబాద్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** హైదరాబాద్ కేంద్రంగా తన కార్యకలాపాలను మరింతగా విస్తరించేందుకు ప్రపంచ ప్రఖ్యాత ప్రైవేటు ఈక్విటి పెట్టుబడిదారు సంస్థ అడ్వెంట్ ఇంటర్నేషనల్ ముందుకు వచ్చింది. అడ్వెంట్ ఇంటర్నేషనల్ సంస్థ హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ రంగంలో రెండు బిలియన్ డాలర్లు అంటే దాదాపు భారత కరెన్సీ ప్రకారం రూ.16650కోట్లు మేర పెట్టుబడులను హైదరాబాద్‌లో పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఈ భారీ పెట్టుబడి కేవలం భారతదేశంలోనే కాదు, ఆసియా ఖండంలో ఈ లైఫ్ సైన్సెస్ రంగంలో అతిపెద్ద పెట్టుబడిగా చెప్పవచ్చు. ఈ పెట్టుబడి ద్వారా తమ సంస్థ ఏపిఐ, కాంట్రాక్టు డెవలప్‌మెంట్ అండ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో అగ్రస్థానంలో నిలిచేందుకు దోహదపడుతుందని తెలిపింది. తమ పెట్టుబడితో పాటు జినోన్ వ్యాలీలో 50వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు అడ్వెంట్ ఇంటర్నేషనల్ తెలియజేసింది. అడ్వెంట్ ఇంటర్నేషనల్ సంస్థ హైదరాబాద్ సువెన్ ఫార్మసుటికల్ కంపెనీలో రూ.9589 కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టనుంది. దీంతో పాటు తన కోహన్స్ ఫ్లాట్ఫారం ద్వారా మరిన్ని సంస్థలలో పెట్టుబడులు పెట్టేందుకు నిర్ణయం తీసుకుంది. తన ఆర్‌ఏ కెమ్ ఫార్మా, జెడ్‌సిఎల్ కెమికల్స్, ఆవ్రా లాబరేటరీ వంటి సంస్థలకు హైదరాబాద్‌ను తన కేంద్రం స్థానంగా ఎంచుకున్నది.

# హరిత తెలంగాణ ఘనత కెసిఆర్‌దే

## వందపడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన మంత్రి హరీష్‌రావు



వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు

**తుంగతుర్తి 29 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చటి తెలంగాణ ప్రాంతంగా మార్చడంతో పాటు కాలేశ్వరం జలాలతో ఈ ప్రాంత రైతాంగానికి రెండు పంటలకు సరిపడా నీళ్లు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే చెందుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 45 కోట్ల నిధులతో 100 పడకల ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తాను కృషి చేస్తానని అన్నారు. మోత్కూర్‌లో కూడా 30 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. కులాలకు మతాలకుఅతీతంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశంలోనే తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారిందన్నారు. కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 10 కోట్లకు కాంగ్రెస్ ఎమ్మెల్యే సీట్లను అమ్ముకుంటున్నారని ఆ పార్టీవారే చెప్పుతున్నారని అన్నారు. రేపు రాష్ట్రాన్ని కాంగ్రెస్‌పార్టీకి అప్పజెప్పితే రాష్ట్రాన్ని అమ్మేస్తారన్నారు. కాంగ్రెస్‌లో ఆర్ గ్యారంటీలు చేశారని అసలు కాంగ్రెస్‌కు వారంటీ లేదని గ్యారెంటి ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఎక్కడ అమలు కావడం లేదని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఇస్తున్న 24 గంటల కరెంట్ దేశంలోనే మన రాష్ట్రం ముందుందని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పెన్షన్ 1000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని కరెంట్ కూడా రోజుకు 7 గంటలు కూడా ఇవ్వడం లేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంట్ చాలని అంటున్నారని 24 గంటల కరెంట్ ఇచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలా లేక మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలా అని ప్రజలను అడిగారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అప్పులు ఆత్మహత్యలు కరెంట్ బాధలు ఉండేవని నేడు కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు నాణ్యమైన కరెంట్‌తో పాటు ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లిన సిసి రోడ్లు ఇంటింటికి తాగునీరు ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, కెసిఆర్ కిట్, ఉచిత కరెంట్ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నామని అన్నారు. కాళేశ్వరం జలాలతో 1,25000 ఎకరాలకు నీళ్లు అందిస్తున్నామని అన్నారు. దళితుల ఆర్థిక అభివృద్ధి సాధించడం కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళితుల జీవితాల్లో వెలుగులు నింపామని అన్నారు. గతంలో తుంగతుర్తి ప్రాంతం రక్తం ఏరులై పారేదని నేడు తుంగతుర్తి ప్రాంతం నీళ్ల కుండగా మారిందన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తల ఉత్సాహాన్ని చూసి మళ్లీ గాదరి కిషోర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 స్థానాలు బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారని అన్నారు. నేడు రాష్ట్రంలో రైతులు వర్షం కోసం ఎదురు చూడకుండా ఉన్నారని అది కాళేశ్వరం ప్రాజెక్టు వల్లనే తుంగతుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని చెరువులు నిండుకుడలా ఉన్నాయని అన్నారు. బీడు భూములను సస్య శ్యామలంగా మార్చిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడానికి కెసిఆర్ అనుసరించిన విధానమే ముఖ్యమన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలను మోసం చేయడానికి ముందుకు వస్తున్నారని వారి మాటలను నమ్మవద్దని అన్నారు. ఈ ప్రాంతానికి కాళేశ్వరం జలాలు రావడానికి ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఎంతో కృషి చేశాడని ఆయనను మరోసారి గెలిపించాలని ప్రజలను కోరారు.

# చంద్రబాబు బెయిలు పిటిషన్ వచ్చే 3కు వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ మళ్లీ వాయిదా పడింది.శుక్రవారం చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ నిర్వహించిన ఏపీ హైకోర్టు తదుపరి విచారణను అక్టోబరు3వ తేదికి వాయిదా వేసింది.ఈ కేసులో ఇటీవల చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్దలూథ్రా వర్చువల్‌గా హైకోర్టుకు వాదనలను విన్పించారు.

ఆయన వాదనల అనంతరం సిఐడి తరపున ఎజి శ్రీరామ్ వాదనలు కొనసాగించారు.ఏజీ వాదనలకు లూథ్రా కౌంటరు వాదనలు వినిపిస్తూ కేవలం రాజకీయ దురుద్దేశంతోనే సీఐడీ అధికారులు కేసు నమోదు చేసారని కోర్టు దృష్టికి తీసుకుని వచ్చానరు.దీంతో తదుపరి వాదనలను కొనసాగించేందుకు విచారణను వచ్చే నెల 3వ తేదికి వాయిదా వేసారు.రాజధాని నగరానికి సంబందించిన మాస్టర్ ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్ రింగ్ రోడ్డు, దాన్ని అనుసంధానించే రహదారుల ఎలైన్ మెంట్‌లో అక్రమాలు చోటు చేసుకున్నాయని వైకాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి 2022 ఏప్రిల్ 27న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అదే ఏడాది మే 9న సీఐడీ పలువురిపై కేసు నమోదు చేసింది. చంద్ర బాబును మొదటి నిందితుడిగా పేర్కొంది.

ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని చంద్రబాబు హైకోర్టులో నిటిషన్ వేసారు.చంద్రబాబు తరపున వర్చువల్‌గా సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్ద లూథ్రా ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు పూర్వాపరాలను హైకోర్టు దృష్టికి తెచారు. రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేసారని వివరించారు.తమ క్లయింట్‌ను ఇతరులపైన ఉద్దేశం పూర్వకంగానే సీఐడీ కేసులు నమోదు చేస్తోందన్నారు.ఈ కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు.

# ఐసియులో కాంగ్రెస్

## 9 గంటలు చెప్పి 6 గంటల కరెంటైనా ఇవ్వలేదు..

## ఓట్ల వేటకు వస్తున్న మోడీ

## వనపర్తి పదేళ్ల ప్రగతి సభలో మంత్రి కెటిఆర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు29, ప్రభాతవార్త :** 11సార్లు 55ఏండ్లు అధికారంలో ఉండి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదని ఇప్పుడు మరోసారి ఆరు గ్యారంటీలంటూ మళ్లీ మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లాలోని శుక్రవారం మంత్రి కేటీఆర్ పర్యటించారు. సంకిరెడ్డిపల్లి వద్ద ఆయిల్‌పాం ఫ్యాక్టరీకి శంకుస్థాపన, రూ.425కోట్లతో బుగ్గల్లాతండా వద్ద చేపట్టిన మిషన్ భగీరథ పథకం, రూ.20కోటలతో నిర్మించిన సమీకృత భవనాన్ని ప్రారంభించారు. రూ.10కోట్లతో ఐటీ టవర్ నిర్మాణానికి శంకుస్థాపన,రూ.15కోట్లతో సీసీ రోడ్లు, డ్రైన్లు శంకుస్థాపన, రూ.48కోట్లతో పెబ్బేరు రహదారికి శంకుస్థాపన చేశారు. అనంతరం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో మంత్రి నిరంజ్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన వనపర్తి పదేండ్ల ప్రగతి సభలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీది 60ఏండ్ల అరిగోస, ఒడవని దుక్కంఅని, నాగు పల్లె పల్లెన పల్లేర్లు మొలిచే పాలమూరులోనా అంటూ గోరటి వెంకన్న లాంటి కవులు పాటలు రాశారని గుర్తుచేశారు. నేలలు నెర్రెలు బారి ఎడారై పాలమూరు ఏడుస్తుంటే, ఆర్డీఎస్ తూములు బద్దలు కొట్టి మన నీళ్లు ఆంధ్రాకు తీసుకుపోతుంటే ఎవ్వరు పట్టించుకోలేదన్నారు. 2004లో తెలంగాణ ఇస్తామని మాట ఇచ్చి 2014వరకు సాగదీసి విద్యార్థుల బలిదానాలకు కాంగ్రెస్ కారణం కాదా ప్రశ్నించారు. 9గంటలు ≫2

# త్వరలోనే రాజీనామా

## కాంగ్రెస్‌లో చేరుతా: ఎమ్మెల్సీ కసిరెడ్డి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబరు 29 ప్రభాత వార్త :** ఉమ్మడి పాలమూరుకు చెందిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ మారుతున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కొన్ని రోజులుగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ మార్పుపై వస్తున్న ఊహాగానాలకు ఎట్టకేలకు చెక్ పడింది. శుక్రవారం కసిరెడ్డి నారాయణరెడ్డి తన నివాసంలో నియోజకవర్గంలోని తన ముఖ్య వర్గీయులు, కార్యకర్తలతో భేటి అయ్యారు. భవిష్యత్తు రాజకీయాలు, పార్టీ మార్పుపై వారితో సమాలోచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కల్వకుర్తి అభివృద్ధే తన అభిమతమని, అందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో వర్గ విభేదాలతో అసలైన లబ్ధిదారులకు పథకాలు అందకుండా పోతున్నాయని, అది తనను ఎంతగానో కలిచివేసిందన్నారు. నియోజకవర్గంలో 80శాతం ప్రజల అభిష్టం మేరకు తాను ఎమ్మెల్యే బరిలో నిలబడాలని నిర్ణయం తీసుకున్నానని, కార్యకర్తల అభిప్రాయం, ప్రజా సంక్షేమం కోసమే పార్టీ మారుతున్నట్లు తెలిపారు. గతంలో ఈ దఫా ఎన్నికల్లో అసెంబ్లీ సీటు కేటాయిస్తానని హామీ ఇచ్చి, ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కల్వకుర్తి అసెంబ్లీ సీటు సిట్టింగ్ ఎమ్మెల్యేకు కేటాయించడంతో తీవ్ర అసంతృప్తికి గురయ్యాయని, రెండు దఫాలుగా సీటు ఆశించి భంగపడినట్లు తెలిపారు. పార్టీ మారే విషయంలో బీఆర్ఎస్ మంత్రి కెఆర్‌తో చర్చించిన వర్గీయుల ఒత్తిడి మేరకే పార్టీ మారుతున్నానని స్పష్టంగా తెలిపినట్లు తెలిపారు. బుధవారం కూడా మంత్రి కసిరెడ్డితో చర్చలు జరిపారని, పార్టీలో విలువలు లేని చోటు ఉండి తన వర్గీయులకు, కార్యకర్తలకు అన్యాయం చేయలేనని తేల్చి చెప్పానని తెలిపారు. తనతో పాటు తన వర్గానికి చెందిన నాయులకు పార్టీలో ప్రాధాన్యం దక్కకపోవడం, ఈసారి సైతం జైపాల్‌కే అధిష్టానం మద్దతు తెలుపడంతో ఇన్నాళ్లుగా వేచి చూసిన ఫలితం లేకపోవడంతో పార్టీ మారడానికి తుది నిర్ణయానికి వచ్చానని ఆయన పేర్కొన్నారు. నాలుగున్నర ఏళ్ల పదవి కాలం ఉన్న ఎమ్మెల్సీ పదవికి సైతం రాజీనామా చేస్తున్నానని, నా వర్గీయుల, కార్యకర్తల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పార్టీ మారుతున్నానని, కాంగ్రెస్ అధిష్టానం పిలుపు కోసం ఎదురు చూస్తున్నానని, త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు.



శుక్రవారం న్యూఢిల్లీలో 'రైజింగ్ ఇండియా' కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# ఇప్పుడే కాదు.. 2029 నుంచి!

≫మార్గాలను సూచించడమే కమిషన్ లక్ష్యం. అయితే లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలు అంటే పంచాయతీ, మున్సిపాలిటీలు, జిల్లాపరిషత్‌లు కలిసి ఎలా నిర్వహించవచ్చో సిఫారసు చేయాల్సిన బాధ్యత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీకి ఉంది. కోవింద్ ప్యానెల్ యొక్క నిబంధనలను దృష్టిలో ఉంచుకుని జాతీయ రాష్ట్ర ఎన్నికలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికలను కూడా చేర్చడానికి లాకమిషన్ పరిధినికూడా విస్తరించే అవకాశం ఉందని కొందరు పేర్కొంటున్నారు. మూడంచెల ఎన్నికలను ఏదాదిలో రెండుదశల్లో నిర్వహించాలి. మొదటిదశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలి రెండోదశల్లో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేవిలను కల్పించాలనిచూస్తున్నారు. వైవిధ్యమైన వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇది ఆదరణాత్మక విధాని అని ఆ వర్గాలు తెలిపాయి. 2018 ఆగస్టులో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలన్న మోడీ ప్రభుత్వ ప్రతిపాదనను గత లాకమిషన్ ఆమోదించింది. దేశం నిరంతరం ఎన్నికల మూడ్‌లో ఉండకుండా ఈ నిర్ణయం కల్పిచేస్తుందని అంటూ. అయితే తుదినిర్ణయానికి వచ్చేముందు ఈఅంశంపై మరింతగా సమగ్రచర్చ జరగాలని సూచించింది. గతా ఎన్నికల ప్యానెల్ అంతర్గతంగా ప్రస్తుత రాజ్యాంగ చట్రంలో కసరత్తుచేయలేమని వెల్లడించింది. రెండుసెట్ల ఎన్నికలను కలిసి నిర్వహించేందుకు అవసరమైన మార్పులు సూచించింది. 2018 ఏప్రిల్‌లో లోక్‌సభ రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని న్యాయమంత్రిత్వశాఖ లాకమిషన్‌ను కోరింది.

## నందికంటి రాజకీయ భవిష్యత్‌కు రాహుల్ భరోసా

### రాహుల్‌ను కలిసిన మైనంపల్లి హన్మంతరావు

**హైదరాబాద్,సెప్టెంబరు 29.ప్రభాతవార్త:** మైనంపల్లి హనుమంతరావు చేరికతో టికెట్టు కోల్పోతున్న నందికంటి శ్రీధర్‌కు భవిష్యత్‌లో మంచి అవకాశాలు కల్పిస్తామని అదే విధంగా మెదక్ జిల్లా అభ్యర్థిగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డికి కూడా అవకాశాలు కల్పిస్తామని రాహుల్‌గాంధీ భరోసా ఇచ్చారు. శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఆయన కుమారుడు రోహిత్‌లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని కలిశారు. కాంగ్రెస్ పార్టీలో టికెట్టు ఆశిస్తున్న మల్కాజిగిరి నాయకుడు నందికంటి శ్రీధర్‌ను కూడా వీరు తమ వెంట పెట్టుకొని రాహుల్‌ను కలిసారు.అయితే హైకమాండ్ నుంచి పిలుపు రావడంతో ఢిల్లీకి వచ్చిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఎవరిని కలవకుండానే తిరిగి హైదరాబాద్‌కు వచ్చినట్లు తెలిసింది. వేముల వీరేశం కూడా రాహుల్‌ను కలిసారు. రాహుల్‌ను కలిసే సమయంలో ఏఐసిసి ఇంచార్జీ మానిక్ రావ్‌ఠాకే ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి కూడా వారి వెంట వున్నారు.

# టిక్కెట్ల పరుగు ఇంకెంత దూరం!

≫ ఆగ్రహం వ్యక్తంచేశారు. పిసిసి అధ్యక్షు డిని సీల్ చేసిన జాబితాను వెంటనే ఢిల్లీకి తీసుకొని రావాలని ఆదేశించారు. గెలిచే అవకాశం లేనివాళ్లకు ఎవ్వరికి సీట్లు ఇవ్వవని ఖరాఖండిగా మురళీధరన్ స్పష్టం చేశారని తెలుస్తోంది.ఇద్దరు ముగ్గురు సమఉజ్జీలు వున్న నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపికకు మెరుపు సర్వేక్షణ చేపట్టి నాయకుల సమాచారం సేకరించడానికి ఇంకా సమయం పడుతుండటంతో స్క్రీనింగ్ కమిటీ సమావేశం అక్టోబర్ మొదటి వారంలో సమావేశం అయ్యే అవకాశం వుంది. స్క్రీనింగ్ కమిటీ ఏకాభిప్రాయంతో జాబితాను సిద్ధం చేసి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీకి ఇవ్వనుంది. ఆ కేంద్ర కమిటీ స్క్రీనింగ్ కమిటీ జాబితాను పరిశీలించి మొదటి జాబితా రెండు మూడు రోజుల్లో ప్రకటించే అవకాశం వుంది. తెలంగాణలో విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక కోసం జాతీయ కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికకు అత్యంత పకడ్బందిగా వర్గాలు చేపడుతోన్నది. కాంగ్రెస్ పార్టీ 2018లో అభ్యర్థుల ఎంపిక విషయంలో చేసిన పొరపాట్లు ఈ ఎన్నికల్లో చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నది. ఐదేళ్ల క్రితం జరిగిన పొరపాటు పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో నియోజకవర్గాల వారిగా బలహీనమైన అభ్యర్థుల వివరాలు నిజోకరించి కేంద్ర ఎన్నికల ముందు నివృత్తప్రాతంగా సమాచారం ఇవ్వాలని స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ కసరత్తు చేస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలుపుతున్నాయి. దరఖాస్తు చేసుకున్న పోటీకి దూరం పెట్టిన కాంగ్రెస్ బలహీనమైన అభ్యర్థుల సమాచారం కూడా పూర్తిగా అధిష్ఠానం అందించేందుకు పూర్తి వివరాలతో సమగ్ర సమాచారం మురళీధరన్ సిద్ధం చేశారని తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాలను అవసమైతే ఇతర పార్టీల నుంచి తీసుకొచ్చి టికెట్లు ఇవ్వాలనే ధృడమైన చిత్తంతో వుంది. మల్కాజిగిరి హనుమంతరావు, ఆయన కుమారుడికి టికెట్లు ఖరారు చేయడం అందులోభాగంగానే జరిగిందని కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్నారు. సామాజిక న్యాయాన్ని పాటిస్తూనే గెలుపు గుర్రాలకే పోటీ చేసే అవకాశం కల్పించాలని ఏఐసిసి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అవసరమైతే బయటి పార్టీల నుంచి వచ్చిన బలమైన వారైతే వారినే బరిలో దింపాలని కూడా ఏఐసిసి సూచించినట్లు తెలుస్తోంది. అది కూడా విమర్శలు తలెత్తని విధంగా సర్వేక్షణ నిర్వహించి జనాదరణ కలిగిన వారికి అవకాశం ఇవ్వాలని అలా అయితే అధికార పార్టీని ఢీకొనడానికి వీలువుందని ఢిల్లీ కాంగ్రెస్ నాయకుల అభిప్రాయం. సమఉజ్జీలు కలిగిన నియోజకవర్గాలతో పాటు ఇతర నియోజకవర్గాల్లో సునీల్ కనుగోలు సర్వేతో సంబంధం లేకుండా తాజాగా మరో ప్రత్యామ్నాయ సర్వేక్షణ మెరుపు వేగంతో కాంగ్రెస్ అధిష్ఠానం చేయిస్తున్నదని తెలుస్తున్నది. ఒకటి రెండు రోజుల్లో ఈ సర్వేఫలితాలు కాంగ్రెస్ అధిష్ఠానంకు చేరనున్నాయి.

# ఐసియులో కాంగ్రెస్

≫ కరెంట్ ఇస్తామనిచెప్పి కనీసం 6గంటలు కూడా కరెంట్‌ఇవ్వని మాట వాస్తవం కాదా ప్రజలు గమనించాలన్నారు. రైతుకు పెట్టుబడి ఇస్తే గ్రామాలు బాగుపడ్డాయని, గ్రామం బాగుపడితే రాష్ట్రం బాగుంటుందని నమ్మి తెలంగాణ వచ్చాక 70లక్షల మంది రైతులకు రూ.73వేల కోట్లు డబ్బులు టింగ్ టింగ్ మంటూ నేరుగా రైతుల ఖాతాలో పడుతున్న మాట వాస్తవం కాదా, మిషన్ భగీరథ ద్వారా ఆడబిడ్డల కష్టాలు తీర్చిన మాట నిజం కాదా ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఓటు వేసినా వేసినా ఆరు గ్యారంటీలు పక్కా అని, 24గంటల కరెంట్ పోయి 3గంటల కరెంట్ గ్యారంటీ, మిషన్ భగీరథ పోయి మళ్లీ నీళ్ల కొట్లాటలు గ్యారంటీ, ఏడాదికి ఒక ముఖ్యమంత్రి, మారడం గ్యారంటీ అని అన్నారు. బీఆర్ఎస్ అంటే స్కీములు, కాంగ్రెస్ అంటే స్కాములు అని చెప్పారు. పోతిరెడ్డిపాడు లిఫ్ట్ ద్వారా ఆంధ్రాకు నీళ్ల తరలిస్తుంటే వ్యాసాలు రాసిన చిన్నారెడ్డి నేడు ఏముఖం పెట్టుకుని మాట్లాడుతున్నారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ హయాంలో నాడు మైగ్రేషన్, తెలంగాణ వచ్చాక నేడు ఇరిగేషన్ అన్నారు. కాంగ్రెస్ అంటే కరువులు, కర్ఫ్యూలు, బీఆర్ఎస్ అంటే చెరువులు, కాలువలన్నారు. ప్రపంచంలో వలసలకు పేరుగాంచిన పాలమూరు నేడు ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ కలిగి, అతి భారీ మహాబాహుబలి మోటార్లు కలిగి ఉందన్నారు. ఇదంతా సీఎం కేసీఆర్ దీక్షా దక్షత వల్లే సాధ్యమైందన్నారు. ఒట్ల వేటకు మాయగాడు మోదీ వస్తున్నాడని, కర్ణాటకలోని అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఎందుకు ఇవ్వరో పాలమూరు ప్రజలకు చెప్పాలన్నారు. ప్రతి సారి తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని నిక్రుష్ట మాటలెందుకు, దిగజారుడు రాజకీయం ఎందుకు చేస్తారో చెప్పాలన్నారు. 811టీఎంసీల కృష్ణా జలాల్లో 575 టీఎంసీల జలాలు తమ వాట తేల్చాలన్నారు. ఓటుతోనే తెలంగాణ సాధించుకున్నామని, మన పార్లమెంట్ సభ్యులను గెలిపించుకుని, కాంగ్రెస్, బీజేపీ మెడలు వంచి కేంద్రంలో అధికారం ఏర్పాటులో మన పాత్ర ఉండేలా తెలంగాణ సత్తా చాటుదామని పిలుపునిచ్చారు.


పితృపక్షాల సందర్భంగా భోపాల్‌లోని నదీతీరంలో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

# రేపు పాలమూరు 3న ఇందూరు

≫ రైల్వే లైనును ప్రధాని ప్రారంభించనున్నారు. యాదవ సామాజిక వర్గానికి అత్యంత ప్రాధాన్యతమైన కొమురవెల్లి మల్లన్న దర్శనార్థం వచ్చే భక్తుల కోసం కొమురవెల్లి రైల్వేస్టేషన్ నిర్మానానికి శంకుస్థాపన త్వరలో ఉంటుందన్నారు. అక్కడ రైల్వే స్టేషన్ నిర్మాణంతో పాటు వివిధ ముఖ్యమైన రైళ్లకు స్టాప్ ఉంటుందన్నారు. నిజామాబాద్ పర్యటలో రూ.8021కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాన చేయనున్నారు. రామగుండంలో నిర్మించిన 800 మెగావాట్ల ఎన్‌టిపిసి విద్యుత్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారన్నారు. అల్ట్రాసూపర్ క్రిటికల్ సాంకేతికతను ప్రాజెక్టులో ఉపయోగించినట్లు తెలిపారు. రూ.1360కోట్లతో 496 బస్తీ దవాఖానాలను, 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌లను ప్రతి జిల్లాలో నిర్మించే పనులను మోడి వర్చువల్ ప్రారంభిస్తారన్నారు. ప్రధానమంత్రి రెండు ప్రాంతాలలో అధికారిక కార్యక్రమాల ప్రారంభోత్సవం తరువాత బిజెపి బహిరంగ సభలకు హాజరవుతారు. తొమ్మిది సంవత్సరాలలో కేంద్రం తొమ్మిది లక్షల కోట్లకుపైగా నిధులను తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఖర్చుచేసింది. తెలంగాణ అభివృద్ధి విషయంలో నాకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదన్నారు. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి హైదరాబాద్ వేదికగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఉండవని స్పష్టంగా ఈ విషయం చెప్పినా మళ్లీ, మళ్లీ తప్పుడుప్రచారం చేస్తున్నారన్నారు. కెసిఆర్‌కు దమ్ముంటే అమరవీరుల దగ్గర చర్చకు వస్తే, నేను మీ అందరికి ముందుకు చర్చకు సిద్ధమన్నారు. బిజెపి ఎంపి బండి సంజయ్ ఇంటిమీద మజ్లీస్ కార్యకర్తలు చేసిన దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, బిఆర్‌ఎస్ పార్టీ, వాళ్ల మిత్రులు కలిసి చేస్తున్న దుందుడుగు చర్యలకు తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదన్నారు.ఇలాంటి చర్యలకు భయపడే వ్యక్తి బండి సంజయ్ కాదని, ఆయనకు మా అందరి అండ ఉంటుందన్నారు.

# షాట్‌పుట్‌లో బలియాన్‌కు రజతం



**హ్యాంగ్జౌ:** సెప్టెంబరు 29: ఆసియాక్రీడల్లో షాట్‌పుట్ విభాగంలో కిరన్ బలియాన్ రజతపతకం సాధించింది. శుక్రవారం ఈ క్రీడలు ప్రారంభం అయిన వెంటనే గడచిన 72 ఏళ్లలో మొదటిసారిగా షాట్‌పుట్‌క్రీడాకారిణికి పతకం వచ్చింది. 24ఏళ్ల బలియాన్ ఐరన్‌బాల్‌ను 17.36 మీటర్ల దూరం విసిరింది.మూడోసారిఅత్యుత్తమ ప్రతిభను చూపించి మరింత దూరం విసరడంతో ఆమెకు రజతపతకం వచ్చింది.

ఆసియా క్రీడల్లో బార్బరా వెబ్‌స్టర్ తర్వాత రెండోమహిళగా బలియాన్ రికార్డుసాధించింది. అప్పట్లో ఆంగ్లో ఇండియన్ మహిళ బార్బరా కూడా రజతపతకం సాధించింది. 1951లో ఆసియా క్రీడలు మొదటి సారిజరిగినపుడు ఈ పతకం సాధించింది. ఈ ఏడాది సెప్టెంబరులోనే ఛండీఘర్‌లోనిర్వహించిన ఇండియన్‌గ్రాండ్‌ప్రిక్స్‌లో 17.92 మీటర్లు విసిరి రెండోభారత మహిళగా నిలిచింది. మీరట్‌లోని ట్రాఫిక్ హెడ్‌కానిస్టేబుల్ కుమార్తె అయిన బలియాన్ షాట్‌పుట్టర్‌గా మంచి ప్రావీణ్యం సాధించింది.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:29/09/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 942135
2nd Prize Rs.7000/- 95324
3rd Prize Rs.3500/-
07022 11742 24271 51148 52925
63714 74749 77488 83734 86990
4th Prize Rs.200/-
1670 2415 2528 3239 3930 5141 6265
7699 9107 9611
5th Prize Rs.100/-
0984 1086 1380 1784 4818 5960 6646
6673 7981 8928
6th Prize Rs.50/-
0063 1423 2991 4662 6394 7750 9104
0490 1606 3179 4680 6523 7851 9112
0584 1847 3216 4714 6632 7859 9128
0588 1879 3273 4808 6902 8084 9137
0685 2175 3369 4955 6952 8185 9155
0688 2240 3626 5031 7101 8190 9165
0699 2317 3869 5106 7127 8210 9328
0700 2419 3917 5115 7151 8238 9495
0840 2554 4096 5340 7237 8327 9751
0859 2727 4167 5495 7410 8465 9842
0916 2742 4252 5633 7459 8497
0970 2803 4289 5823 7585 8550
1032 2845 4571 5994 7595 8583
1042 2901 4572 6257 7631 8774
1376 2952 4580 6288 7650 8832

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 326963
2nd Prize Rs.7000/- 41144
3rd Prize Rs.3500/-
17753 22292 25263 62842 63375
65888 71177 73142 88024 95813
4th Prize Rs.200/-
0791 1514 1733 2067 2204 4321 4440
6664 8822 9519
5th Prize Rs.100/-
0725 2536 2997 3072 4841 5158 6749
8054 8365 9979
6th Prize Rs.50/-
0113 1734 2826 4021 5868 8050 8632
0115 1801 2833 4248 5974 8091 8777
0132 1872 3243 4345 6086 8115 8833
0136 1960 3268 4469 6138 8127 8884
0617 2009 3284 4540 6276 8137 9016
0619 2070 3301 4587 6281 8144 9163
0728 2197 3311 4602 6627 8152 9327
0795 2212 3318 4835 6698 8180 9670
1031 2412 3710 4939 6890 8230 9687
1112 2449 3792 4996 6895 8305 9793
1171 2461 3795 5224 7140 8420
1186 2663 3798 5237 7184 8513
1412 2688 3857 5238 7462 8561
1441 2761 3899 5369 7470 8583
1476 2775 3997 5812 7966 8595

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:29/09/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 819590
2nd Prize Rs.7000/- 31292
3rd Prize Rs.3500/-
22976 25876 26760 33909 45520
77838 81447 82401 84850 98453
4th Prize Rs.200/-
0095 0968 3169 4293 4612 6167 6280
6650 8661 9160
5th Prize Rs.100/-
0659 1234 2099 3291 3751 4497 4848
7109 7328 9353
6th Prize Rs.50/-
0092 1372 2683 4374 6099 7132 8692
0205 1457 2711 4600 6134 7160 8816
0223 1489 2727 4701 6149 7247 8840
0365 1544 2848 4708 6248 7436 9185
0377 1616 3024 4724 6263 7520 9343
0402 1733 3034 4990 6278 7540 9460
0422 1963 3052 5049 6310 7584 9618
0428 2137 3176 5098 6343 7662 9671
0541 2169 3323 5264 6348 7745 9702
0784 2226 3692 5309 6548 7842 9888
0870 2268 4009 5613 6798 8016
1066 2323 4211 5629 6806 8120
1138 2340 4279 5670 6974 8197
1224 2585 4281 5896 6989 8215
1341 2658 4330 6026 7035 8539

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 234812
2nd Prize Rs.7000/- 93257
3rd Prize Rs.3500/-
11640 21050 38224 41738 49392
50190 63624 67604 89659 94807
4th Prize Rs.200/-
0632 1440 2941 4541 5540 6231 7598
8134 8949 9784
5th Prize Rs.100/-
0999 1723 2054 2491 3815 5100 5277
5821 6868 8599
6th Prize Rs.50/-
0021 1911 2960 4790 5994 7682 9304
0071 2241 3046 4883 6188 7733 9365
0363 2248 3085 4895 6196 7850 9404
0595 2309 3210 5041 6572 7936 9425
0600 2372 3450 5278 6668 7996 9496
0612 2434 3655 5357 6679 8236 9685
0794 2620 3746 5449 6701 8480 9706
0959 2640 3755 5654 6750 8586 9907
1044 2647 3926 5710 6952 8594 9934
1166 2717 4059 5761 7061 8661 9949
1297 2773 4191 5827 7139 8820
1662 2792 4441 5899 7166 8821
1762 2820 4683 5912 7308 8943
1780 2898 4713 5921 7462 8984
1828 2934 4782 5958 7495 9161

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:29/09/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 719720
2nd Prize Rs.7000/- 51728
3rd Prize Rs.3500/-
04841 20932 33999 34740 35081
52239 60791 75296 94257 99857
4th Prize Rs.200/-
0027 1398 3696 4028 4251 4695 5208
6699 6896 9751
5th Prize Rs.100/-
0072 2252 2457 2858 2938 3314 4898
5518 5835 8949
6th Prize Rs.50/-
0024 1571 3076 4567 6251 7335 8927
0110 1766 3094 4663 6325 7356 9035
0182 2001 3210 4864 6359 7519 9257
0457 2245 3267 4905 6476 7659 9362
0594 2291 3308 4963 6560 7700 9449
0766 2391 3344 4996 6582 7748 9638
0797 2452 3369 5228 6669 7760 9727
0834 2454 3442 5272 6704 7867 9791
1021 2708 3461 5345 6748 8324 9803
1129 2751 3586 5354 6868 8336 9945
1294 2794 4066 5577 7002 8592
1384 2888 4198 5685 7081 8717
1448 2910 4485 5903 7112 8772
1542 2977 4542 5921 7186 8776
1554 3070 4556 5971 7212 8831

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 479288
2nd Prize Rs.7000/- 88847
3rd Prize Rs.3500/-
01939 38129 41521 51319 60375
62291 63400 70388 77313 97647
4th Prize Rs.200/-
1274 1546 3081 3981 4207 5270 5771
6374 6456 9928
5th Prize Rs.100/-
0356 0603 3494 4338 4566 6527 6618
7092 8038 9057
6th Prize Rs.50/-
0126 1539 2670 4017 5358 7537 9257
0136 1628 2753 4092 5861 7557 9309
0350 1871 2815 4598 5873 7736 9310
0495 1876 2884 4601 5884 7987 9456
0511 1904 3028 4614 6193 8070 9489
0565 1905 3046 4653 6509 8249 9500
0601 1956 3100 4825 6673 8276 9533
0615 2004 3232 4870 6684 8305 9591
0663 2075 3538 4936 6702 8458 9675
0685 2113 3564 5041 6750 8572 9683
0786 2121 3573 5091 6961 8630
0907 2149 3664 5124 7024 8787
0955 2205 3819 5273 7246 8910
1075 2300 3934 5291 7330 9063
1211 2542 3950 5297 7514 9103

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:29/09/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 445421
2nd Prize Rs.7000/- 46230
3rd Prize Rs.3500/-
12577 29500 42310 52679 57825
69624 72320 76411 84105 91314
4th Prize Rs.200/-
2472 2886 2912 4351 4367 4377 8628
9528 9543 9877
5th Prize Rs.100/-
1862 2464 4718 5144 6579 7742 7906
9002 9460 9819
6th Prize Rs.50/-
0014 1211 3020 4435 5974 7550 8796
0128 1252 3110 4665 6005 7590 8848
0213 1345 3125 4666 6149 7639 9219
0227 1350 3167 4680 6472 7817 9254
0352 1465 3172 4709 6476 7835 9292
0523 1525 3178 4956 6653 7948 9348
0552 1915 3264 5025 6685 8007 9366
0572 2293 3266 5043 6816 8152 9769
0581 2420 3423 5251 6904 8167 9924
0611 2491 3527 5269 7034 8279 9965
0812 2547 3589 5455 7229 8354
0929 2580 3641 5583 7233 8385
0949 2581 3693 5717 7269 8460
1021 2676 4051 5726 7413 8543
1183 2939 4197 5783 7486 8576

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 719753
2nd Prize Rs.7000/- 38521
3rd Prize Rs.3500/-
07339 18929 28495 35988 36097
37557 54275 59778 60188 87576
4th Prize Rs.200/-
1148 1266 1822 2197 2800 5381 6747
6815 7697 8276
5th Prize Rs.100/-
1457 2778 2960 3613 5018 6274 8131
8253 9528 9699
6th Prize Rs.50/-
0026 1295 2542 3778 5566 7091 9021
0038 1300 2707 3829 5581 7124 9285
0109 1475 2733 3835 5622 7335 9308
0116 1488 2785 3877 5683 7386 9361
0221 1618 2806 3945 5755 7805 9393
0629 1775 3038 4154 5969 8147 9431
0654 1824 3189 4252 6244 8167 9471
0738 1960 3211 4439 6367 8274 9521
0813 2064 3410 4508 6374 8338 9598
0972 2151 3412 4530 6481 8501 9718
1027 2172 3423 4613 6613 8593
1055 2231 3471 4662 6745 8603
1189 2307 3477 5111 6916 8666
1248 2331 3636 5134 6932 8669
1272 2334 3771 5502 7026 8745

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:29/09/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 658118
2nd Prize Rs.7000/- 44659
3rd Prize Rs.3500/-
16164 24831 40804 40812 54634
58022 59410 76794 93392 99235
4th Prize Rs.200/-
0433 0758 0979 1199 1283 1565 2137
4146 6906 9083
5th Prize Rs.100/-
1270 2360 2956 3671 5404 5605 6634
7277 7623 9639
6th Prize Rs.50/-
0009 1140 2034 3032 4653 6492 8636
0032 1205 2057 3227 4874 6516 8761
0060 1211 2066 3291 5019 6575 9038
0171 1268 2182 3339 5094 6644 9047
0292 1299 2501 3504 5137 6957 9068
0295 1417 2630 3859 5345 7072 9070
0303 1543 2653 3860 5380 7271 9085
0328 1675 2719 3979 5464 7383 9343
0622 1716 2789 4017 5483 7554 9555
0708 1748 2803 4086 5611 7705 9677
0827 1766 2877 4187 5637 7849
0855 1768 2886 4289 5901 8285
0946 1874 2902 4477 6104 8345
1058 1917 2917 4559 6119 8599
1086 1996 2958 4565 6274 8618

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 468944
2nd Prize Rs.7000/- 34108
3rd Prize Rs.3500/-
11888 23131 35009 41293 53259
63207 67175 69621 71985 96928
4th Prize Rs.200/-
2294 2920 4628 5442 5509 6636 6907
8023 8616 9012
5th Prize Rs.100/-
0129 0469 1734 2017 2064 3218 5404
6221 6633 8017
6th Prize Rs.50/-
0323 2205 3867 5409 6641 7460 9341
0403 2218 3932 5502 6671 7595 9397
0599 2442 4002 5542 6718 7758 9530
0804 2484 4164 5666 6752 7834 9535
0813 2594 4301 5718 6757 7900 9635
0877 2957 4408 5730 6809 8139 9696
1253 2962 4510 5792 6822 8294 9755
1285 3103 4725 5812 6916 8322 9765
1320 3108 4791 5832 6921 8750 9786
1418 3117 5105 6020 6939 9015 9853
1556 3205 5134 6080 6942 9023
1598 3226 5170 6107 7003 9033
1627 3272 5294 6178 7093 9103
1824 3701 5327 6294 7110 9187
1896 3745 5400 6604 7383 9315

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:29/09/23

SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 971811
2nd Prize Rs.7000/- 93827
3rd Prize Rs.3500/-
14347 25667 36628 47301 47615
49429 58921 71371 82426 93544
4th Prize Rs.200/-
1846 2063 2094 3402 3479 4922 5790
6625 6969 8884
5th Prize Rs.100/-
0250 1755 2746 3097 3683 4985 5231
6931 8817 9838
6th Prize Rs.50/-
0037 1262 2603 4144 5687 7424 9184
0121 1282 2690 4326 6150 7945 9274
0157 1303 2903 4534 6196 7977 9378
0202 1344 2913 4562 6211 8035 9423
0296 1459 2988 4609 6437 8103 9555
0333 1460 3149 4739 6447 8170 9661
0490 1541 3225 4890 6529 8284 9804
0617 1552 3338 4919 6642 8329 9808
0641 1563 3512 5142 6699 8359 9900
0752 1682 3516 5147 6792 8648 9990
0948 1749 3678 5278 6819 8725
0995 1885 3718 5293 6926 8940
1112 1984 3941 5357 7076 8942
1140 2337 4005 5402 7118 9103
1146 2479 4130 5498 7330 9117

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 824986
2nd Prize Rs.7000/- 81563
3rd Prize Rs.3500/-
13644 24232 35519 35707 46246
57235 68397 68697 74481 92843
4th Prize Rs.200/-
1353 1430 2170 3946 4415 5777 6775
7695 8755 9954
5th Prize Rs.100/-
0989 1480 2639 3579 3706 5484 6962
7888 9052 9965
6th Prize Rs.50/-
0020 2054 3534 4652 5599 7120 9210
0044 2056 3551 4678 5624 7177 9367
0146 2127 3695 4749 5751 7239 9379
0427 2279 3816 4763 5825 7264 9456
0718 2396 3835 4957 6084 7530 9462
0776 2473 4017 5042 6221 7543 9517
0953 2568 4087 5075 6265 7592 9587
1241 2772 4147 5258 6272 8087 9603
1271 2884 4150 5268 6309 8377 9903
1337 2893 4359 5321 6361 8618 9993
1618 2930 4390 5486 6486 8708
1625 2976 4471 5498 6600 8742
1708 3033 4484 5557 6749 8822
1729 3220 4521 5596 6786 9070
1810 3341 4632 5598 6798 9146

# ప్రశాంతంగా నిమజ్జనం

≫ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది భారీ విగ్రహాల సంఖ్య ఎక్కువగా వుందని, ఈ కారణం గానే నిమ జ్జనం ఆలస్యమయ్యిందని ఆయన తెలిపారు. నగరంలో పురాతమనమైన ఖైరతాబాద్ గణేష్ విగ్రహం ఈసారి అనుకున్నట్లుగానే ముందుగా నిమజ్జనం చేయగలిగామని ఆనంద్ తెలిపారు. పోలీ సుల వద్ద వున్న లెక్కల ప్రకారం జియో ట్యాగింగ్ పరిధిలో 10,220 విగ్రహాలు నిమజ్జనం అయ్యా యని ఆయన తెలిపారు. ఇదే సమయంలో మరో 450 విగ్రహాలు నిమజ్జనం కోసం రెడీగా వున్నా యని ఆయన అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది విగ్రహాల సంఖ్య 15 శాతం పెరిగిందని ఆయన తెలిపారు. నిమజ్జనం సాఫీగా సాగేందుకు పోలీసు, పౌరవిభాగాలు భారీగా ఏర్పాట్లు చేయడంతో పాటు సమన్వయంగా పనిచేయడం వల్లే మంచి ఫలితాలు వచ్చాయని ఆయన వెల్లడించారు. నిమజ్జనం సందర్భంగా బషీర్‌బాగ్, సంజీవయ్య పార్క్, సికింద్రాబాద్‌లలో జరిగిన ప్రమాదాలలో ఐదుగురు మరణించారని ఆనంద్ తెలిపారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు పోలీసు సిబ్బంది 48 గంటలుగా విధుల్లో వున్నారని ఇందుకుగానూ అందరిని అభినందిస్తున్నానని క మిషనర్ తెలిపారు.

శుక్రవారంనాడు ఎన్టీఆర్ మార్గ్, ఐమాక్స్ ప్రాంతాలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చూశామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే, సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు,


నెక్లెస్ రోడ్ వద్ద మీడియాతో మాట్లాడుతున్న కొత్వాల్ ఆనంద్

అదనపు డిసిపి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

**గ్రేటర్ పరిధిలో 91,154 విగ్రహాల నిమజ్జనం బల్దియా వెల్లడి**

మరోవైపు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గల చెరువులు, కుంటలు, బావులు, ట్యాంక్‌బండ్‌ను కలుపుకుని గురువారం, శుక్రవారాల్లో మొత్తం 91,154 వినాయక విగ్రహాలు నిమజ్జనం అయ్యాయని బల్దియా అధికారులు తెలిపారు. ఇందులో శుక్రవారం నాడు 25,139 విగ్రహాలు మిగతావి గురువారం నాడు నిమజ్జనం అయ్యాయని వారు తెలిపారు. జోన్ల వారిగా పరిశీలిస్తే ఎల్‌బినగర్ జోన్‌లో 10,452, చార్మినార్ జోన్‌లో 2625, ఖైరతాబాద్ జోన్‌లో 21,793, శేరిలింగంపల్లి జోన్‌లో 21, 043, కూకట్‌పల్లి జోన్‌లో 17,595, సికింద్రాబాద్ జోన్‌లో 5128 విగ్రహాలు నిమజ్జనం అయినట్లు బల్దియా అధికారులు తెలిపారు.

# అక్టోబరు 3న రాష్ట్రంలో కేంద్ర ఇసి పర్యటన

## అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

## రెండు నెలల్లో ఎన్నికలు... అధికారులు అవగాహన కలిగి ఉండాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అక్టోబరు 3వ తేదిన కేంద్ర ఎలక్షన్ కమిషన్ అధికారుల పర్యటన ఉన్న నేపథ్యంలో అధికారులు అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ఇసి అధికారుల రాష్ట్ర పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి చెందిన సభ్యులు వచ్చే నెల 3వ తేది నుంచి మూడు రోజుల పాటు హైదరాబాద్ పర్యటిస్తారన్నారు. సిఈసి సభ్యులు తమ మూడు రోజులు పర్యటనలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సిపిలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో సమావేశాలు నిర్వహిస్తారని సిఎస్ అధికారులకు తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రెండు నెలల్లో ఎన్నికల జరగనున్నందున ఎన్నికలకు సంబంధించిన అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, అధికారులు, అన్ని వివరాలను ఒకే పద్ధతిలో అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాల వివరాలు అందించాలన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్‌లో చర్చించి వీల్‌చైర్‌లను కొనుగోలు చేసి ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద ఉంచాలన్నారు. ఎఈఆర్‌ఓ/ఈఆర్‌ఓల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. సమీకృత సరిహద్దు చెక్‌పోస్టు వివరాలను కూడా ఈసి అధికారులకు అందుబాటులో ఉంచాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో సిఈఓ వికాస్ రాజ్, ఇంధన్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ వర్మ, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హోంశాఖ ముఖ్యకార్యదర్శి జితేందర్, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జిఏడి కార్యదర్శి శేషాద్రి, విద్యాశాఖ కార్యదర్శి అరుణ, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి భారతి హోలికేరిలు, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరన అశోక్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

30-9-2023, శనివారం
శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం,
దక్షిణాయనం, భాద్రపద మాసం,
వర్షఋతువు, బహుళపక్షం
బ.పాడ్యమి మ.12.21,
రేవతి రా.9.08,
వ.ఉ.10.13-11.40,
దు.ఉ.5.58-6.46
శుభసమయం - లేదు,
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** భాగస్వాములతో అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. దైవదర్శనం చేసుకుంటారు.

**వృషభం:** మానసిక ఉల్లాసాన్ని కలిగి ఉంటారు.ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు.

**మిథునం:** మీ ఆలోచనలను ఒక దారికి తీసుకు వస్తారు. ఖర్చు అధికంగా ఉంటుంది.

**కర్కాటకం:** వ్యక్తిగత ఆర్థిక స్థితి పురోగతిలోనే ఉన్నా ఫలితములు చేతికి అందిరావు.

**సింహం:** వస్తువుల కొనుగోలు అమ్మకాలు సాగిస్తారు. సర్వసభ్య సమావేశాలలో పాల్గొంటారు.

**కన్య:** ఆర్థిక స్థితి బాగుంటుంది. సన్నిహిత వర్గం యొక్క సహాయ సహకారాలను అందుకుంటారు.

**తుల:** వినూత్నరీతిలో రాజీ యత్నాలను సాగిస్తారు. మీ వైఖరి మంచి మార్పుకు కారణం అవుతుంది.

**వృశ్చికం:** అనూహ్యంగా సానుకూల ఫలితాలు ఏర్పడతాయి. సంతానం యొక్క అభివృద్ధి సంతోషాన్నిస్తుంది.

**ధనుస్సు:** స్వల్ప ధనలాభ సూచన. క్లిష్టమైనసమస్యలను శ్రుతిని మించి రాగాన పడకుండా చేయగలుగుతారు.

**మకరం:** అగ్రిమెంట్స్ కలిసి వస్తాయి. ఆదాయ వ్యయాలలో సమతుల్యత ఏర్పడుతుంది.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో ఉన్నతిని సాధిస్తారు. ఉన్నతాధికారుల మెప్పును అందుకోగలుగుతారు.

**మీనం:** ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులవుతారు. ఆర్థికాభివృద్ధిపై ప్రధానంగా దృష్టిని కేంద్రీకరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి హరీశ్‌రావు

## 50 పడకల ప్రభుత్వాసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన

### రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి రూ.15 కోట్లతో అభివృద్ధి

### రామన్నపేట, నకిరేకల్‌లో మంత్రి హరీశ్‌రావు పర్యటన

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి రూ.15కోట్లతో అభివృద్ధి చేసి అందుబాటులోకి తెస్తామని ఆర్థిక ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం రామన్నపేటలో 50పడకల ప్రభుత్వాసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన రెండున్న కోట్లతో చెన్నకేశవ ఆలయ నిర్మాణం ఎస్టిఒ కార్యాలయం ప్రారంభించారు. నకిరేకల్ నియోజకవర్గంలోని రూ.101కోట్లతో నిర్మించనున్న అయిటిపాముల లిఫ్టు పనులకు శంకుస్థాపన చేసిన హరీష్‌రావు విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నకిరేకల్‌రూ.5.70కోట్లతో నిర్మించనున్న డిగ్రీ కళాశాల భవన నిర్మాణం పనులు శంకుస్థాపన ఎస్‌టిఒ కార్యాలయం భవనం లైబ్రరీ బిల్డింగ్ ప్రారంభించారు.

యాదాద్రి జిల్లా నకిరేకల్‌లోని రామన్నపేట మరియు నకిరేకల్ హరీష్‌రావు కామెంట్స్ ఇంటింటా తాగునీళ్ళు ఇచ్చినీటి కష్టాలు తీర్చింది కెసిఆర్ గతంలో ఎమ్మెల్యే రావాలంటే ముందు ట్రాక్టర్లతో వచ్చే నీటి సమస్య తీర్చేది రెండువేల ఫించన్ ఇస్తున్నది సిఎం కెసిఆర్ దేశంలో అత్యధిక ఫించన్లు ఇస్తున్నది కెసిఆర్ అత్త కోడళ్ళ పంచాయతీ బంద్ అయింది ఫించన్ల వలన వృద్దులు వితంతువులు వికలాంగులకు ఆత్మగౌరవం పెరిగింది. కాంగ్రెస్ వాళ్ళు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. 50ఏళ్ళనుండి ఎందుకు ఇవ్వలేదు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ చత్తీస్గడ్, కర్ణాటకలో ఎందుకు ఇవ్వటం లేదు అక్కడ చేతకాదు ఇక్కడ ఏల సత్యమవుతుంది. ఆడబిడ్డ ఉన్న తల్లికి కొండంత అండ కెసిఆర్ రూ.12లక్షల 74వేల మంది పెళ్ళిళ్లకు చెక్కులు ఇచ్చాము.

ఎమ్మెల్యే కోరిక మేరకు నిధులు పెంచి రూ.17కోట్లతో రామన్నపేటలో మంచి ఆసుపత్రి అందుబాటులోకి తెస్తాం. నాడు నేడు రానుబిడ్డ సర్కారు దవఖానకు అంటే నేడు సర్కారు దావఖానాకి పోతా అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ 30నుండి 40 నియోజకవర్గంలో పోటీ చేసేందుకు సభ్యులు లేరు ఇక్కడ నాయకుడు ఒకరు 24గంటల కరెంటు రావడం లేదు అంటున్నాడు. అందులో వేలు పెట్టి చూడు కరెంటు వస్తుందో రాదో తెలుస్తుంది. దాని మీద ఎన్నికల ప్రోతాం త్వరలో అద్భుతమైన మెనిఫెస్టో వస్తుంది. కాంగ్రెస్ బిజెపి దిమ్మతిరిగేలా టిఆర్‌ఎస్ మెనిఫెస్టో ఉంటుంది. సిఎం కెసిఆర్ త్వరలో శుభవార్త చెబుతారు.

కెసిఆర్ మాట తప్పలదు. తెలంగాణ తెస్తా అన్నాడు సాధించిపెట్టాడు కానేకాదు రానేరాదు అన్న తెలంగాణ ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా తెలంగాణను సాధించాడు. ఎమ్మెల్యే లింగయ్యకు కనీసం హైద్రాబాదులో ఇల్లు కూడా లేదు కళ్ళు మూసిన కళ్ళు తెరిచిన నకిరేకల్ నియోజకవర్గ ప్రజల సేవ కోసమే కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, రాజ్యసభసభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, షీప్ అండ్ గోట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో సుదీర్ఘంగా సాగిన గణేశ నిమజ్జనం

### రెండోరోజూ వందలాది విగ్రహాల రాక...

### రెండు షిఫ్టుల్లో విధులు నిర్వహించిన పోలీసులు

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** జంట నగరాలలో గురువారం మొదలైన సామూహిక గణేశ నిమజ్జనోత్సవం శుక్రవారం రెండోరోజు కూడా కొనసాగింది. గురువారం అర్ధరాత్రి సమయంలో పాతబస్తీకి సంబంధించిన విగ్రహాల తరలింపు పూర్తవగా ఇతర ప్రాంతాలకు చెందిన విగ్రహాలు ఆటుపిమ్మట రావడం మొదల య్యాయి. శుక్రవారం ఉదయం పది గంటల వరకు ట్యాంక్‌బండ్ పరిసరాలలో గల అన్ని మార్గాలలో వందల సంఖ్యలో గణేశవిగ్రహాలు బారులు తీరడంతో వీటిని ట్యాంక్‌బడ్‌తోపాటు ఇతర మార్గాలలో ఏర్పాటుచేసిన క్రేన్ల ద్వారా నిమజ్జ నం చేశారు. కాగా శుక్రవారం మధ్యాహ్నం తరువాత ట్యాంక్‌బండ్ మార్గంలో గణేశ విగ్రహాలను కొంతమేర తగ్గించి, ఇతర మార్గాలవైపు మళ్లించి ఈ మార్గంలో సాధారణ ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. అయితే ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో సాధారణ ట్రాఫిక్ పునరుద్దరణ మధ్యాహ్నం తరువాతే సాధ్యమయ్యింది. అయితే వినాయక విగ్రహాలు ట్యాంక్‌బండ్‌కు తరలిరావడం శుక్రవారం రాత్రి వరకు కొనసాగాయి. హైదరాబాద్‌లో గణేశ విగ్రహాల నిమజ్జనం మరోసారి సుదీర్ఘంగా కొనసాగింది. హైదరాబాద్ నగరంలో 1980 దశకంలో మొదలైన సామూహిక గణేష్ నిమజ్జనం కార్యక్రమం మొదట్లో మొదటిరోజు సాయంత్రం సమయంలోనే ముగుస్తుండేది. అయితే కొన్నేళ్ల తరువాత అర్ధరాత్రి వరకు, ఆ తరువాత మరు సటి రోజు ఉదయం వరకు కొనసాగేది. అయి తే కొన్నేళ్లుగా ఈ నిమజ్జనం రెండు రోజుల పాటు సాగడం ఆనవాయితీగా మారింది. ఈ యేడాది గణేష్ నిమజ్జనం గురువారం ఉదయం మొదలుకాగా శుక్రవారం మధ్యాహ్నం వరకు వైభవంగా భారీ రద్దీ మధ్య సాగింది. శివార్లలోని బాలాపూర్ నుంచి మొదలైన ఈ శోభాయాత్ర పాత బస్తీలోని చాంద్రాయణగుట్ట, అలియాబాద్, లాల్‌దర్వాజ, చార్మినార్, అఫ్జల్‌గంజ్ మీదుగా మోజం జాహీ మార్కెట్, అబిడ్స్, లిబర్టి, ట్యాంక్‌బండ్‌లోని మూడు మార్గాల వరకు సాగడం తెలిసిందే. ఇదే సమయంలో తూర్పు, ఉత్తర, మధ్య, పశ్చిమ మండలాలకు చెందిన విగ్రహాలు ఆయా ప్రాంతాలలోని రహదారుల నుంచి ప్రధాన ఊరేగింపులో కలుస్తూ ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం అవుతుంటాయి. ఈ యేడాది గణేశ విగ్రహాల రద్దీ గత యేడాదికన్నా 15 శాతం ఎక్కువగానే వుండడం గమనార్హం. ప్రధాన మార్గంలో సాగిన శోభాయాత్ర, వీటికి అనుసంధానంగా వున్న సమాంతర మార్గాలలో కూడా శుక్రవారం ఉదయం వరకు విగ్రహాల తరలింపు కొనసాగింది. ఇక ట్యాంక్‌బండ్ వద్ద శుక్రవారంరాత్రి వరకు విగ్రహాల నిమజ్జనం కొనసాగింది. అయితే విగ్రహాల తరలింపు కోసం ట్యాంక్‌బండ్ వద్ద సాధారణ ట్రాఫిక్‌ను ఆపకపోవడం వాహనదారులకు కొంతమేర ఊరటనిచ్చిందని చెప్పాలి. ఇదే సమయంలో గురువారం నాడు ట్రాఫిక్



ఆంక్షలు విధించిన అన్ని మార్గాలలో శుక్రవారం ఉదయం సాధారణ ట్రాఫిక్‌ను పునరుద్ధరించడం, ఇదే సమయంలో ఆయా ప్రాంతాలలో బల్దియా సిబ్బంది వేగంగా పారిశుధ్య ప నులను నిర్వహించి రహదారులపై వున్న చెత్తను తొలగించారు.

ఇక గణేశ నిమజ్జనం కోసం పోలీసులు రెండు షిఫ్టుల్లో విధులు నిర్వహించారు. ఇదే సమయంలో గురువారం తెల్లవారుజాము వరకు విధులు నిర్వహించిన వారిని శుక్రవారం ఉదయం సెలవు ఇవ్వడంతో వారు విశ్రాంతి తీసుకున్నారు. గణేశ నిమజ్జనం సాఫీగా సాగేందుకు పోలీసులు పటిష్టమైన వ్యూహాన్ని అమలు చేయడంతోపాటు అహర్నిశలు శ్రమించారు.



దీక్షిత్‌రెడ్డి (ఫైల్)

## బాలుడి హత్య కేసులో నిందితునికి ఉరిశిక్ష

### సంచలన తీర్పు ఇచ్చిన మానుకోట జిల్లా జడ్జి.. జిల్లా వాసుల హర్షం

**మహబూబాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** మూడు సంవత్సరాల క్రితం బాలు డిని హత్యచేసిన కేసులో శుక్రవారం నిందితుడు మంద సాగర్‌కు ఉరిశిక్ష విధించి మహబూబాబాద్ జిల్లా జడ్జి సంచలన తీర్పు ప్రకటించాడు. దీంతో బాధిత కుటుంబసభ్యులు టపాసులు పేల్చి సంబరాలు చేసుకోగా జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాలి ఉన్నాయి. 2020 అక్టోబరు 18న మహబూబాబాద్ జిల్లాకు చెందిన జర్నలిస్ట్ కుసుమ రంజిత్‌రెడ్డి కుమారుడైన దీక్షిత్‌రెడ్డి సాయం కాలం ఆడుకుంటున్న సమయంలో మహబూబాబాద్ శివారు శనిగపురం గ్రామా నికి చెందిన మంద సాగర్ బాలునికి మాయమాటలు చెప్పి అతన్ని బండిపై ఎక్కిం చుకొని జిల్లాలోని తాళ్లపూసపల్లి దగ్గర ఉన్న దానమయ్య గుట్టమీదకు తీసుకెళ్లి మత్తుమాత్రలు ఇచ్చి గొంతునులిమి చంపి ఆ తర్వాత పెట్రోల్ పోసి తగల బెట్టాడు. ఈ సంఘటనలో జిల్లా అంతా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. నిందితుడు సాగర్ బాలుని తండ్రికి ఫోన్‌చేసి రూ.45లక్షలు డిమాండ్ చేశాడు. ఈ విష యాన్ని ఎవరికి చెప్పొద్దని, చెబితే బాలున్ని హతమారుస్తానని బెదిరించాడు. దీంతో ఏంచేయాలో తెలియక.. నిందితుడు అడిగిన డబ్బును బ్యాగులో సర్దుకొని తాను చెప్పిన మూడుకోట్ల స్థలం వరకు రాగా పక్కనే ఉన్న పోలీసులను చూసి నిందితుడు పారిపోయాడు. మళ్లీ రాత్రి పోన్‌చేసి పోలీసులకు ఎందుకు చెప్పారని బెదిరించి తాళ్లపూసపల్లి రోడ్డుకు తీసుకరావాలని ఆదేశించాడు. బాధితులు అక్కడకు కూడా వెళ్లగా పక్కన పోలీసులు ఉండడంతో నిందితునికి డబ్బులు తీసుకోవడానికి వీలుపడలేదు. దీంతో కోపోద్రిక్తుడైన నిందితుడు అదేరాత్రి బాలున్ని దానమయ్యగుట్టమీదకు తీసుకెళ్లి హతమార్చాడు. బాధితుని ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి సిసిపుటేజి ద్వారా మంద సాగర్ నిందితుడని అని తేలడంతో అతన్ని అదే నెల 22న అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు శుక్రవారం విచారణకు రాగా జిల్లా జడ్జి అతనికి మరణశిక్ష విధించి సంచలన తీర్పు ఇచ్చారు. ఈ తీర్పుతో రాష్ట్ర, జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వచ్చే నెల 5న మెగా డెయిరీ ప్లాంట్ ప్రారంభం

### మంత్రి శ్రీనివాసయాదవ్

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** మెగా డెయిరీ ప్లాంట్‌ను వచ్చేనెల 5వ తేదీన ప్రారంభించనున్నట్లు పశు సంవర్ధక శాఖ మంత్రి టి శ్రీని వాసయాదవ్ చెప్పారు. సచి వాలయంలో శుక్రవారం విజయ డెయిరీ బోర్డు సమావేశంలో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా రావిర్యాల్‌లో 250 కోట్ల రూపాయలతో 5 నుండి 8 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ప్లాంటును విజయ డెయిరీ నిర్మించిందన్నారు. తద్వారా విజయ ఉత్పత్తులు పెరుగు తాయని తెలిపారు. ఈ నేపథ్యం లో మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొ న్నారు. పాల సేకరణ, రవాణా, ఉత్పత్తుల మార్కెటింగ్‌ను విస్తృతం చేసేందుకు రాష్ట్రంలో 6 జోన్లను ఏర్పాటు చేసే విషయమై పరిశీలించాలన్నారు. నష్టాల్లో ఉన్న విజయ డెయిరీ ఇప్పుడు 800 కోట్ల రూపాయల లావాదేవీలకు చేరుకుందని చెప్పారు. రైతులను ప్రోత్స హిం చేందుకు పాల సేకరణలో 4 రూ పాయల చొప్పున ప్రోత్సా హకం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో చైర్మన్ ఎస్ భరత్‌కుమార్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అథర్‌సిన్హా పాల్గొన్నారు.

# 24 గంటల కరెంటు నిరూపిస్తే ఎన్నికల్లో పోటీ చేయను

- కరెంటు లేక ఎండుతున్న పంటలతో రైతులకు నష్టాలు
- గ్రూప్-1 పరీక్ష రద్దు దురదృష్టకరం, 'దళితబంధు' అమ్ముకుంటున్నారు
- మీడియాతో మాట్లాడిన కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** పనికిరాని మాటలు మాట్లాడకు హరీష్‌రావు ఇంతకు సిద్దిపేటలో ఎంత కరెంటు వస్తాందో నీకు తెలుసా? ఏ జిల్లాకు పోదాం 33 జిల్లాలో ఎక్కడన్న తెలంగాణ ప్రభుత్వం 24గంటల కరెంటు ఇస్తున్నట్లు నిరూపిస్తే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని టిపిసిసి స్టార్ కాంపైనర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు 24 గంటలు కరెంటు ఇస్తామని చెప్పి రైతుల నోట్లో మన్ను కొట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

మీ హామి నమ్మి లక్షల ఎకరాల్లో పంటలు వేస్తే సగం ఎండిపోతున్నాయని ఎక్కడ కూడా 14గంటలు మించి కరెంటు ఇవ్వడంలేదని ఆయన ఆరోపించారు. ఏ సబ్‌స్టేషన్‌కు రమ్మాం టారో చెప్పండి కెటిఆర్‌కు హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. మీరు ప్రగతి భవన్ నుంచి బయలు దేరండి నేను ఇక్కడ నుంచి బయలు దేరుతా ఎక్కడైనా 18 గంటలు మించి కరెంటు వస్తే నేను నా ఎంపి పదవికి రాజీనామా చేస్తాను. ఇంకా తొమ్మిదినెలల కాలపరిమితి ఎంపి పదవికి వుంది అని ఆయన గుర్తుచేశారు. కెటిఆర్, ఇవ్వక వర్షాలు పడక పంటలన్ని ఎండిపోతున్నాయి. నెల రోజుల నుంచికరెంటు మంచిగా ఇవ్వడంలేదు. విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్ రెడ్డి ఉన్నా లేనట్టే ఆయనకు అవగాహనలేదు. పొద్దునలేస్తే కాంగ్రెస్‌ను కెసిఆర్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేయడం కాదు. కెసిఆర్‌కు జ్వరం వస్తే మీరిద్దరు ఏం చేస్తు న్నరు కనీసం సమీ క్షలు చేయడంలేదు. కరెంటు తిట్టడమే ఆయన పని అని వెంకటరెడ్డి అన్నారు. 50లక్షల మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇంకో నెలరోజుల్లో ధాన్యం చేతికి అందివస్తది ఇప్పటి కూడా పౌరసరఫరాల సంస్థతో సమీక్ష చేయలేదు. గన్నిబ్యాగులు, టార్పారిన్‌లు తాలుమిషన్‌లు ఐకెపి సెంటర్ల నిర్వహణపై ప్రణాళిక రూపొందిచుకోలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాసమ్యసలు గాలికొదిలి ఏవిధంగా గెలువాలని ఎత్తుగడలు వేస్తున్నారని దుయ్యబట్టారు. దళితబంధును బిసిబంధును అమ్ముకుంటున్నారని కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. హరీష్‌రావు ఇతర పార్టీలపై బురద జల్లడం కాదు ముందు మీ పార్టీ వ్యవహారలు మంచిగా చూసుకో, తొమ్మిదేళ్ళుగా నిరుద్యోగులను పట్టించుకోవడం లేదు. రెండు సార్లు గ్రూప్-1 పరీక్ష వాయిదా వేయడం మీ చేతగాని దద్దమ్మతనం వల్లకాదా అని ఆయన ప్రశ్నించారు. 70వేల పోస్టులు ఖాళీగా వుంటే 6వేల పోస్టులను భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారని ఆయన అన్నారు. గ్రూప్ -1 విద్యార్థికి లక్ష రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ఆయన చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం ఖాయం, వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం. ఈ ప్రభుత్వంకు బుద్ధిచెబుతాం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



శుక్రవారం తన నివాసంలో మీడియాతో మాట్లాడుతున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## రాష్ట్రంలో పలుచోట్ల కురిసిన వర్షం

### వరదలో కొట్టుకుపోయిన 190 పశువులు

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు నుండి భారీగా వర్షం పడుతోంది. రాష్ట్రంలోని కామారెడ్డి, ములుగు, కొత్తగూడెం తదితర జిల్లాల్లో చెదురుమదురు నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలు జలయం అయ్యాయి. వివిధ చోట్ల పిడుగులు పడ్డాయి. మరోవైపు ఎగువన కురిసన వర్షాలకు వస్తున్న వరదతో చాలా చోట్ల వాగులు పొంగి పొర్లుతున్నాయి.

ఈ నేపథ్యంలో పలు చోట్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా వరద ప్రవాహంలో 190 పశువులు కొట్టుకుపోయాయి. రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లాలో మేతకు వెళ్లిన పశువులు ఇంటికి తిరిగొచ్చే క్రమంలో వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయి. స్థానికుల కథనం ప్రకారం కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని సంతాయిపేటకు చెందిన పశువులను ఇద్దరు వ్యక్తులు గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో మేతకు తీసుకెళ్లారు. సాయంత్రం తిరిఇ తీసుకెళ్లేందుకు భీమేశ్వరవాగు దాటిస్తుండగా ఒక్కసారిగా వరద ఉధృతి పెరిగింది.

వరద ప్రవాహం ఉవ్వెత్తున రావడంతో ఒడ్డుకు చేరలేక జీవాలన్నీ వరదలో కొట్టుకుపోయాయి. కొంత దూరం తర్వాత 20 పశువులు గాయాలతో బయటపడ్డాయి. గ్రామస్తులంతా వాగు వద్దకు చేరి సహాయక చర్యలు చేపట్టారు. పశువుల కోసం గాలించగా మరో 80 పశువులను రక్షించారు. మిగిలిన వాటిని వెదుకుతున్నారు.

## కెయులో క్షుద్రపూజల కలకలం

**కెయు, ప్రభాతవార్త:** కాకతీయ వర్సిటీలోని ఎస్సారెస్పీ కెనాల్ దగ్గర చెట్ల పొదల్లో మేక లను బలిచ్చి నల్లకోడిని చంపి పసుపు కుంకుమలు పోసి చిన్నచిన్న రాళ్లు వేసి చిత్రపటాలు వేసి క్షుద్ర పూజ లకు కాల్వపక్కన ఓ అగం తకుడు చేస్తున్న పనినిచూసి స్థాని కులు కేకలు వేయడంతో అక్కడి నుండి పారిపోయారనివారు తెలిపారు.



పుట్టుకతో వచ్చే గుండె లోపాలను ఎదుర్కొన్న విజేతలతో..

## రెయిన్‌బో హాస్పిటల్‌లో లిటిల్ ఛాంపియన్స్‌తో వేడుక

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** పుట్టుకతో వచ్చే గుండె లోపాలను ఎదుర్కొని విజేతలుగా నిలిచిన చిన్నారులతో రెయిన్ బో హాస్పిటల్ వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్రత్యేక వేడుకను నిర్వహించింది. వరల్డ్ హార్ట్‌డే సందర్భంగా రెయిన్‌బో హాస్పిటల్ గ్రూపులో పీడియాట్రిక్ కార్డియాక్ కేర్ కోసం ప్రత్యేకమైన కేంద్రం అయిన రెయిన్‌బో చిల్డ్రన్స్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్, పుట్టుకతో వచ్చే గుండె లోపాలపై విజయం సాధించిన లిటిల్ ఛాంపియన్స్‌తో కలిసి వేడుక జరుపుకునేందుకు ప్రత్యేకమైన కార్యక్రమం నిర్వహించింది. తన 110 పడకల ఆసుపత్రిలో సంవత్సరానికి సుమారు 700 కార్డియాక్ ప్రొసీజర్స్ మరియు 750కి పైగా కార్డియాక్ సర్జరీలను నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా గుండె సంబంధిత సమస్యలతో పోరాడుతూ విదేశాల నుంచి వస్తోన్న వందలాది మంది పిల్లల జీవితాలను రక్షించడంలో కీలకపాత్రను రెయిన్‌బో హాస్పిటల్ పోషిస్తోంది.

## త్వరలో కాంగ్రెస్ గూటికి మోత్కుపల్లి నర్సింహులు

### బెంగళూరులో కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌తో భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** భారత రాష్ట్ర సమితి గొడుగు కింద ఇన్నాళ్ల సేద తీర్చుకున్న మోత్కుపల్లి నర్సింహులు కాంగ్రెస్ గొడుగు కిందకు చేరడానికి కసరత్తు మొదలుపెట్టారు. మోత్కుపల్లి నర్సింహులు శుక్రవారం బెంగళూర్‌లో కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డికె శివకుమార్‌తో సమావేశమై రాజ కీయ మంతనాలు జరిపారు. అక్టోబర్ మొదటి వారంలో మోత్కుపల్లి నర్సిం హులు కాంగ్రెస్‌లో చేరే అవకాశాలు వున్నాయని ఆయన అనుచరులు భావిస్తు న్నారు. తుంగతుర్తి నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో నిలవాలని మోత్కుపల్లి నరిసింహులు ఆశపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో కీలకమై నాయకుడు నర్సింహులను ఇటీవల కలిసి తనతో కలిసి పనిచేసేందుకు రావాలని ఆహ్వానిం చినట్లు తెలిసింది. దీనితో ఆయన కాంగ్రెస్‌లో చేరడానికి నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోన్నది. మోత్కుపల్లి నర్సింహులు గత ఐదేళ్ళలో మూడు పార్టీలలో ప్రాతినిధ్యం వహించారు.

తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు మోత్కుపల్లిని గవర్నర్ చేస్తానని హామి ఇచ్చిన నిలుపుకోలేదు. తీవ్ర మనస్థాపంతో అపుడు తెలుగుదేశం నుంచి నిష్క్రమించినా ఇటీవల తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అక్రమ అరెస్టును కూడా మోత్కుపల్లి నర్సిం హులు ఖండిం చారు. ఎన్టీఆర్ ఘాట్‌లో మోత్కుపల్లి నర్సింహులు నిరా హార దీక్షకూడా చేశారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తనకు తమ్ముడులాంటి వారని నర్సింహులు వ్యాఖ్యానించారు. మోత్కుపల్లి బిఆర్ ఎస్ అధిష్టానంపై గత కొంతకాలంగా అసం తృప్తితో వున్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును కలిసేందుకు నర్సింహులుకు అనుమతి ఇవ్వడంలేదు. కెసిఆర్ వెన్నంటి నడుస్తున్నా ఆయనను కెసిఆర్ దూరం పెడుతూనే వచ్చారని నర్సింహులు అనుచరులు కొంతమంది ఆవేదన చెందుతున్నారు,.




**STARS MULTIPURPOSE CO-OPERATIVE SOCIETY LIMITED**

3rd Floor, Door No. 5-9-15, opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Telangana- 500063
Contact No. 040-23295940, Email Id: stars.mpcsl@mcsl.in (Regd. No. - MSCS/CR/940/2014)

**NOTICE**

This is to inform all the members that in compliance with provisions of Section 45 of The Multi-State Co- operative Societies Act, 2002, Rules & Schedule made there-under, the Society is conducting elections as per schedule below to elect 09 members as new Board of Directors of the Society :

1. **Last Date, Time & Place of Filing Nominations:** 16/10/2023 (Monday) from 10:30 AM to 2:00 PM at 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Telangana-500063.
2. **Date and Time of Scrutiny and Publication of List of Nominations:** 16/10/2023 (Monday), 3:00 PM to 4:00 PM
3. **Last date, Time of withdrawal of Nominations:** 17/10/2023 (Tuesday)from 10:30 AM to 12:00 Noon
4. Date of declaration of list of final valid nominations: 17/10/2023 (Tuesday), 12:30 PM
5. **Date, Time & Place of Voting:** 28/11/2023 (Tuesday) from 8:00 AM to 6:00 PM at the venues mentioned below.
6. Date and place of counting & declaration of results: 02/12/2023 (Saturday) from 10:00 AM at 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Telangana-500063

| S.No | Place of Election | Address |
|---|---|---|
| 1 | Ahmedabad | 301, 302 3rd Floor Rajlaxmi Plaza, NR Hajipura Garden, Ahmedabad, Gujarat-380004 |
| 2 | Andaman | Sri Jagadeeswara Sangam, Boddapadu Haddo Ward No-1, Jetty Road, Port Blair, Andaman and Nicobar-744103 |
| 3 | Bengalore | 4th Cross 5th Main Bettachambers, Upstair Canara Bank, Near Srinivasa Kalyana Mantapa, Chamarajpet, Bengalore, Karnataka-560018 |
| 4 | Bhopal | 1st Floor, Sahara India Kunj, Bhopal, Madhya Pradesh-462011 |
| 5 | Bikaner | Near Champaram Jewellers, Bikaner, Rajasthan-334001 |
| 6 | Chennai | No. 42, Gee Gee Complex, Opp. Annasalai HPO, Annasalai, Chennai, Tamil Nadu-600002 |
| 7 | Daman | The Blue Moon Devka Beach Road, Opp. Mirasal Water Park, Kadaiya Bhimpore Nanai, Daman, Daman & Diu (U.T.)-396210 |
| 8 | Goa | 3rd Floor, Kamath Commercial Complex, Old Railway Station Road, Margoa, South Goa, Goa-403601 |
| 9 | Hyderabad | D No. 5-9-15, Sahara Manzil, 2nd Floor, Opp. Secretariat, Saifabad, Hyderabad, Telangana-500063 |
| 10 | Indore | 792, Kartar Kripa Building, Indore, Khati Wala Tank, Indore, Madhya Pradesh-452001 |
| 11 | Jabalpur | Shri Kutch Gurjar Kshatriya Samaj B, Nagpur Road Near Mandan Mahal Circle, Jabalpur, Madhya Pradesh-482001 |
| 12 | Jaipur | 3rd Floor,102 Above Bank of BOB, Opp. Pinjara Pole Gosala Tonk Road, Sanganer, Jaipur, Rajasthan-302011 |
| 13 | Jodhpur | Sahara India, Plot No. 11, Balaji Nagar, Near Kanhaiya Gau Shala Pal Road, Jodhpur, Rajasthan-342008 |
| 14 | Mumbai | Flat No. 110-11, Building No. 2A, Apna Ghar Cooperative Society, Opp. Ginger Hotel Teli Gali, Andheri (East), Mumbai, Maharashtra-40006 |
| 15 | Puducherry | Chakali, Kalyan Mandapam, Dhobi Street, Yanam, Puducherry-533463 |
| 16 | Raipur | Aviral Complex, 1st Floor, Raipura Chowk, Ring Road No. 2, Raipur, Chhattisgarh-492013 |
| 17 | Rajkot | Shivalik-3, 1st Floor, Behind SBI, Pushkardham, Main Road, Rajkot, Gujrat -360005 |
| 18 | Vijayawada | D No. 52-1/1-1/B, 3rd Floor, Sri Surya Premier, Veterinary Colony, Gunadala, Vijayawada, Krishna, Andhra Pradesh-520008 |

**Please note the following :**

1. At the time and place of election, voters are requested to bring their photo-ID card with them as per the government norms.
2. Nomination papers are available at the Sectors/Regional Offices, Registered Office of the Society.
3. List of members who are eligible to vote are available at Registered Office and all election centres.
4. List of valid candidates shall be published in the Registered Office of the Society.

For and on behalf of
**Stars Multipurpose Co-operative Society Limited**
S/d
Returning Officer

Date: 28/09/2023
Place: Hyderabad

వార్త

స్నేహితుడు లేని జీవితం
సాక్ష్యం లేని కేసులాంటిది.
-జార్జి బెర్నార్డ్ షా

# రాజకీయ అవినీతే అసలు సమస్య!

రాజకీయ అవినీతిని అరికట్టకుండా దేశం నుంచి దాన్ని పారద్రోలడం అంత సులభం కాదు. అందుకు నడుం కట్టడం అంటే గొంగళిలో కూర్చొని వెంట్రుకలు ఏరుకున్నట్లుగా ఉంటుంది. ఏదిఏమైనా ఎన్నో ప్రయాసలకు ఓర్చి మరెన్నో సంస్థలను, బ్యాంకులను ఒప్పించి, మెప్పించి వేలాది కోట్ల రూపాయల అప్పును వడ్డీతోసహా ప్రతిపైసా చెల్లించాల్సింది ప్రజాధనం నుండే అనే విషయాన్ని విస్మరించకూడదు. అప్పులు తెచ్చుకుంటున్న నిధులు ఇలా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యంలో పాలకులపై ఉంది.

దామెర్ల సాయిబాబ

ధర్మాధర్మాలు తెలియవని కాదు. మొదటిది వంటబట్టడం లేదు, రెండోది వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది అవినీతి విషయంలో కొందరు పెద్దలు వ్యవహరిస్తున్న తీరు. ఏ కోణంలో చూసినా అవినీతికి పాల్పడడం ధర్మం కాదని అందరికి తెలిసిందే. పైగా అది చట్టప్రకారం నేరం కూడా. కానీ అవినీతికి పాల్పడే వారు దేశంలో కోట్ల సంఖ్యలో ఉన్నారు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామని పాలకపెద్దలు చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్ప ఏమాత్రం తగ్గడం లేదు. దేశ ప్రధాని నరేంద్రమోడీతోసహా అనేక మంది ముఖ్యమంత్రులు అవినీతిపై యుద్ధమే ప్రకటించారు. అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఎంతటివారినైనా వదిలే ప్రసక్తి లేదని మంత్రులు కూడా ఇందుకు మినహాయింపు కాదని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతోసహా ఎందరో కీలక బాధ్యత వహిస్తున్న నేతలు పదేపదే చెప్తున్నారు. ఎంతమంది నేతలు ఎన్నిరకాల విన్యాసాలతో చెప్పినా, హెచ్చరికలు జారీ చేసినా అవినీతి మాత్రం అంతకంతకు పెరిగిపోతున్నది. ముఖ్యంగా ఉన్నత స్థాయిలో జరుగుతున్న అవినీతికి అడ్డులేకుండా పోతున్నది. ఆ స్థాయిలో అరికట్టేందుకు గతంలో కొన్ని ప్రయత్నాలు జరిగినా నిలువరించ లేకపోతున్నారు. కిందిస్థాయిలో అవినీతిని అరికట్టే ముందు ఉన్నత స్థాయిలో ముఖ్యంగా రాజకీయాల్లో అవినీతిని నియంత్రించే ప్రయత్నం చేస్తే బాగుంటుందనే అభిప్రాయంతో ఒక వ్యూహం ప్రకారం ఏకంగా ప్రత్యక్షంగా లంచం ఇచ్చి ఒక మంత్రినే ఇంటికి పంపారు. అప్పట్లో అది పెద్ద సంచలనం రేపింది. ఆ చర్యతో ఆ నాయకుడి రాజకీయ జీవితానికి ఫుల్‌స్టాప్ పడింది. కొంతకాలంలో అధికారుల్లో, నేతల్లో అవినీతిపట్ల కొంత భయాందోళనలు ఉన్నా ఆ తర్వాత క్రమేపీ సన్నగిల్లి గతంలో కంటే మించి ప్రబలిపోయింది. గత రెండు, మూడు దశాబ్దాలుగా అదుపు తప్పుతున్నదనే చెప్పొచ్చు. ఆశయం, నైతిక విలువలు, మానవత్వం వంటివి రానురాను అడుగంటిపోతున్నాయి. ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందుతున్నది. కష్టపడకుండా తెల్లవారే సరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశ చేయరాని, చేయకూడని పనులను చేయిస్తున్నది. ఈ డబ్బు సంపాదనలో మంచి, చెడులను పట్టించుకోవడం లేదు. అందుకే ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలు క్షేత్రస్థాయిలో పూర్తిగా అమలుకు నోచుకోలేకపోతున్నాయి. ప్రభుత్వాలు మారి కొత్త ప్రభుత్వాలు వచ్చినప్పుడు గత ప్రభుత్వాలపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణలు చేయించడం సర్వసాధారణమైంది. వాటిలో కూడా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి రుజువులతో న్యాయస్థానాల ముందు దోషులుగా నిలబెట్టలేకపోతున్నారు. నిరుపేదలకు ఇచ్చే ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డుల్లో కానీ వృద్ధాప్య పింఛన్, సంక్షేమ కార్యక్రమాలు ఏవి తీసుకున్నా దేశవ్యాప్తంగా దళారులతో ఈ అవినీతి అధికారులు చేయి కలిపి ప్రజాసొమ్మును ఎలా భోం చేస్తున్నారో తెలియని విషయాలు ఏమీ కావు. అదేకాదు ప్రాజెక్టుల నిర్మాణాలు కానీ, ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో ఏకంగా పర్సెంటేజీ నిర్ణయించి తీసుకుంటున్న విషయం బహిరంగ రహస్యమే, అందుకే అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగే కొద్దీ అభివృద్ధికి తూట్లు పడకతప్పదు. అభివృద్ధి ముందుకు నడిచే కొద్దీ అవినీతి వెనక్కి గుంజుతూ ఉంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అవినీతి కూడా అక్కడే ఏదో ఒకరూపంలో ఉంటుంది. అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు. ఇది అందరికి తెలిసిందే. కానీ తెలుగు రాష్ట్రాలతో సహా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. లక్షలాది కోట్ల రూపాయల ప్రజా సొమ్మును గుమ్మరిస్తున్నారు. ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం ఒకటేమిటి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఈ అవినీతిని నియంత్రించకపోతే లక్ష్యాలను సాధించలేరనేది అందరికి తెలిసిందే. అవినీతిని అడ్డుకొని ప్రజాధనాన్ని కాపాడేందుకు ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగు తూనే ఉన్నాయి. అవినీతి అధికారులను వదిలిపెట్టం, అవినీతికి పాల్పడేవారు ఎంతటివారైనా కఠిన శిక్షల నుంచి తప్పించుకోలేరు. అవినీతిని కూకటివేళ్లతో నిర్మూలించడమే తమ ధ్యేయమంటూ ఎన్ని రకాల అభినయాలతో చెప్పవచ్చో అన్నిరకాలుగా విన్యాసాలు పాలకులు చేస్తూనే ఉన్నారు. అవినీతిని నియంత్రించేందుకు ఆరు దశాబ్దల క్రితమే


ఒక్క మాట

అవినీతి నిరోధక శాఖను ఏర్పాటు చేశారు. కేంద్రస్థాయిలో కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)ను నెలకొల్పారు. ఇవే కాక మరెన్నో నిఘా విభాగాలున్నాయి. ఎన్నోచట్టాలు చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చుచేశారు, చేస్తున్నారు. వేలాది మంది అధికారులను వలపన్ని పట్టుకున్నారు. మరెందరినో ఆదాయానికి మించిన ఆస్తులు కూడ బెట్టినందుకు అరెస్టులు చేసి జైళ్లకు పంపారు. ఆస్తులను రికవరీ చేశారు. కానీ అవినీతి ఏమాత్రం తగ్గడంలేదు. ఊదురుగొట్టం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లార్పుతున్నట్లు ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా, ఎంత మంది అధికారులను నియమించినా, ఎంతమందిపై చర్యలు తీసుకున్నా అవినీతిని నియంత్రించలేకపోతున్నది. రోజురోజుకు విజృంభిస్తున్నది. ఇందుగలడు అందులేడన్న సందేహం వలదన్నట్లుగా అంతటా వ్యాపించిపోయింది. అవినీతి అధికారులకు భయభక్తులు లేకుండా పోతున్నది. పరాకాష్ఠకు చేరిందన్నా తప్పుకాకపోవచ్చు. కీలక పదవులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు, ప్రజాసేవ ముసుగులో చెలామణి అవుతున్న మరికొందరు రాజకీయ నాయకుల దళారుల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. వారి రాజకీయ అధికారం దాటి సమర్థులైన అధికారులు సైతం నిస్సహాయంగా ఉండిపోతున్నారు. అయితే మూడోకంటికి తెలియకుండా జరుగుతున్న అవినీతిని పట్టుకోవడం కష్టమైనా వాటిని వలపన్ని పట్టుకోగలుగుతున్నారు. కనుక బాహాటంగా నిర్లజ్జగా జరుగుతున్న అవినీతిని పసికట్టలేకపోవడం అనే ప్రశ్నే ఉదయించదు. అంతే కాదు అవినీతి ఏ శాఖలో, ఏ స్థాయిలో ఉన్నదో ఎసిబి అధికారులకే కాదు ప్రజలకు కూడా బాగా తెలుసు. ఎలా అదుపు చేయాలో అధికారులకు తెలుసు. నిత్యం లక్ష్మీప్రసన్నంతో కళకళలాడే కొన్ని ప్రభుత్వ విభాగాల్లో కొందరు అధికారులు బాహాటంగా డిమాండ్ చేసి వసూలు చేసుకుంటున్నారు. పబ్లిక్‌గా జరుగుతున్న ఈ దోపిడీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. శృతి మించిపోతున్నది. దేనికైనా హద్దూ అదుపు ఉండాలి. దారులుకొట్టి బతికే బందిపోట్లు సైతం దోపిడీకి దోపిడీకి కొంత వ్యవధి ఇస్తారు. ఇదంతా తెలిసినా రాజకీయ జోక్యంతో అధికారులు స్వతంత్రంగా, చట్టపరంగా వ్యవహరించలేకపోతున్నారు. పశువును కట్టేసి దూరంగా మేతవేస్తే ఎలాంటి ఉపయోగం ఉంటుందో వేరే చెప్పక్కర్లేదు. చట్టంలో కూడా కొన్ని లోపాలు ఉన్నాయి. చట్టం ముందు అందరూ సమానులే అంటారు. రాజ్యాంగం కూడా మనకు అదే ఉద్బోధిస్తున్నది. కానీ ఈ అవినీతి శాఖ వేరుగా ఉంది. సాధారణ ఉద్యోగుల విషయంలో మాత్రం తమకు అందిన సమాచారం ప్రకారం దాడులు చేయవచ్చు. ప్రత్యక్షంగా పట్టుకోవచ్చు, అరెస్టు చేయవచ్చు, జైళ్లకు పంపవచ్చు. కానీ ఉన్నతాధికారుల విషయంలో ఈ చట్టం వర్తించదు. ముందుగా ప్రభుత్వ అనుమతి పొందాలి. అనుమతి రాకపోతే ముందుకు అడుగు వేయడానికి ఉండదు. ఎంతోమంది ఉన్నతాధికారుల మీద విచారణ జరిపి దర్యాప్తులో తిరుగులేని రుజువులు సేకరించినా కేవలం అనుమతులు రాక ఏళ్లతరబడి పెండింగ్‌లో పడిపోతున్నాయి. కొన్ని కేసుల్లో అయితే సంబంధిత అధికారులు రిటైర్డ్ అయ్యే వరకు వెలుగు చూడకుండా ఉంచగలుగుతున్నారు. ఆ మధ్య ఒకసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి రాష్ట్ర విజిలెన్స్ మాజీ కమిషనర్ రామచంద్ర సమాల్ బయటపెట్టిన విషయాలు అందుకు అద్దంపడుతున్నాయి. అంతెందుకు గత రెండు దశాబ్దాల క్రితం తెలుగు రాష్ట్రాల్లోనే ఎసిబి అధికారులు ఉన్నతస్థాయిలో ఉన్న అవినీతి అధికారులను ఎంతమందిని పట్టుకున్నారు? ఏ మేరకు శిక్షలు వేయించారు? అలాగే కిందిస్థాయిలో పట్టుబడిన ఉద్యోగుల సంఖ్య ఎంత? శిక్షల శాతం ఎంతో పరిశీలిస్తే అనేక వాస్తవాలు చెప్పకనే చెబుతాయి. ఇకపోతే అధికారులు ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి పట్టుకున్న కేసుల్లో కూడా కొందరు దళారులు మోకాలొడ్డుతున్నారు. ఇక రాజకీయ అవినీతి గురించి కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. నాయకులే బాహాటంగా ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు. పేర్లు రాసి ఇబ్బంది పెట్టడం ఎందుకు కానీ పెరిగిన ఆస్తులే ప్రత్యక్ష సాక్షులుగా కన్పిస్తున్నాయి. రాజకీయ అవినీతిని అరికట్టకుండా దేశం నుంచి దాన్ని పారద్రోలడం అంత సులభం కాదు. అందుకు నడుం కట్టడం అంటే గొంగళిలో కూర్చొని వెంట్రుకలు ఏరుకున్నట్లుగా ఉంటుంది. ఏదిఏమైనా ఎన్నో ప్రయాసలకు ఓర్చి మరెన్నో సంస్థలను, బ్యాంకులను ఒప్పించి, మెప్పించి వేలాది కోట్ల రూపాయల అప్పును వడ్డీతోసహా ప్రతిపైసా చెల్లించాల్సింది ప్రజాధనం నుండే అనే విషయాన్ని విస్మరించకూడదు. అప్పులు తెచ్చుకుంటున్న నిధులు ఇలా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యంలో పాలకులపై ఉంది.

## వన్యప్రాణులకు కొరవడుతున్న భద్రత


దేశంలో వన్యప్రాణుల సంరక్షణకు ఏటా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చిస్తున్నా కొందరి అధికారుల అవినీతి, నిర్లక్ష్యం వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యంతో ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు. అరణ్యాలను, వన్యప్రాణులను స్మగ్లర్లు, వేటగాళ్లకు వదిలి అధికారులు జనారణ్యాలకే పరిమితమవుతున్నారు. ఫలితంగా అధికారులు ఒక దిక్కు, అడవులు ఒక దిక్కు కావడంతో కాకులు దూరని కీకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. యేడాదియేడాదికి అడవుల విస్తీర్ణం తగ్గిపోతుండడం, వన్యప్రాణులకే కాదు పర్యావరణానికి కూడా తీవ్ర విఘాతం కలిగిస్తున్నది. ఈ అడవులను స్థావరాలుగా చేసుకొని వాటి ఆధారంగా బతుకుతున్న పులులు, ఏనుగులు, దుప్పులు, అడవికోళ్లు, పందులు ఇలా ఒక్కటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. అడవులను వన్యప్రాణుల రక్షణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి నిరంతర నిఘా పెట్టినట్లు పాలకులు పదే పదే చెప్తున్నా అడవుల నరికివేత ఏమాత్రం తగ్గడంలేదు. అత్యంత విలువైన ఎర్రచందనం శేషాచలం అడవుల నుంచి తరలించుకుపోతూనే ఉన్నారు. మొన్న ఆ మధ్య రెండేళ్ల క్రితం కడప జిల్లాలో ఎర్రచందనం స్మగ్లర్ల వాహనం ప్రమాదానికి గురై లక్షలాది విలువైన ఎర్రచందనం దుంగలతోపాటు ఐదుగురు సజీవదహనం అయ్యారు. వీరంతా తమిళనాడు నుంచి చెట్లు నరకడానికి వచ్చిన కూలీలు మాత్రమే. ఇన్నేళ్లుగా కేవలం కడుపుకోసం వచ్చిన నిరుద్యోగ కూలీలే దొరుకుతున్నారు. వారినే జైళ్లకు పంపుతున్నారు తప్ప వారివెనుక ఉన్న సూత్రధారులను పట్టుకొని న్యాయస్థానాల ముందు నిలబెట్టి తిరుగులేని సాక్ష్యాలతో రుజువులు చేసి శిక్షలు వేయించలేకపోతున్నారు. టేకు చెట్లతోపాటు వృక్షసంపదను నరికి తరలించుకుపోయే వారు కూడా తక్కువ సంఖ్యలో లేరు. ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని నివసిస్తున్న అనేక వన్యప్రాణుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఆహారం దొరకక వన్యప్రాణులు జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయి. అటు కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు జిల్లాల్లో ఏనుగుల గుంపులు ఆహారం కోసం వచ్చిన గ్రామాలపై దాడులు చేస్తున్నాయి. పులుల దాడులు కూడా పెరుగుతున్నాయి. మొన్న తిరుపతి నుండి తిరుమలకు వెళ్లే నడక దారిలో ఒక పసికందును చిరుతపులి తీసుకువెళ్లి చంపింది. ఆ తర్వాత టిటిడి పెట్టిన బోన్‌లలో ఐదు చిరుతపులులు పడ్డాయి. కాలినడకన వెళ్లే భక్తులకు ధైర్యంకోసం కర్రలను ఇస్తున్నారు. తెలంగాణలో కూడా పులుల దాడులు పెరుగుతున్నాయి. కొమరం బీం జిల్లా దహేగామ్ మండల పరిధిలో 22ఏళ్ల యువకుడిని పెద్దపులి దాడి చేసి చంపింది. హైదరాబాద్‌లో కూడా చిరుతపులులు బీభత్సమే సృష్టించాయి. ముంబయి, అహ్మదాబాద్ జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో చిరుత పులి రోడ్డుపైనే మరణించింది. ఇక తెలంగాణ మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోని అడవుల్లో పులుల వేట ఊపందుకున్నట్లు సమాచారం. ఉచ్చుల ద్వారానో, విద్యుత్ షాక్‌తోనో, లేక మేకలు, గొర్రెలు లాంటి జంతువులను ఎరగా వేసి ప్లాస్టిక్ సంచుల్లో నింపి న క్రిమిసంహారక మందులను కట్టి మట్టుపెడుతున్నారు. అంతర్జాతీయంగా పులుల శరీరభాగాలకు గిరాకీ పెరగడంతో ఇతరప్రాంతాల కంటే దండకారణ్య ప్రాంతాల్లో పులులవధ పెరిగిపోయింది. దేశంలో 2012-19 మధ్య 750పులులు మృతిచెందినట్లు జాతీయ పులులసంరక్షణ సంస్థవెల్లడించింది. వీటిలో ప్రకృతి కారణంగా 369, అక్రమ వేటకు 168, అసహజ కారణాలతో 42 బలయ్యాయని వెలుగు చూసింది. ఆ ఎనిమిదేళ్ల కాలంలో మధ్యప్రదేశ్‌లో 173, మహారాష్ట్రలో 125, కర్ణాటకలో 111, ఆంధ్రప్రదేశ్‌లో ఏడు, తెలంగాణలో ఐదుమృతిచెందాయి. వేటాడి వన్యప్రాణులను చంపుతున్న పెద్దలపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. అందుకే అవి మళ్లీమళ్లీ పునరావృతం అవుతున్నాయి. ఇక ఏనుగుల దంతాలకు డిమాండ్ ఉండడంతో ఆ వేట కూడా జరుగుతున్నట్లు సమాచారం. ఏనుగుల దంతాల స్మగ్లర్ వీరప్పన్ మృతి చెందిన తర్వాత ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లాకు చెందిన ముగ్గురువ్యక్తులు నాలుగు ఏనుగుదంతాలతో పట్టుబడ డంతో అటవీశాఖ అధికారులు దిగ్భ్రాంతికి గురయ్యారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా నలభై ఏనుగులకుపైగా వేట గాళ్లు మట్టుపెట్టినట్లు అధికారవర్గాలే వెల్లడిస్తున్నాయి. మొన్న ఆమధ్య కేరళలో పాల్‌కాట్ జిల్లాలోని అట్టాపూర్ గ్రామం సమీపసైలెంట్ వ్యాలీ అటవీ ప్రాంతం నుంచి ఆహారం దొరకక ఆకలితో పదిహేనేళ్ల ఏనుగుగున్న జనా రణ్యంలోకి వచ్చింది. తిండికోసం ఆకలి తీర్చుకునేందుకు ఏదైనా దొరుకుతుందని ఎదురుచూస్తున్న సమయంలో కొందరువ్యక్తులు పేలుడు పదార్థాలు కుక్కినపైనాపిల్ పండును ఏనుగు నోటికి అందించారు. ఆకలితో ఉన్నఆ మూగజీవి కొరకడంతో ఒక్కసారిగా పేలుడుసంభ వించి నోరు, నాలుక, దవడపూర్తిగా చిదిమైపోయాయి. గాయాల నుంచి వచ్చే నొప్పి, మంట తాళలేక ఆ ఏనుగు పసి పాప లాగా అల్లాడిపోయింది. ఎలాంటి విధ్వంసానికి పాల్పడకుండా చల్లటి నీరు కోసం గ్రామంలోని వీధుల గుండా పరుగెత్తిసమీపంలో ఉన్నవిలియార్ నదిలో పడి ప్రాణాలు విడిచింది. అత్యంత హృదయవిదారక సంఘటన దేశ వ్యాప్తంగా చర్చకు తెరలేపింది. మూడోకంటికి తెలియకుండా మూగప్రాణులను మట్టుపెడుతున్న సంఘటనలు మరెన్నో ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రాల పాల కులు అడవులను, వాటినే ఆధారంగా చేసుకొనిజీవనం సాగిస్తున్న వన్యప్రాణులకు పటిష్టమైన భద్రత కల్పించాలి.

ఈ శతాబ్దాన్ని తప్ప మిగతా అన్నింటినీ, ఈ దేశాన్ని తప్ప మిగిలిన అన్ని దేశాలను ఉత్సాహంగా కీర్తించేవాడు మూర్ఖుడు.



సర్ విలియం గిల్బర్ట్

మూర్ఖుడి మనసు కనుపాప వంటిది. దానిపై ఎంత ఎక్కువ వెలుతురు పడితే అది అంత చిన్నదిగా ముడుచుకు పోతుంటుంది.



ఓ.డబ్ల్యు.హోమ్స్

## ప్రజావాక్కు

### అమెరికన్లు గణితంలో వెనుకంజ

గణితం సబ్జెక్టులన్నింటిలో రాజువంటిది గణితం. అన్ని సబ్జెక్టులు గణితంతో ముడిపడి ఉంటాయి. అలాంటి గణితం అగ్రరాజ్యమైన అమెరికాను కలవరపెడుతోంది. దేశంలో గణితంలో నిష్ణాతులైన ఉద్యోగుల కొరత ఉందని పలు యూనివర్సిటీలు తమ నివేదికలో పేర్కొన్నాయి. ఇదే తీరు కొనసాగితే రాబోయే రోజుల్లోప్రపంచ ఆర్థికవ్యవస్థతో అమెరికాపోటీపడలేదని విద్యారంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికాలో పలు కీలకరంగాలకు విదేశాల నుంచివిద్యార్థులుగా వచ్చి ఉద్యోగులుగా మారిన వారు నాయకత్వం వహిస్తున్నారని తేలింది. తాజా గణాంకాలప్రకారం అమెరికాలోని పలు యూనివర్సిటీలలో గణితం ఇంటెన్సిన్ సబ్జెక్టుగా కంప్యూటర్ సైన్స్ చదివే ప్రతి ఐదుగురిలో ఒక్కరు మాత్రమే అమెరికన్ ఉన్నారు.

-చల్లాచంద్రశేఖర్ రావు, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రజాధనం వృథా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్లస్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృథా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటుచేయని పాలకులు పేదలకుస్థలం ఇవ్వడంవలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలన సాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు. కనీసం ఆ వ్యర్థాలను కూడాతొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు. పాలకులతీరుమారాలి. ప్రజల ఉపయోగపడేపథకాలు చేపట్టాలి.

-కె.కోటేశ్వరరావు, విశాఖపట్నం

### సాగునీటి వ్యవస్థను మెరుగుపరచాలి

రాష్ట్రంలో పెద్ద జలాశయాలనుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిథి లావస్థకు చేరుకున్నాయి. వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకు పోయి 17నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్ట కపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. రాష్ట్రంలో వివిధప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి. రిజార్వయర్ల నుంచి పంట కాలు వల వరకు గేట్లు, షట్టర్లు, లాకులు తుప్పుపట్టి పనిచేయని స్థితిలోఉన్నాయి.

-జి.రాములు, కృష్ణాజిల్లా

### ప్రజా సమస్యలపై స్పందించాలి

ఎలక్ట్రానిక్ మీడియా రంగంకాని, ప్రింట్ మీడియా రంగం కాని దశాబ్దాల కాలం క్రితంనాటితో పోలిస్తే ప్రస్తుతం చాలా వేగవంతంగా సమాచారాన్ని సేకరించగలుగుతోంది. ఒక పాతిక సంవత్సరాల క్రితం సమాచార వ్యవస్థ విస్తరించడానికి టెక్నాలజీ అందుబాటులో లేక చాలా అవరోధాలు ఉండేవి. సరైన రోడ్డు రవాణా లేక, సేకరించిన సమాచారాన్ని చేరవేసే అవకాశం లేక అత్యవసర వార్తలు కూడా వెంటనే ప్రసారం అయ్యేవి కాదు. ఆనాడు రేడియో వార్తలకు చాలా ప్రాధాన్యత ఉండేది. కానీ నేడు టెక్నాలజీ పెరిగి అన్ని రంగాలతోపాటు సోషల్ మీడియా విస్తృతంగా వాడకం పెరిగాక క్షణాల్లో ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా వెంటనే మీడియాకు అందుతోంది. ప్రస్తుతం వార్తలు ఎవరికైనాప్రతికూలంగా రాసినా, కేసులు, న్యాయపరమైన చిక్కులు ఎదుర్కోవల్సి వస్తుందనేది కూడా ఒక భయం. ఏదిఏమైనా గ్రామాల్లోను, చిన్న పట్టణాల్లోనూ జరుగుతున్న కష్టనష్టాలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, పిల్లలు, ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు వెలుగులోకి రావడం లేదని, సామాన్య ప్రజానీకం క్షేత్రస్థాయిలో పడుతున్న అనేక ఇబ్బందులను అడ్రస్ చేయడంలేదని ప్రజల భావన.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### నకిలీ వైద్యుల ఆటకట్టించాలి

వైద్యులు అందరూ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న జాతీయ వైద్య కమిషన్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా వారి పేరు, తండ్రి పేరు, వైద్యునిగా నమోదు తేదీ, వైద్య విద్యార్హతలు మొదలగు సమాచారం నమోదు చేసుకోవాలని, ప్రతీ ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలని, అంతేకాక ఈవెబ్‌సైట్‌ని ప్రతీఒక్కరూ చూసుకోవచ్చని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు జారీ చేయడం హర్షణీయం. ఇది దేశ ప్రజలందరికి చాలా ఉపయోగకరం. ఇలా చేయడం వలన నకిలీ వైద్యులను, ఆస్పత్రులను గుర్తించడం సులభమవుతుంది. ప్రజలకు మరిన్ని నాణ్యమైన వైద్య సేవలు లభ్యమవుతాయి.

-జి.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### ప్రశ్నించేవారే లేరా?

ప్రజావ్యతిరేక నిర్ణయాల గురించి ప్రశ్నిస్తుంటే తిట్టడమను కోకూడదు. కాని ప్రధాని మోడీ అలానే అనుకుంటున్నారు. తానేమీ చేసినా ఎవరూ అగడకూడదంటున్నారు. తననెవరూ ఏమీ అనకూడదంటున్నారు. అటుగుతుంటే తిడుతున్నారని వాపో తున్నారు. ఇదెక్కడి చోద్యం. మనం ఉన్నది ప్రజాస్వామ్య దేశంలోనేనా! లేక ఇతర దేశాల్లో ఉన్నామా?

-రాశి, హైదరాబాద్

# దేశానికి ఆహార భద్రత కల్పించిన స్వామినాథన్



డాక్టర్ శేషు తిరునహరి

భారతదేశం లాంటి వ్యవసాయక దేశం కూడా స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజులలో ఆహార కొరతను ఎదుర్కోవడమే కాదు ఆహార ధాన్యాలను అమెరికా నుండి దిగుమతి చేసుకున్న రోజుల నుండి భారతదేశం ఈ రోజు ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని స్వావలంబనను సాధించి ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందంటే దానికి మన్కొంబు సాంబశివన్ స్వామినాథన్ కృషి ఫలితమే. వ్యవసాయశాస్త్రవేత్తగా జన్యుశాస్త్ర నిపుణుడిగా భారతదేశ హరిత విప్లవ పితామహుడుగా పేరుగాంచిన స్వామినాథన్ తన 98వ యేటా సెప్టెంబర్ 28న చెన్నైలో కన్నుమూశారు. 1943లో బెంగాల్ కరవు వలన ఆహారం దొరకక మూడు మిలియన్ ప్రజలు చనిపోవడంతో ప్రభావితమైన స్వామినాథన హరిత విప్లవ పితామహుడైన మెక్సికాన్ వ్యవసాయ శాస్త్రవేత్త నార్మల్ బోర్లాగ్ మార్గంలోనే భారతదేశాన్ని కూడా ఆకలి పేదరికం నుండి విముక్తి చేయడానికి కృషి చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తగా కీర్తి గడించారు. భారతదేశం ఈ రోజు 317 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించిందంటే అది ఎంఎస్ స్వామినాథన్ వేసిన పునాదితోనే సాధ్యమైందని చెప్పాలి. నార్మల్ బోర్లాగ్ అధిక దిగుబడి నిచ్చే మిరాకిల్ వీట్ వరి వంగడాలు, హైబ్రిడ్ విత్తనాలు కనిపెట్టిన తరువాత అదే వరవడిలో వరి గోధుమ బంగాళదుంప జనపనార జన్యువులపై స్వామినాథన్ చేసిన పరిశోధనల ఫలితంగా భారతదేశం వ్యవసాయ ఉత్పత్తి ఉత్పాదకతలలో ప్రపంచ స్థాయి దేశంగా ఎదిగింది. హరిత విప్లవానికి పూర్వం భారత దేశం ఆహార కొరతను ఎదుర్కొంటున్న దేశాల జాబితా నుండి స్వయం సమృద్ధివైపు అడుగులు వేయడానికి స్వామినాథన్ పరిశోధనలే దోహదం చేశాయి. మద్రాస్ వ్యవసాయ కళాశాల నుండి వ్యవసాయ శాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీ పొందిన స్వామినాథన్‌న్యూఢిల్లీ ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో



ఎం.ఎస్.స్వామినాథన్

మొక్కల పెంపకం, జన్యుశాస్త్రం లాంటి అంశాలలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి 1950లో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ప్లాంట్ బ్రీడింగ్ ఇన్స్టిట్యూట్‌లో పరిశోధనలు కొనసాగించాడు. భారత వ్యవసాయ మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శిగా అంతర్జాతీయ పరిశోధనాసంస్థకి డైరెక్టర్ జనరల్‌గా కూడా స్వామినాథన్ సేవలు అందించారు. 2004లో వ్యవసాయరంగ సుస్థిరత, లాభదాయకత, వ్యవసాయరంగ అభివృద్ధి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకి పరిష్కారాల కోసం స్వామినాథన్ నేతృత్వంలో నేషనల్ కమిషన్ ఆన్ ఫార్మర్స్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తన కమిషన్ రిపోర్టులో కనీస మద్దతు ధరలు రుణ మాఫీ పంట నష్టపరిహారం క్రెడిట్ పంటల బీమా లాంటి అనేక అంశాలపై సూచనలు చేశారు. వ్యవసాయ రంగంలో సంక్షోభం తలెత్తిన ప్రతి సందర్భంలో రైతులు, రైతు సంఘాలు స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారంటే స్వామినాథన్ సిఫారసులు ఎంత నిబద్ధతకలవో అర్థమవుతుంది. వ్యవసాయం పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి పట్ల అనేక సందర్భాల్లో స్వామినాథన్ తన అసంతృప్తిని తెలియచేశారు. ఇటీవల భారత ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ సాగు చట్టాలను కూడా వ్యతిరేకించి తన అభిప్రాయాలను రైతుల పక్షాన నిక్కచ్చిగా చెప్పే మనస్తత్వం స్వామినాథన్‌ది. తాను చేసిన సేవలకు గుర్తింపుగా రాజ్యసభ సభ్యునిగా అవకాశం పొందటమే కాదు పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ రామన్‌మెగాసెస్, ఇందిరాగాంధీ శాంతి బహుమతి, ఇందిరాగాంధీ జాతీయ సమైక్యతా అవార్డులుపొందారు. భారత రత్న అవార్డు పొందడానికి కూడా స్వామినాథన్ అర్హుడే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వ్యవసాయరంగంపై చేపట్టిన భూసంస్కరణలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోయినా హరిత విప్లవం వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తేగలిగింది. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తిలో ఉత్పాదకతలో ఈ విప్లవాత్మకమైన మార్పులకు బీజంవేసింది స్వామినాథన్. తాను భౌతికంగా మరణించవచ్చు. కానీ ఆకలి, పేదరికాన్ని రూపుమాపాలనే అతని సంకల్పం గొప్పదిగానే కనబడుతుంది. ●

# బదలీలు సాగాలి, బడులు నిండాలి

వరగంటి అశోక్

మేం ఎన్నికల విధుల్లో ఉన్నాం. మమ్మల్ని వేరే చోటికి బదలీ చేయడం వల్లసాధారణ ఎన్నికల నిర్వహణకు ఆటంకం ఏర్పడుతుంది. కావున ఈ బదలీల ప్రక్రియను నిలుపుదల చేయాలి' అని కొంత మంది గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయించారు. సీనియార్టీ జాబితాలో అనేక తప్పులున్నాయి. ఈ జాబితాలతో పదోన్నతులు నిర్వహిస్తే మాకు అన్యాయం జరుగుతుందని రంగారెడ్డి జిల్లాకు చెందిన కొందరు ఉపాధ్యాయులు న్యాయస్థానంలో కేసువేశారు. లోపాలను సవరించే వరకు పదోన్నతుల ప్రక్రియ చేపట్టరాదని వాదిస్తున్నారు. ఇవి అస్తిత్వవాద పోకడలు. తమ స్వార్థంకోసం, వ్యక్తిగత ప్రయోజనాల కోసం వ్యవస్థకు మేలు చేసే ప్రక్రియలకు సైతం ఆపేయాలని కోరడం అమానుషం, అహేతుకం. సంకుచితత్వ ధోరణులతో విద్యారంగానికి తీరని నష్టం చేకూర్చే ఇలాంటి కుట్రపూరిత చర్యలను ప్రతీ ఒక్కరు అడ్డుకోవాలి. ఉపాధ్యాయుల బదలీల వలన ఎన్నికల ప్రక్రియకు ఇబ్బందులు ఎదురవుతాయనుకుంటే దానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించే బాధ్యత ఎన్నికల కమిషన్‌ది. అవసరమైతే ఎన్నికలు పూర్తయ్యేవరకు ఉపాధ్యాయులందరినీ యధావిధిగా పాతస్థానాల్లోనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరే అవకాశం, అధికారం ఎన్నికల సంఘానికి ఉన్నది. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థ అధికారాలను, విధులను కూడా తామే నిర్వహిస్తున్నట్లు నటించడం సదరు ప్రధానోపాధ్యాయులకు మంచిదికాదు. అలాగే సీనియారిటీ జాబితాలో లోపాలుంటే ఫిర్యాదుల ద్వారా వాటి సవరణకు అప్పీల్ చేసేఅవకాశం విద్యాశాఖ కల్పించింది. ఇది తెలిసి కూడా బదలీ ప్రక్రియకు ఆటంకం కలిగించాలని కొంత మంది ఉపాధ్యాయులు ప్రయత్నించడం అవివేకం. రాజధాని నగరానికి సమీపంలోని మొదటి కేటగిరి పాఠశాలల్లో పనిచేస్తున్న తాము బదలీల వల్ల నగరానికి దూరం కావాల్సి వస్తుందనే కోపంతో ఈ ప్రక్రియను ఆటంకపరిచే కుతంత్రాలివి. 23 శాతం హెచ్‌ఆర్‌ఎ కోల్పోవాల్సి రావడంతో ఇలాంటి చర్య లకు పాల్పడుతున్న వైనమిది. ఎంతో కాలంగా బదలీలు, పదోన్నతులు లేక నైరాశ్యంలో ఉన్న మెజారిటీ ఉపాధ్యాయుల ప్రయోజనాలకు అడ్డుకట్ట వేస్తున్న స్వార్థ చింతన ఇది. పదోన్నతుల వల్ల ఉపాధ్యాయులకు ఆర్థికంగా ప్రయోజనం, హోదాపరంగా ఉన్నతి చేకూరుతుందనేది వాస్తవం. అయితే దీనివల్ల ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు



ఉపాధ్యాయుల కొరత కూడా తీరుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 22వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని విద్యావేత్తలు చెబుతున్నారు. ఖాళీగా ఉన్న 13,086 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. గత ఐదుసంవత్సరాలుగా విద్యావలంటర్లీను నియమించకపోవడం వల్ల సబ్జెక్టు టీచర్ల కొరతతో విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నది. పదోన్నతుల వల్ల ఉన్నత పాఠశాలల్లోని ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఇక బదలీల్లో మెజారిటీ ఉపాధ్యాయులు తాము కోరుకున్న స్థానాలను పొందుతారనేది కూడా నిజమే. అయితే పాఠశాల మార్పు వల్ల ఉపాధ్యాయుల్లో మానసిక ఉల్లాసం పెరిగి, బోధనాపరమైన ఆసక్తి, నైపుణ్యం మెరుగవుతాయి. అంటే బదలీలు, పదోన్నతుల వల్ల అంతిమంగా విద్యార్థులకు, పాఠశాలలకు సమాజానికి మేలు జరుగుతుందనేది కాదనలేని వాస్తవం. అలాగే ఏర్పడిన ఖాళీల భర్తీ కోసం ఉపాధ్యాయ నియమకాల ప్రక్రియ చేపట్టడం మూలంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయి. గత ఎనిమిది సంవత్సరాలుగా పదోన్నతులు లేవు. ఐదు సంవత్సరాలుగా బదలీలు లేవు. తెలంగాణరాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2015లో పదోన్నతులు, 2018లో బదలీలు నిర్వహించారు. కొన్నేళ్లుగా ఉపాధ్యాయ సంఘాలు అనేక పోరాటాలు, ప్రాతినిధ్యాలు చేసిన ఫలితంగా ప్రభుత్వం ఎట్టకేలకు స్పందించి బదలీలు, పదోన్నతులకు అంగీకరించింది. జీవో ద్వారా మార్గదర్శకాలను విడుదల చేసింది. ఫిబ్రవరి ఒకటినుండి షెడ్యూల్‌ను ప్రారంభించింది. జీవో 9 ద్వారా 317 కేటాయింపుల్లో వివిధ జిల్లాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయుల మినిమం సర్వీసుతో సంబంధం లేకుండా పాత సర్వీసులను పరిగణనలోకి తీసుకొని బదలీల్లో అవకాశం కల్పించింది. అయితే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పు ఫలితంగా 317 ఉపాధ్యాయుల ప్రయోజనార్థం వచ్చిన జీవో 9తో మిగిలిన బాధిత ఉపాధ్యాయుల్లో ఆశలు చిగురించాయి. కోర్టు సహకారంతో తమ డిమాండ్లు నెరవేర్చుకునే అవకాశాల కోసం దారులు వెతికేవారు పెరిగిపోయారు. ఎట్టకేలకు ఆగస్టు30న బదలీల ప్రక్రియకు మార్గం సుగమం చేస్తూ ఉన్నత న్యాయస్థానం ఇచ్చినతీర్పుతో ఉపాధ్యాయుల్లో మళ్లీ ఆశలు మొలకెత్తాయి. బదలీలు, పదోన్నతులను వ్యక్తుల ప్రయోజనాల దృష్ట్యా కాకుండా వ్యవస్థ కోణంలో చూడాలి. విద్యార్థుల భవిష్యత్తుకు ఇది బాటగా పరిగణించాలి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనగా భావించాలి. ప్రభుత్వ పాఠశాలల మనుగడ కోసం తీసుకుంటున్న చర్యలుగా నమ్మాలి. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బెలూచిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి, 56 మంది మృతి



**ఇస్లామాబాద్, సెప్టెంబరు 29:** పాకిస్తాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో శక్తిమంతవైన బాంబుపేలుడు సంభవించింది. ఓ మసీదు ప్రాంగణంలో జరిగిన ఈ ఘటనలో ఆత్మాహుతి దాడిగా తెలుస్తోంది. మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకుని మస్తుంగ్ జిల్లాలోని ఓ మసీదు వద్ద శుక్రవారం మధ్యాహ్నం ర్యాలీ నిర్వహించారు. ఇందులో పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఆ సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 56 మంది మృతిచెందగా మరో 50 మంది పైగా గాయపడినట్లు పాక్ మీడియా వెల్లడించింది. క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ర్యాలీ పర్యవేక్షణ విధుల్లో ఉన్న డిఎస్పీ నవాజ్ గాష్కోరి కూడా ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. డిఎస్పీ కారు వద్దే పేలుడు సంభవించినట్లు తెలిపారు. ఆత్మాహుతి దాడిగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. ఓ సూసైడ్ బాంబర్ డిఎస్పీ కారు పక్కనే నిలబడి తను తాను పేల్చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనాస్థలంలో ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మిలాదున్నబీ సందర్భంగా నిర్వహించిన దాడిలో ఈదుర్ఘటన చోటుచేసుకుంది. మరో 130 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిలోకూడా పలువురిపరిస్థితి మరింత విషమంగా ఉంది. పండగ వేళ మసీదువద్దజరిగిన భారీ బాంబు పేలుడుతో భారీగా ప్రాణ నష్టం చెలరేగినట్లు పాకిస్థాన్ మీడియా ప్రకటించింది. చనిపోయినవారిలో ఒక పాకిస్థాన్ పోలీస్ అధికారి కూడా ఉన్నట్లు తేలింది. బెలూచిస్థాన్‌ప్రావిన్స్‌లోని మస్తుంగ్ జిల్లాలోని మసీదువద్ద మధ్యాహ్నం భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున జనం హాజరుకావడంతో శక్తివంతమైన బాంబు పేలిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇది ఆత్మాహుతి దాడి అని పోలీసులు అధికారులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. విధినిర్వహణలో ఉన్న డిఎస్పీ నవాజ్ గాష్కోరీ కూడా బాంబు పేలుడులో దుర్మరణం పాలయ్యారు.

డీఎస్పీ ఉన్న కారువద్దనే ఆ బాంబు పేలుడు జరిగింది. ఒక సూసైడ్ బాంబర్ డీఎస్పీ కారు పక్కనే నిలబడి తనను తాను పేల్చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన ఎలా జరిగింది అనేది మాత్రం ఇంకా వెల్లడికాలేదు. ఈ దాడికి మేమే కారణం అంటూ మరే ఇతర ఉగ్రవాద సంస్థకూడా ప్రకటించుకోలేదు.

# 'కావేరీ' పోరుతో స్తంభించిన కర్ణాటక

## 44 విమానాలు రద్దు, స్కూళ్లు బంద్



బెంగళూరు, సెప్టెంబరు 29: కర్ణాటక ప్రభుత్వం పొరుగున ఉన్న తమిళనాడుకు కావేరీ నీటిని విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ కన్నడ, రైతు సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్ శుక్రవారం ఉద్ధృతంగా కొనసాగింది. బంద్‌కు మద్దతుగా హోటళ్లు, విద్యా, వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. ట్యాక్సీలు, ఆటోలు కూడా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. యాప్ ఆధారిత ట్యాక్స్ సేవలు కూడా పనిచేయలేదు. దీంతో కర్ణాటక స్తంభించింది. అటు బంద్ ప్రభావం విమాన రాకపోకలపైనా పడింది. బెంగళూరు విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం 44 విమాన సర్వీసులు రద్దయ్యాయి. బంద్ నేపథ్యంలో చాలా మంది ప్రయాణికులు తమ టికెట్లను క్యాన్సిల్ చేసుకోవడంతో ఈ విమాన సర్వీసులను రద్దుచేసినట్లు తెలుస్తోంది. కర్ణాటక రక్షణ వేదికె, జయ కర్ణాటక సంఘం, ఇతర కన్నడ సంఘాలు, రైతు సంఘం, హసిరుసేన, చెరకు సాగుదారుల సంఘం, ట్యాక్సీ-ఆటోరిక్షా సంఘాలు, కర్ణాటక చలనచిత్ర వాణిజ్య మండలి, సినిమా కళాకారుల సంఘం తదితర 100కుపైగా సంస్థలు ఈ బంద్‌కు మద్దతునిచ్చాయి. శుక్రవారం ఉదయం ఆరు నుంచే బంద్ మొదలైంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు చోట్ల ఆందోళన కారులు నిరసన చేపట్టారు. మైసూరులో బస్టాండ్ ఎదుట రైతు సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. దీంతో బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చిక్కమంగళూరులో కొందరు ఆందోళనకారులు పెట్రోల్ బంక్‌లోకి దూసుకొచ్చి బలవంతంగా మూసివేయించే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటి వరకు 50 మందికిపైగా ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బంద్ దృష్ట్యా శుక్రవారం అర్ధరాత్రి వరకు రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ విధించారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పలు చోట్ల సిఆర్‌పిఎఫ్ బలగాలను మోహరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, కెఆర్ఎస్ ఆనకట్ట, పర్యాటక, చారిత్రక కట్టడాల వద్ద ప్రభుత్వం భద్రతను పెంచింది. అటు తమిళనాడు సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. తమిళనాడు వెళ్లే వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. గురువారం రాత్రి 10 గంటల తర్వాత తమిళనాడుకు వెళ్లే కెఎస్ఆర్టీసీ బస్సులను ముందు జాగ్రత్త చర్యలు శుక్రవారం అర్ధరాత్రి వరకు నిలిపివేశారు. మరోవైపు కన్నడ సంఘాలకు వ్యతిరేకంగా తమిళనాడులోనూ కొన్ని చోట్ల ఆందోళనలు కొనసాగాయి.

# ట్రూడో అనుకున్నదొకటి..అయ్యిందొకటి: నిజ్జర్ ఊసెత్తని అమెరికా!

**ఒట్టావా, సెప్టెంబరు 29:** నిజ్జర్ హత్య విషయంలో ఓ పక్క అమెరికా మద్దతు మాకే అని కెనడా చెబుతున్నా, ఆ విషయంపై బహిరంగంగా మాట్లాడేందుకు వాషింగ్టన్ ఇష్టపడడం లేదు. తాజాగా భారత విదేశాంగ మంత్రి జైశంకర్, అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్‌తో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాల్లో కీలక అంశాలపై చర్చించారు. కెనడాతో దౌత్యవివాదం తలెత్తిన తర్వాత ఇరు దేశాల మధ్య జరిగిన ఉన్నతస్థాయి సమావేశం ఇదే కావడంతో ప్రాధాన్యం సంతరించుకొంది. ఈ భేటీపై జైశంకర్ ట్వీట్ చేశారు.' నా మిత్రుడు, అమెరికా విదేశాంగశాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్‌తో భేటీ కావడం సంతోషంగా ఉంది.



విస్తృత స్థాయి అంశాలు, అంతర్జాతీయ విదేశాంగ శాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్‌తో భేటీ కావడం సంతోషంగా ఉంది. విస్తృతస్థాయి అంశాలు, అంతర్జాతీయ పరిణామాలపై చర్చించాం. త్వరలో జరగబోయే 2ప్లస్2 భేటీకి సంబంధించిన అంశాలపై చర్చించాం' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. అమెరికా విదేశాంగ శాఖ ప్రధాన కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. మరోవైపు ఈ సమావేశంపై అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ మాట్లాడుతూ' జి20 భారత్ నేతృత్వంలో లభించిన ఫలితాలు, ఇండియా-మిడిల్‌ఈస్ట్-యూరప్ కారిడార్, అత్యున్నత శ్రేణి మౌలిక వసతులపై పెట్టుబడులు వంటి అంశాలను మాట్లాడుకొన్నారు. భవిష్యత్తులో జరగబోయే 2ప్లస్2 భేటీఅ కోసం ఇరు దేశాల మధ్య ముఖ్యంగా రక్షణ, స్పేస్, క్లీన్ ఎనర్జీ రంగాల్లో సమన్వయం కొనసాగడం అవసరమని బలంగా విశ్వసిస్తున్నారు' అని వెల్లడించారు. ఇరు దేశాల మంత్రుల భేటీ అనంతరం ఈ ప్రకటన వెలువడింది. 2ప్లస్2 భేటీ తేదీలను మాత్రం వెల్లడించలేదు. సాధారణంగా యేటా ఈ సమావేశం నవంబరు తొలి అర్ధ భాగంలో జరుగుతుంది. ఈ సమావేశాల్లో ఇరు దేశాల విదేశాంగ, రక్షణ శాఖ మంత్రులు పాల్గొంటారు. భారత్-అమెరికా విదేశాంగ మంత్రులు, నిజ్జర్ వ్యవహారంపై గుంభనంగా వ్యవహరించారు. ఈ విషయం చర్చకు వచ్చిందా, రాలేదా అనే విషయం కూడా వెల్లడించలేదు. దీనిపై అడిగిన ప్రశ్నలకు జవాబు ఇచ్చేందుకు అమెరికా మంత్రి ఆంటోనీ బ్లింకెన్ నిరాకరించారు.' నా మిత్రుడు, సహచరుడు జైశంకర్‌ను విదేశాంగ శాఖ ప్రధాన కార్యాలయానికి ఆహ్వానించడం సంతోషంగా ఉంది. జీ20, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వంటి చాలా అంశాలపై చర్చలు జరిగాయి' అని వెల్లడించారు. స్టేట్ డిపార్ట్‌మెంట్ ట్రీటీ రూమ్‌లో జరిదిన ఫోటో సెషన్‌లో ఇరు దేశాల మంత్రులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ జీ20 సదస్సుకు సహకరించినందుకు అమెరికాకు ధన్యవాదాలు తెలిపారు. నిజ్జర్ హత్యపై అమెరికన్లు తమతోనే ఉన్నారని కెనడా ప్రధాని ట్రూడోప్రకటించారు. కానీ ఈ భేటీపై ప్రకటన సమయంలో ఆ ప్రస్తావనే లేకపోవడం విశేషం. అంతకుముందు జైశంకర్ అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాక్ సలీవాన్‌తో శ్వేత సౌధంలో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల బంధాన్ని ముందుకు తీసుకెళ్లడంపై చర్చించినట్లు జైశంకర్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

## 28వ విడత ఎన్నికల బాండ్ల జారీ - అక్టోబరు 4నుంచి 13వరకూ బాండ్ల సేల్




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలకు గడువు సమీపిస్తుండటంతో కేంద్ర ప్రభుత్వం మరోసారి ఎన్నికల బాండ్లను విడుదలచేసేందుకు నిర్ణయించింది. ఇప్పటికి 27సార్లు ఎన్నికల బాండ్లను విడుదలచేసిన కేంద్రం 28వ సారి కూడా విడుదలచేస్తోంది. అక్టోబరు నాల్గవ తేదీనుంచి 13వ తేదీవరకూ ఎన్నికల బాండ్లను విక్రయిస్తోంది. అధీకృత బ్యాంకు భారతీయ స్టేట్‌బ్యాంకు ఈ బాండ్లను జారీచేస్తుంది. మొదటిసారిగా ఈ బాండ్లను 2018 జనవరిలో విడుదలచేసింది. ఎన్నికల విరాళాలను క్రమబద్ధీకరించి ఆ వ్యవస్థనుప్రక్షాళనచేసేక్రమంలోనే అధికారంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల బాండ్ల జారీ ప్రక్రియను చేపట్టింది. ఇప్పటికి ప్రభుత్వం ఎస్‌బి ఐ ద్వారా 26 విడతలుగా ఎన్నికల బాండ్లను జారీచేసింది. ఎంతమొత్తం బాండ్లరూపంలో రాబడులు వచ్చాయన్నది మాత్రం గోప్యంగానే ఉంచారు. ఈ బాండ్ల జారీలో కొనుగోలుచేసిన వ్యక్తులు, సంస్థలపేర్లుమాత్రం గోప్యంగానే ఉంటాయని కేంద్రం భరోసా ఇస్తోంది. సహజంగానే పారిశ్రామికరంగాలనుంచే ఎక్కువగా రాజకీయ పార్టీలకు విరాళాలరూపంలో అందుతుంటాయి. అందులోనూ అధికారంలో ఉన్న పార్టీకయితే మరింతగా విరాళాలు అందుతాయి. వీటిని హేతుబద్ధీకరించి పారదర్శకతను పెంచేందుకుగాను నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల బాండ్లతను జారీచేస్తోంది.

## మేనకా గాంధీపై ఇస్కాన్ రూ.100 కోట్ల పరువు నష్టం దావా!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** తమపై బిజెపి ఎంపి మేనకా గాంధీ చేసిన ఆరోపణలను ఇస్కాన్ తీవ్రంగా పరిగణించింది. ఆమెపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేసింది. గోశాలల్లోని గోవులను ఇస్కాన్ కబేళాలకు అమ్ముకుంటోందని మేనకాగాంధీ ఆరోపించారు. ఈ ఆరోపణలను ఇస్కాన్ ఖండించింది. ఆమె వ్యాఖ్యలు భక్తులను తీవ్రంగా గాయపరిచాయి. ఈ నేపథ్యంలో రూ.100 కోట్ల పరువునష్టం నోటీసులు పంపించింది. కోల్‌కతాలోని ఇస్కాన్ ఉపాధ్యక్షుడు రాధారమణ్ దాస్ మాట్లాడుతూ మేనకాగాంధీ వ్యాఖ్యలు దురదృష్టకరమని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్కాన్ భక్తులను ఆమె వ్యాఖ్యలు బాధించాయని, ఆమెకు వంద కోట్ల పరువు నష్టం నోటీసులు పంపించామన్నారు. ఆమె చేసిన నిరాధార ఆరోపణలపై తాము అన్ని విధాలుగా న్యాయపరంగా పోరాడుతామన్నారు. ఇస్కాన్‌పై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె ఎలాంటి ఆధారాలు లేకుండా ఇంత పెద్ద సంస్థపై ఎలా ఆరోపణలు చేశారని ప్రశ్నించారు. కబేళాలకు గోవుల్ని అమ్ముకుంటున్నారని, ఇది దేశంలో జరుగుతున్న అతిపెద్ద మోసమని మేనకాగాంధీ ఆరోపించారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందుతున్న ఇస్కాన్ తమ గోశాలల్లో ఉన్న గోవుల్ని అమ్ముకుంటున్నారని చెప్పిన వీడియో ఒకటి వైరల్‌గా మారింది. ఇటీవల ఎపిలోని అనంతపురంలో ఉన్న గోశాలను సందర్శించినట్లు ఆమె చెప్పారు. అక్కడ పాలిచ్చే ఆవు ఒక్కటి కూడా లేదని, దూడలు కూడా లేవని, మొత్తం డెయిరీలో ఒక్కటి కూడా పాలిచ్చే ఆవు లేదని, అంటే అక్కడ ఉన్న ఆవుల్ని అమ్ముకున్నారని తెలుస్తోందని ఆమె ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను ఇస్కాన్ ఖండించింది. ఆమె చేసిన ఆరోపణలు నిరాధారమని పేర్కొంది. గోవులు, ఆవుల సంరక్షణకు అధిక ప్రాధాన్యతిస్తామని ఇస్కాన్ జాతీయ ప్రతినిధి యుధిష్టర్ గోవింద దాస్ తెలిపారు. భారత్‌లోనే కాకుండా యావత్ ప్రపంచంలో గాము గోవుల్ని పోషిస్తున్నట్లు తెలిపింది. గోవులకు జీవితాలను ప్రసాదిస్తున్నామని, వాటికి కబేళాలకు అమ్మడంలేదని ఇస్కాన్ స్పష్టంచేసింది.

# రెండువేల నోట్ల మార్పిడి గడువు పెంపు?

## నేటితో ముగుస్తున్న కరెన్సీ మార్పిడి గడువు

**ముంబయి, సెప్టెంబరు 29:** రెండువేల రూపాయల కరెన్సీ నోట్లను మార్పిడిచేసుకోడానికి ఈనెల 30వ తేదీ చివరి తేదీగా ఉన్న గడువును రిజర్వుబ్యాంకు పొడిగించాలన్న విజ్ఞప్తులు అందుతున్నాయి. అయితే చెలామణిలో ఉన్న రెండువేల రూపాయల నోట్లలో ఇప్పటివరకూ 93శాతం మార్పిడిచేసుకోవడం లేదా బ్యాంకుల్లో డిపాజిట్‌చేయడం వంటివిజరిగాయని చెపుతున్నారు. మొత్తంగాచూస్తే 3.32 లక్షల కోట్లవరకూ నోట్లు చెలామణిలో ఉన్నవాటిని మార్పిడిచేసున్నట్లు ఈనెల ఒకటవ తేదీ రిజర్వుబ్యాంకుప్రకటించింది. అయితే మరింతగా ఒత్తిడి పెరుగుతున్నందున అక్టోబరు నెలాఖరువరకూ ఈ గడువును పెంచాలని ఆర్బీఐ యోచిస్తున్నట్లు తేలింది. ప్రాథమికంగా ఆర్బీఐ సెప్టెంబరు 30వ తేదీని చివరి తేదీగా నిర్ణయించింది. ఆలోపే రెండువేల రూపాయల కరెన్సీనోట్లను మార్పిడి'చేసుకోవాలని సూచించింది. మొత్తంగా ఈనెల ఒకటవ తేదీనాటికి 93శాతం కరెన్సీనోట్లు తిరిగి బ్యాంకులకు చేరాయని ఆర్బీఐ ప్రకటించింది. ఆగస్టు 31వ తేదీ నాటికి 0.24 లక్షలకోట్ల నోట్లు ఇప్పటికీ చెలామణిలో ఉన్నాయని, బ్యాంకునోట్లు 3.14 లక్షల కోట్లుగా ఉంటే 88శాతం చెలామణిలో ఉన్నాయని ఈనోట్లు జులై బ్యాంకులకు 31నాటికే చేరినట్లు వెల్లడించింది. గడచిన మే 19వ తేదీ రిజర్వుబ్యాంకు రెండువేల రూపాయల నోట్లను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లుప్రకటించింది. కరెన్సీ నోట్ల ప్రక్షాళనలోభాగంగా ఈప్రక్రియ చేపడుతున్నట్లు వెల్లడి అయింది. క్లీన్‌నోట్ పాలసీ కింద ఆర్బీఐ రెండువేల నోట్లను తప్పించి చిన్న డినామినేషన్‌నోట్లను మాత్రమే చెలామణిలో కొనసాగించింది. నూరుశాతం లక్ష్యాల సాధన దిశగా ఉన్నట్లు ఒక బ్యాంకరు తెలిపారు. కొందరు విదేశాల్లో ఉన్నారని, మరికొందరు అస్వస్థతకు గురికావడం ఇతరత్రా కారణాలవల్ల



మార్పిడిచేసుకోలేనందున గడువును కూడా పెంచుతున్నట్లు బ్యాంకర్లు చెపుతున్నారు. విదేశీయులకోసం ఆర్బీఐ ఈ ప్రత్యేకగడువు పెంచే అవకాశం ఉందని ఆర్బీఐ మాజీ డిప్యూటి గవర్నర్ ఆర్‌గాంధీ అన్నారు. అయితే బ్యాంకులవద్ద మాత్రం ఈ నోట్ల మార్పిడికి ఎలాంటి రద్దీ కనిపించడంలేదు. రోజువారి నోట్లమార్పిడి, డిపాజిట్‌చేయడం వంటివి అత్యంత తక్కువగా ఉన్నాయి. సెప్టెంబరు చివరికల్లా కొంతపెరగవచ్చని అయితే ఈ గడువును పెంచాల్సిన అవసరం ఉందని కొందరు బ్యాంకర్లు చెపుతున్నారు. రెండువేల నోట్లకు బదులుగా మార్పిడి చేసుకునేవారికి చిన్న డినామినేషన్ నోట్లు అందుబాటులో ఉన్నాయని, ఆర్బీఐ ప్రకటించింది. ఆర్బీఐ ఇందుకోసం ఐసిఆర్ఆర్ వ్యవస్థనుప్రవేశపెట్టి బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు లభ్యతను పెంచింది. కేవలం ఈ రెండువేల నోట్ల మార్పిడికోసమే ఐసిఆర్ఆర్‌ను మరింత విస్తృతంచేసినట్లు తేలింది.

# వ్యక్తి పొట్టలో 100 రకాల వస్తువులు

**చండీగఢ్, సెప్టెంబరు 29:** రెండేళ్లుగా కడుపు నొప్పితో బాధపడుతోన్న ఓ వ్యక్తి తాజాగా ఆసుపత్రికి వెళ్లాడు. వైద్య పరీక్షల్లో భాగంగా వైద్యులు స్కానింగ్ చేశారు. స్కానింగ్ చేస్తున్న సమయంలో సదరు వ్యక్తి కడుపులో ఉన్న వాటిని చూసి డాక్టర్లు షాక్ అయ్యారు. అనంతరం ఆపరేషన్ చేసి కడుపులో ఉన్న ఇయర్‌ఫోన్స్, తాళం, తాళం చెవి, బోల్టులు, నట్లు, వాచర్లు, తదితర వస్తువులను



వైద్యులు శస్త్ర చికిత్స చేసిన తొలగించారు. వివరాల్లోకి వెళితే, పంజాబ్‌లోని మోగా జిల్లా మోగాకు చెందిన 40 యేళ్ల వ్యక్తి కొన్నేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. మానసిక స్థితి సరిగ్గా లేని ఆ వ్యక్తి గత రెండేళ్లుగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో రెండు రోజులుగా కడుపు నొప్పితో పాటు వాంతులు, తీవ్రమైన జ్వరం తోడయింది. దీంతో అతను రాత్రిళ్లు నిద్రలేకుండా ఉండడంతో కుటుంబసభ్యులు మెడిసిటీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్లు పరీక్షించి కొన్ని మందులు ఇచ్చారు. అయినా ఫలితం లేకపోవడంతో స్టమక్ ఎక్స్‌రే, స్కాన్ చేయాలని డాక్టర్లు నిర్ణయించారు. స్కాన్ చేస్తున్న సమయంలో బాధితుడి కడుపులో ఇనుప, ప్లాస్టిక్ వస్తువులు ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. దాంతో వైద్యులు మూడు గంటల పాటు శస్త్ర చికిత్స చేసి ఆ వస్తువులన్నింటినీ తొలగించారు. వ్యక్తి కడుపులో నుంచి తీసిన వస్తువుల్లో ఇయర్ ఫోన్‌లు, వాషర్లు, నట్స్, తాళం చెవి లాకెట్‌లు, బటన్‌లు, రేపర్‌లు, హెయిర్‌క్లిప్‌లు, జిప్పర్ ట్యాగ్, సేఫ్టీపిన్స్, బోల్ట్‌లు, వైర్లు, రాఖీలు, తాళం, మార్బుల్ వంటి దాదాపు వంద వస్తువులు ఉన్నాయి. మానసిక స్థితి సరిగా లేని ఆ వ్యక్తి వాటిని ఎప్పుడు మింగేశాడో తమకు తెలియదని కుటుంబసభ్యులు చెబుతున్నారు. ఇలాంటి కేసును తన వైద్య వృత్తిలో తొలిసారి చూశానని మెడిసిటీ డైరెక్టర్ డాక్టర్ అజ్మీర్ కర్లా తెలిపారు. రెండేళ్ల నుంచి బాధితుడి కడుపులో ఆ వస్తువులు బాధితుడి కడుపులో ఉండడంతో అనారోగ్యానికి గురయ్యాడు. దాదాపు 3 గంటల పాటు ఆపరేషన్ చేసి వస్తువుల్ని తొలగించామని ఆయన అన్నారు. వ్యక్తి కుటుంబసభ్యులు మాట్లాడుతూ, మానసిక స్థితి సరిగా లేని సదరు వ్యక్తి ఎప్పుడు మింగేశాడో తమకు అవగాహన లేదని కుటుంబసభ్యులు చెబుతున్నారు. బాధితుడి కడుపులో అన్ని వస్తువులు ఉండడం తెలిసి తాము కూడా ఆశ్యర్యానికి గురయ్యామని అన్నారు. కడుపు నొప్పి గురించి అప్పుడప్పుడు చెప్పేవాడని, కొద్ది రోజులుగా నొప్పి ఎక్కువై నిద్ర కూడా పోకపోవడంతో డాక్టర్లను సంప్రదించామని తెలిపారు.



# ఆజాద్‌పూర్ మండీలో భారీ అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** ఆసియాలోనే అతిపెద్ద కూరగాయల మార్కెట్‌గా ఉన్న ఢిల్లీలోని ఆజాద్‌పూర్ మండిలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం సాయంత్రం అకస్మాత్తుగా మంటలు చెలరేగి దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. మార్కెట్‌లో ఉన్న ఒకషెడ్డు పూర్తిగా దగ్ధం అవుతుండటం కనిపించింది. మొత్తం 11 అగ్నిమాపక శకటాలు ప్రమాదస్థలానికి వచ్చాయి. అయితే మంటల్లో ప్రాణహాని కానీ, తీవ్ర గాయాలు పాలయినట్లుకానీ సమాచారం వెల్లడికాలేదు. ప్రస్తుతం ఎగిసిపడుతున్న మంటలను ఆర్పివేసేందుకు ఫైర్ సిబ్బంది కృషిచేస్తున్నారు. టమోటాలు విక్రయించే షాపువెనుక పెద్ద ఎత్తున పేరుకునిపోయి ఉన్న చెత్తనుంచి ఈ మంటలు వ్యాపించాయని, అక్కడినుంచే మార్కెట్‌లోని షెడ్డు దగ్ధం అయిందని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. ప్రమాదంలో ఆస్తినష్టం ఎంతమేర ఉంటుందనేది ఎవ్వరికీ అంతుబట్టడంలేదు.

# మహిళా బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్రవేసారు. పార్లమెంటు ఉభయసభల్లో మెజార్టీ సభ్యుల మద్దతుతో ఆమోదం పొందిన ఈ బిల్లు ఇక చట్టరూపంలోకి వస్తున్నంది. కొత్త చట్టం ప్రకారంచూస్తే 33 శాతం మహిళలకు రిజర్వేషన్లులోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో విధిగా కల్పించాల్సి ఉంటుంది. రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ అంతకుముందు ఈ బిల్లును సంతకం చేసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభిప్రాయం, ఆమోదం కోసం పంపించారు. రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభ సుమారు ఏకగ్రీవంగానే ఆమోదించింది. ఇద్దరు మజ్లిస్ సభ్యులు మాత్రమే ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఇక రాజ్యసభలో అయితే ఒక్కరు కూడా ఈ బిల్లును వ్యతిరేకించలేదు. వచ్చే జనాభా గణన, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం ఈ బిల్లు చట్టరూపంలో అమలుకు వస్తుందని కేంద్రం ప్రకటించింది. అంతేకాకుండా నియోజకవర్గాలవారీగా ఈ బిల్లుఆధారంగా మహిళా కోటా ఎంపికపై కసరత్తులుచేస్తారు. ఈ బిల్లుపై ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ రాజకీయాల్లో మహిళల క్రియాశీలపాత్రలేకుండా అభివృద్ధిని సాధించలేమని పేర్కొన్నారు. మహిళల పాత్రలేకుండా సమ్మిళిత సమాజం ఉండదని, ప్రజా స్వామ్య పునరేకీకరణ అసాధ్యమని అన్నారు. దీన్‌దయాల్ ఉపాధ్యాయ విగ్రహాన్ని ఆవిష్కరించిన కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ ఈ బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడం అంటే ప్రజాస్వామ్య విజయమని, పార్టీ సిద్ధాంతాల విజయమని పేర్కొన్నారు.

# భారత్‌లో అఫ్గాన్ ఎంబసీని మూసేస్తున్నారా: కేంద్రానికి మెసేజ్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** భారత్‌లో తమ దౌత్య కార్యకలాపాలను మూసివేస్తున్నట్లు అఫ్గానిస్థాన్ ఎంబసీ పేరుతో కేంద్ర ప్రభుత్వానికి తాజాగా ఓ సందేశం వచ్చింది. రాబోయే రెండు రోజుల్లో తమ కార్యాలయాన్ని మూసివేయాలని నిర్ణయించినట్లు భారత విదేశాంగ శాఖకు ఢిల్లీలోని అఫ్గాన్ ఎంబసీ సమాచారం పంపినట్లు తెలిసింది. దీంతో కేంద్రం ఆ సందేశాన్ని సునిశితంగా



పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి.' ఎంబసీ పేరుతో వచ్చిన ఆ సమాచారం కచ్చితమైనదేనా? అందులో ఉన్న సందేశం వాస్తవమేనా? అన్నదాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. గత కొన్ని నెలలుగా అఫ్గాన్ రాయబారి భారత్‌లో లేరు. ఢిల్లీలోని అఫ్గాన్ దౌత్యవేత్తలు కూడా వరుసగా ఇతర దేశాలకు వెళ్లి అక్కడ ఆశ్రయం పొందుతున్నట్లు తెలుస్తోంది. ఇక ఎంబసీ సిబ్బంది మధ్య అంతర్గత విభేదాలు చోటు చేసుకునక్నట్లు కథనాలు వచ్చాయి' అని సదరు వర్గాలు పేర్కొన్నాయి. భారత్‌లోని అఫ్గాన్ ఎంబసీ హెడ్ అంబాసిడ్ ఫరీద్ మమున్‌జే ప్రస్తుతం లండన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈయనను గత అష్రాఫ్ ఘనీ ప్రభుత్వం నియమించింది. 2021 ఆగస్టులో అఫ్గాన్‌లో తాలిబన్ల ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కూడా ఫరీద్, ఢిల్లీకి రాయబారిగా కొనసాగుతున్నారు. అయితే ఈ యేడాది ఏప్రిల్-మే నెలలో ఎంబసీలో అధికారం కోసం అంతర్గత కుమ్ములాటలు మొదలయ్యాయి. ఢిల్లీలోని అఫ్గాన్ ఎంబసీ హెడ్‌గా ఫరీద్ స్థానంలో ఇంఛార్జ్‌గా ఖాదిర్ షాను తాలిబన్ నియమించిందవి. ఈయన 2020 నుంచి ఎంబసీలో ట్రేడ్ కౌన్సిలర్‌గా ఉన్నారు. తన నియామకాన్ని తెలియచేస్తూ ఈ యేడాది ఏప్రిల్‌లో ఖాదిర్, భారత విదేశాంగ శాఖకు లేఖ రాశారు. దీంతో ఈ వివాదం మొదలైంది. అయితే కొన్ని రోజుల తర్వాత దౌద్య కార్యాలయం దీనిపై ఓ ప్రకటన చేసింది. ఎంబసీ నాయకత్వంలో ఎలాంటి మార్పు జరగలేదని ప్రకటించింది.

## సమ్మతి వయసును 16కు తగ్గించడం శ్రేయస్కరం కాదు

### కేంద్రానికి లాకమిషన్ సిఫారసులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** బాల్యవివాహాలు, పిల్లలపై జరిగే లైంగికనేరాలనుంచి రక్షణగా నిలిచే పోక్సో చట్టం పరిధిలోశృంగారానికి సమ్మతి వయసును 18 నుంచి 16 ఏళ్లకు తగ్గించడం మంచి సాంప్రదాయం కాదని లాకమిషన్ భావిస్తోంది. పోక్సో చట్టంపరిధిలో ఈసమ్మతి వయసును తగ్గించవద్దని కేంద్రానికి లాకమిషన్ సిఫారసు చేసింది. 16 లేదా 18 సంవత్సరాల మధ్య వయసు ఉన్న పిల్లలనుంచి మౌనం ఆమోదం ఉన్న సందర్భాల్లో పరిస్థితిని సరి దిద్దేందుకు చట్టంలో సవరణలు తీసుకు రావాల్సిన అవసరం ఉందని ప్యానెల్ వెల్లడించింది.

ఈ విషయాల్లో మార్గదర్శక న్యాయవం ఇచక్షణ వర్తించవచ్చని సూచించింది. గత ఏడాదిచివరిలోనే భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ పోక్సో చట్టం కింద సమ్మతి వయసుపట్ల పెరుగుతున్న ఆందోళనలను పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న బాలల రక్షణ చట్టాలు, వివిధ తీర్పులను జాగ్రత్తగా సమీక్షించిన తర్వాత మన సమాజాన్ని పీడిస్తున్న పిల్లల దుర్వినియోగం, పిల్లల అక్రమ రవాణా పిల్లల వ్యభిచారం వంటి అనారోగ్యాలను పరిగణనలోనికి తీసుకున్న తర్వాత కమిషన్ పోక్సో చట్టంప్రకారం ఇప్పటికే ఉన్న సమక్మతి వయసుతో టింకరింగ్ చేయ కూడదని లాకమిషన్ సూచించింది.

కర్ణాటక హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగాపనిచేసిన జస్టిస్ రీతూ రాజ్ అవస్థి ఆధ్వర్యంలోని కమిటీ 16 నెఉంచి 18 ఏళ్లమధ్యవసున్నవారికి సంబం ధించిన కేసుల్లో ఇచ్చిన అన్ని అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోనికి తీసుకున్నట్లు తెలిపింది.

# భారత్‌ను శతృదేశంగా పేర్కొన్న పిసిబి చీఫ్

**కరాచి, సెప్టెంబరు 29:** భారత్‌ను ఒకదేశంగా పేర్కొనే క్రమంలో దుష్మన్ అంటూ వ్యాఖ్యానించిన పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డుమేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్‌పర్సన్ ఝకా అష్రఫ్ తీవ్ర విమర్శల పాలయ్యారు. సొంతదేశంలోనే ఆయనకు నెట్టింట ఘాటైన విమర్శలు ఎదురయ్యాయి. ప్రపంచకప్‌కోసం పాకిస్థాన్ జట్టు భారత్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. సుమారు రెండువారాలు ఇక్కడే గడుపుతుంది. ఈ క్రమంలో జకాఅష్రఫ్‌చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అయ్యాయి. తమ ఆటగాళ్లకు మంచి కాంట్రాక్ట్‌ఉ అందించడం ఆనందంగడా ఉందని, గతంలో ఎన్నడూ పాక్



క్రికెట్ చరిత్రలో ఇలా చేయలేదన్నారు. ఆటగాళ్లకు పెద్దమొత్తం కేటాయించామన్నారు. గతంలో పాక్‌క్రికెట్‌చరిత్రలో ఇలా ఎవరూ చేయలేదన్నారు. ఆటగాళ్లు ఎప్పుడైనా ఇతర దేశాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. ఇంకా మాట్లాడుతూ అందులో మన శత్రుదేశం ఉన్నా సరే పాక్ ఆటగాళ్లు నీటికి కట్టుబడి ఉంటారన్నారు. భారత్‌ను శత్రుదేశంగా చెప్పడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తంచేసారు. భారత్‌లోక్రికెట్ ఫ్యాన్స్ పాక్‌క్రికెటర్లకు ఘనస్వాగతం పలికారని, కానీ ఇలాంటి వ్యాఖ్యలుచేయడం మంచిదికాదని అన్నారు. సొంతదేశం పాక్‌లోనే ఇపుడు పీసీబీ చీఫ్ విమర్శలపాలయ్యారు. సీసీబి ఛైర్మన్ చేసిన వ్యాఖ్యలకు సిగ్గుపడాలని, పొరుగుదేశాన్ని శత్రదేశంగా అభివర్ణిఇంచడం సరికాదని ఓ పాకిస్థానీ నెటిజన్ మండిపడ్డారు. మన ఆటగాళ్లకు అక్కడ అద్భుత స్వాగతం లభించిందని, పాక్‌కు అసలైన శత్రువు జకాఅష్రాఫ్ అని అన్నాడు. రాజకీయాల్లో పావుగా మారిపోయాడని ఆతని మాటలు పట్టించుకోవద్దని కొందరునెటిజన్లు అన్నారు. భారత్‌మనకు శతృదేశ ం కాదని మీలాంటివారివల్లనే అందరికీ అలాంటి భావన వచ్చిందన్నారు. బాధ్యతారాహిత్య ప్రకటనలు మానుకోవాలని నెటిజన్లు హితబోధచేసారు. పాక్‌జట్టుకు మనదేశంలో ఘనస్వాగతం లభిస్తే మరోవైపు పీసీబీ చీఫ్ భారత్‌ను శత్రుదేశంగా భావించారని, మనంఏంచేసినా వారికి పట్టదని, పాకిస్థాన్ వైఖరి అజెండా చాలా స్పష్టంగా ఉందని అర్థం అయిందని అన్షుల్ సక్సేనా అనే నెటిజన్ పోస్టులు పెట్టారు.



ఎన్నికల నిర్వహణపై ఎస్‌పిలు, కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో సిఐడి చీఫ్ మహేష్‌భగవత్, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్‌కుమార్ జైన్ తదితరులు

### ఎన్నికల నిర్వహణపై ఎస్‌పిలు, కమిషనర్లతో

## డిజిపి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, సెప్టెంబరు 29: ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలు, కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర పర్యటన నేపథ్యంలో పోలీసు శాఖ సన్న ద్ధతపై డిజిపి అంజనీ కుమార్ శుక్రవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌పిలు, పోలీసు కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహ ణకు తీసుకోవాల్సిన చర్యలు, శాంతి భద్రతల పర్యవేక్షణ, గొడవలు లేకుండా చూడడం, ఎన్నికలకు సంబంధించి గతంలో గొడవలకు పాల్పడవారిపై నిఘా వంటి అం శాలపై డిజిపి అంజనీ కుమార్ ఎస్‌పిలు, పోలీసు కమిషనర్లకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల వేళ ఎక్కడా నిర్లిప్తంగా వుండరాదని ఈ సందర్భంగా ఆయన అధికారుల ను ఆదేశించారు. ఈ సమావేశంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ జైన్, టిఎస్ఎస్‌పి చీఫ్ స్వాతి లక్రా, పి అండ్ ఎల్ ఐజి రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి సాధ్వీ నిరంజన్‌జ్యోతి

## సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

### కేంద్రమంత్రి సాధ్వీ నిరంజన్‌జ్యోతి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి అభిప్రాయపడ్డారు. భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంత్‌రావు, సెంట్రల్ కమిటీ సభ్యుడు ఆలే భాస్కర్ రాజ్, ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ ఎ.వినయకుమార్, సభ్యులు మద్దూరి శివాజీలతో కలిసి శుక్రవారం వినాయసాగర్ తీరాన్ని పరిశీలించారు. స్వాగత వేదిక వద్ద ఉండి నిమజ్జ నోత్సవానికి తరలివచ్చిన వారికి అభివాదం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు బుర్ర రాజ్‌కుమార్, సంజీవ్, సాయి, సాయికుమార్, శివ,ప్రశాంత్, సంపత్‌యాదవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌పిఎస్సీని ప్రగతిభవన్ సర్వీస్ కమిషన్‌గా మార్చారు!

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కాస్త, దొరలు ప్రగతి భవన్ సర్వీస్ కమిషన్‌గా మార్చారంటూ వైఎస్సార్ తెలంగాణ వైఎస్సార్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటు న్నారన్నారు. టిఎస్‌పిఎస్‌సి ఆటలాడుతుందనేది నిన్న కమిషన్ ఇచ్చిన వివరణే ఒక నిదర్శనం అన్నారు. గ్రూప్-1 పరీక్షలు ఎంత మంది రాశారో ముందొక లెక్కట, ఓఎంఆర్ షీట్స్ లెక్కిస్తే మరో లెక్కట, ఇది చాలా కామన్ ఆట, అర్హత లేనోళ్లకుగా, దొర అడుగులకు మడుగులు ఒత్తేటోళ్లకు పదవులు కట్టబెడితే కామన్ కాక మరేమిటి అన్నారు. ఇప్పటి వరకు ఏ సర్కారు పరీక్షలే పెట్టనట్లు, ఎవరూ ఉద్యోగాలే ఇవ్వనట్లు కమిషన్ కాకమ్మ కథలు చెబుతున్న దన్నారు. ప్రశ్నాపత్రాలకే అంగట్లో సరుకుల్లా అమ్ముకున్నోళ్లకు ఓఎంఆర్ షీట్లు తారుమారు చేయడం ఒక లెక్కనా అంటూ ప్రశ్నించారు. నిజంగా బోర్డు పారదర్శకత పాటిస్తే పేపర్లు బయటకు ఎందుకు వచ్చినట్లు? ఓసారి పరీక్ష రద్దైన తరువాత మరోసారి ఎందుకు జాగ్రత్తలు తీసుకోనట్లు? బయోమెట్రిక్ విధానం అమలు చేస్తే కమిషన్‌కి వచ్చిన నష్టం ఏమిటన్నారు. టిఎస్‌పిఎస్‌సి పారదర్శకత ఏంటో అర్థమైందన్నారు. రెండుసార్లు పరీక్షలు రాసిన ఫలితం లేకపాయెనే అని, కన్నీళ్లు పెట్టుకుంటున్న 2.3లక్షల నిరుద్యోగుల గోస ఈ సర్కారుకు తగలకపోదన్నారు.




## ఎల్ఐసిలో ముగిసిన హిందీ భాష పక్షోత్సవం

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ అధికారిక భాషా విభాగం సూచనల మేరకు హైదరాబాద్ ఎల్ఐసీ రీజనల్ కార్యాలయంలో హిందీ పక్షం నిర్వహించారు. ఈ నెల 14వ తేదీ నుండి 29వ తేదీ వరకూ ఈ కార్యక్రమాన్ని జరిపారు. హిందీ దివస్ సందర్భంగా హిందీ పక్షాన్ని 15 రోజుల క్రితం ప్రారంభించారు. ఎల్ఐసీ ఉద్యోగులందరూ అధికారిక భాష ప్రతిజ్ఞ తీసుకున్నారు. ఈ పక్షం రోజులు వివిధ చోట్ల బ్యానర్లు, హిందీ నినాదాలు, డిజిటల్ బ్యానర్లను ఏర్పాటు చేశారు. అలాగే హిందీ వ్యాస రచన, సృజనాత్మక హిందీ రైటింగ్, డిక్టేషన్, అనువాదాలు, అనీతాక్షరి, హిందీ ప్రశ్న వేదిక పోటీలు నిర్వహించారు. హిందీ పక్షం ముగింపు కార్యాక్రమంలో రీజినల్ మేనేజర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ వేకెన్సీ సీట్స్ డ్రైవ్ ఫేజ్‌లో 6,843 మందికి సీట్ల కేటాయింపు

### ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2023 వెకెన్సీ సీట్స్ డ్రైవ్ ఫేజ్‌లో 6,843 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 30 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. దోస్త్ వెకెన్సీ సీట్స్ డ్రైవ్ ఫేజ్ సీట్ల కేటాయింపును శుక్రవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. వెకెన్సీ సీట్స్ డ్రైవ్ ఫేజ్‌లో 7040 మంది ఆప్షన్లు ఇవ్వగా.. వారిలో 6843 మందికి సీట్ల కేటాయింపు చేశారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 197 మందికి సీట్ల కేటాయింపు చేయలేదు. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 6061 మందికి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 782 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు వారు తెలిపారు. సీట్ల కేటాయింపులో సీటు పొందిన వారు ఫీజు చెల్లించి ఈ నెల 30 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. సీటు పొందిన వారు 30 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

### అసెంబ్లీ టిక్కెట్ల వ్యవహారంలో టిపిసిసి చీఫ్‌పైనే ఆరోపణలు..

# రేవంత్‌రెడ్డిని సస్పెండ్ చేయాలి

### ● ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీకి బహిష్కృత నాయకుడు కొత్త మనోహర్‌రెడ్డి వినతి



మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్న మహేశ్వరం నియోజకవర్గ బహిష్కృత నేత కొత్త మనోహర్‌రెడ్డి

**హైదరాబాద్ (సరూర్‌నగర్), సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కృతుడైన మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ టిక్కెట్‌ను ఆశిస్తున్న ఆశా వహుల్లో ఒకరైన ముఖ్యనేత కొత్త మనోహర్‌రెడ్డి టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. టిక్కెట్ల విషయంలో రేవంత్‌రెడ్డిపైనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని మనోహర్‌రెడ్డి ఎఐసిసి అధ్యక్షుడు మల్లి కార్జునఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీలను కోరారు. మచ్చలేకుండా రెండు దశాబ్దా లకుపైగా రాజకీయాల్లో ఉంటూ సేవాకార్యక్రమాలు నిర్వహించిన తనను అప్రతిష్ట పాలుచేస్తూ ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఏకపక్షంగా పార్టీ నుండి బహిష్కరించారని అన్నారు. రేవంత్‌రెడ్డి ఎక్కడ పోటీచేసినా తాను అక్కడి నుండి ఇండిపెండెంట్‌గానైనా పోటీ చేసి ఓడిస్తానని ఆయన శపథం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మంద మల్లమ్మ చౌరస్తా సమీపంలో సాయిరాంనగర్‌లోనున్న తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రేవంత్‌రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మహేశ్వరం కాంగ్రెస్ టిక్కెట్ ఆశిస్తున్న వారిలో ఒకరు తమకే అభ్యర్థిత్వం ఖరారైందనీ ప్రచారం చేసుకుంటున్న తరుణంలో ఖండించడానికి ఇటీవల రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడితే తన వ్యాఖ్యలను వక్రీకరించి రేవంత్‌రెడ్డి మహేశ్వరం టిక్కెట్ విషయంలో రూ.పది కోట్లు, ఐదు ఎకరాల భూమి తీసుకున్నారని తన పేరుతో దుష్ప్రచారం చేశారని ఆయన అన్నారు. అయితే ఏ మాత్రం విచారణ చేయకుండా రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా తనను డిసిసి అధ్యక్షుడిచే పార్టీ నుండి బహిష్కరించారని ఆయన వెల్లడించారు. 2014లోనే మహేశ్వరం నుండి పోటీ చేసిన తాను తిరిగి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని వస్తే తనను ఆకారణంగా బహిష్కరిం చడంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. మహేశ్వరం కాంగ్రెస్ టిక్కెట్ విషయంలో రేవంత్ రెడ్డికి రూ.10 కోట్లు, 5 ఎకరాల భూమి ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్న చిగిరింత నర్సింహారెడ్డిని, టిక్కెట్ల విషయంలో ఆరోపణలు వస్తున్న రేవంత రెడ్డిని తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఆయన అధిష్టానవర్గాన్ని కోరారు. ఇటీవల బిజెపి ఎమ్మెల్యే రాజేందర్ మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా రేవంత్‌రెడ్డి రూ.25 కోట్లు తీసుకున్నారని ఆరోపిం చినప్పుడు రేవంత్‌రెడ్డి స్వయంగా చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయానికి వచ్చిన సంగతిని మనోహర్‌రెడ్డి గుర్తు చేస్తూ మహేశ్వరం నియోజకవర్గం విషయంలో రూ.10 కోట్లు, 5 ఎకరాల భూమి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో భాగ్యలక్ష్మి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని మనోహర్‌రెడ్డి సవాల్ చేశారు. రాలేని పక్షంలో రేవంత్‌రెడ్డి నిజంగానే తీసుకున్నట్లు భావించాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఎక్కడపోటీ చేసినా అక్కడ తాను నిలబడి ఆయనను ఓడిం చేందుకు ప్రయత్నిస్తానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఒకటి రెండు రోజుల్లో మహేశ్వరం నియోజవర్గంలోని తన వర్గీయులు, అనుచరులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు.

## దురాజ్‌పల్లిలో ప్రారంభానికి సిద్ధమైన బ్రాహ్మణ సదనం

### అక్టోబర్ 1న ప్రారంభించనున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

### బ్రాహ్మణుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తోన్న సిఎం

**హైదరాబాద్, ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్ పల్లిలో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సదనం భవనం ప్రారంభానికి సిద్ధమైంది. రూ.2.50 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ భవనాన్ని అక్టోబర్ 1న మంత్రి జగదీశ్ రెడ్డి ప్రారంభించనుండగా, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొననున్నారు. సూర్యాపేట వాసి డా.ఎ.రామయ్య విరాళంగా ఇచ్చిన ఎకరా భూమిలో రెండతస్తుల భవన నిర్మాణాన్ని చేపట్టారు. 2017 ఆగస్టు 19న విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి దీనికి శంఖుస్థాపన చేశారు. సాంస్కృతిక, సామాజిక వైదిక పరమైన కార్యక్రమాలతో పాటు బ్రాహ్మణ సమాజహిత కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని వసతులతో కూడిన భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారు. ఇప్పటికే రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపనపల్లి గ్రామంలో రూ.12 కోట్లతో నిర్మించిన రాష్ట్రస్థాయి విప్రహిత బ్రాహ్మణ సదనంను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. సిద్దిపేట, చేర్యాలలోనూ ఇప్పటికే బ్రాహ్మణ సదన్ పథకం కింద నిర్మాణాలు పూర్తయ్యాయి. అదే విధంగా నూతనంగా ఖమ్మం పట్టణంలో రూ.75 లక్షలు, మధిరలో రూ.73 లక్షలు కేటాయించగా చేపట్టిన బ్రాహ్మణ సదనాల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయి.

బ్రాహ్మణుల సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ ఏర్పాటు రాష్ట్రంలో బ్రాహ్మణుల సర్వతోముఖాభివృద్ధికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా.కెవి రమణాచారి అధ్యక్షతన 18 మంది సభ్యులతో తెలంగాణ బ్రాహ్మణ పరిషత్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పరిషత్తు ద్వారా బ్రాహ్మణుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నది. వివేకానంద విదేశీ విద్యా పథకం, శ్రీరామానుజ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం, వేద పాఠశాలలకు ఆర్థిక సాయం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, తెలంగాణ బ్రాహ్మణ నిరుద్యోగ యువతకు పోటీ



ప్రారంభానికి సిద్ధమైన విప్రహిత బ్రాహ్మణ సదనం భవనం

పరీక్షలకు ఆర్థిక సాయం, విప్రహిత బ్రాహ్మణ సదనముల నిర్మాణం, సంప్రదాయ పాఠశాలలకు ఆర్థిక సహాయ పథకం, అక్షయ నిధి తదితర పథకాలతో బ్రాహ్మణుల సమగ్ర అభివద్ధికి పరిషత్ పాటుపడుతోంది. ఇప్పటి వరకు దాదాపు రూ.261 కోట్లను ఈ పథకాల కింద ప్రభుత్వం వెచ్చించింది. విప్రహిత బ్రాహ్మణ సదన భవన నిర్మాణానికి అయ్యే ఖర్చులో గరిష్టంగా 75 శాతం పరిషత్ భరిస్తుంది.అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కులాలకు సమంగా ప్రాముఖ్యత ఇస్తూ సంక్షేమ పథకాలు చేపడుతూ ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తూ సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది తెలంగాణ ప్రభుత్వం.



శుక్రవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

### ప్రధాని పర్యటనకు అన్ని శాఖలు సమన్వయంతో

## విస్తృత ఏర్పాట్లు చేయండి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి అక్టోబరు 3వ తేదిన నిజామాబాద్‌లో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. రామగుండం ఎన్‌టిపిసి 800 మెగావాట్ల ప్రాజెక్టును ప్రధాని ప్రారంభించనున్నారని తెలిపారు. బ్లూబుక్ ప్రకారం తగిన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. అదేవిధంగా అగ్నిమాపక, ఆరోగ్య, విద్యుత్, రోడ్లు భవనాలు తదితర శాఖలు కూడా విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిజామాబాద్, గిరిరాజ్ కళాశాలలో నిర్వహించే బహిరంగ సభకు నిజామాబాద్ కలెక్టర్, సిపి సమన్వయంతో ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిజిపి అంజనీకుమార్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్‌శర్మ, అదనపు డిజి స్వాతి లక్రా, జిఏడి కార్యదర్శి శేషాద్రి, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, అగ్నిమాపక శాఖ డిజి నాగిరెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్, కమిషనర్ అశోక్‌రెడ్డి, పోలీసు, ఎన్‌టిపిసి, బిఎస్ఎన్ఎల్, అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బిసిలకు 34 సీట్లు ఇవ్వండి

### ఢిల్లీలో వేణుగోపాల్‌ను కలిసిన కాంగ్రెస్ బిసి నేతల బృందం

**హైదరాబాద్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త :** సామాజిక సమతుల్యత సర్వేక్షణ ఫలితాలు ఆధారంగా సాధ్యమైనంత ఎక్కువ మంది బిసీలు పోటీ చేయడానికి అవకాశం కల్పిస్తామని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ఆర్గనైజేషన్ ఇంచార్జీ కెసి వేణుగోపాల్ కాంగ్రెస్ బిసి నేతలకు హామి ఇచ్చారు. శుక్రవారం తెలంగాణ కాంగ్రెస్ బిసి నేతల బృందం ఢిల్లీలో కెసి వేణుగోపాల్‌తో సమావేశమైంది. ఈ సందర్భంగా వారికి ఆయన హామీ ఇస్తూ టిక్కెట్లు జారీ కోసం కులసమీకరణలు, రాజకీయ అనుభవం ఇతర పార్టీల నుంచి వలసలు అన్నింటిని సమన్వయం చేస్తూ అందరికి రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. తెలంగాణ నుంచి వెళ్ళిన 40 మంది బిసి నేతలతో ఆయన సమాలోచనలు చేశారు. ఉదయ్ పూర్ డిక్లరేషన్ అనుసరించి పార్లమెంట్‌కు రెండు చొప్పున కనీసం 34 టికెట్లు ఇవ్వాలని వారు కోరారు. కెసి వేణుగోపాల్‌తో జరిగిన సమావేశంలో తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీ, పొన్నాల లక్ష్మయ్య, మహేష్‌కుమార్‌గౌడ్, షబ్బీర్ అలీ, కత్తి వెంకటస్వామి, పొన్నంప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మహేష్‌కుమార్‌గౌడ్, మధుయాష్కీగౌడ్, పొన్నంప్రభాకర్ తో ప్రత్యేకంగా కెసి వెణుగోపాల్ సమావేశమైనారు. అనంతరం మహారాష్ట్ర సదన్‌కు వెళ్ళి ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మానిక్‌రావ్ ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరీని కలిసి బిసిలకు టికెట్లు 34 ఇవ్వాలని వినతి పత్రం ఇచ్చారు. జనాభాలో 56 శాతం వున్నారని వారు అధిష్ఠాన పెద్దలకు బిసి బృందం తెలిపారు.

## కల్లు గీత కార్మికుల హామీలను తక్షణమే అమలుచేయాలి

### నీరా కేఫ్ టెండర్ వేయడాన్ని విరమించుకోవాలి

### రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానాలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, నీరాకేఫ్ బిడ్డింగ్(టెండర్) వేయడాన్ని విరమించు కోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మా నించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పలు తీర్మాణాలను ఆమోదించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంక టేశ్వర్లు, గౌడ కల్లుగీత సంఘాల సమ న్వయకమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్, గౌడ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి వంగ రాములు గౌడ్, గౌడకల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలి వెంకన్నగౌడ్, గౌడ ఐక్యసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్, గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టె విజయకుమార్‌గౌడ్, జైగౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బూర మల్సూర్‌గౌడ్, అఖిల భారత గౌడ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కురెళ్ల వేములయ్యగౌడ్, జైగౌడ సేన రాష్ట్రఅధ్యక్షుడు మోర్ల ఏడుకొండలుగౌడ్, శ్రీనూతన గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి రామకృష్ణగౌడ్, గౌడ జన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొన్నింటి ప్రభులింగం గౌడ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ సదానందంగౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.వెంకటనర్సయ్య, రాష్ట్ర కార్యదర్శులు ఎస్.రమేష్‌గౌడ్, బూడిద రమేష్‌గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు బోయపల్లి సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నీరాకేఫ్‌ని 5 నెలలు కూడా కాకముందే పర్యాటక శాఖ 20న బిడ్డింగ్ వేయాలని కోరుతూ నోటీసు ఇవ్వడం సరైంది కాదని, వెంటనే ఉపసంహరిం చుకోవాలని సమావేశం డిమాండ్‌చేసింది. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కెటిఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, గీత కార్పొరేషన్ లక్ష్యం గీత కార్మికులకు ఉపాధి కల్పించడం, ఆధునీకరణ పద్దతులు అవలంభించడం, అందుని టెండర్‌ను రద్దు చేసి టాడీ కార్పొరేషన్‌కి అప్పగించి గీత కార్మికులకు ఉపాధి మెరుగుపరిచి కృషి చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. 2023-24 బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రూ.30కోట్లు వెంటనే విడుదల చేయాలని, నక్లెస్‌రోడ్డులో నీరా కేఫ్ బిడ్డింగ్‌ని నిలిపివేసి టాడీకార్పొరేషన్ ద్వారా నిర్వహించి నీరా, తాటి ఉతపత్తుల పరిశ్రమలను ప్రతి జిల్లాల్లో నెల కొల్పాలని, కల్లుగీత కార్మికులందరికీ ద్విచక్రవాహనాలు ఇవ్వాలని, ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలని ఉన్న 560 జీవోను అమలు చేయాలని, లేదా ఖరీదు చేసి ఇవ్వా లని, వేతన గీత కార్మికులకు అసోసియేట్ మెంబర్‌షిప్ ఇవ్వాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, గీత పారిశ్రామిక సహకార సంఘాలకు, కొత్తగా సొసైటీలు ఏర్పా టు చేసుకున్న గౌడ ఔత్సాహికులకు నీరా, బెల్లం తదితర ఉత్పత్తులు తయారు చేయడానికి రూ.10లక్షల చొప్పున ఇవ్వాలని, గీత కార్మికులకు ఇస్తున్న వృత్తి పెన్షన్ రూ.5వేలకు పెంచాలని, ఎలాంటి షరతులు విధించ కూడదని, ఏజెన్సీ ఏరియాలో సొసైటీలను పునరుద్దరించాలని, సంక్షేమ పథకాలు వారికి వర్తింపచేయాలని, తాటి, ఈతచెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టం తీసుకురావాలని సమావేశం తీర్మానించింది.



తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న మేకపోతుల వెంకటరమణ, బాలగౌని బాలరాజ్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్, అంబాల నారాయణగౌడ్, ఎలికట్టె విజయకుమార్‌గౌడ్ తదితరులు



ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## అంగన్‌వాడీల సమస్యలపై ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడితో చర్చలు

### రెండు రోజుల్లో సిఎం కెసిఆర్‌తో మాట్లాడుతా: వినోద్‌కుమార్ హామీ

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా విధులు బహిష్కరించి నిరవధిక ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి, అంగన్‌వాడీ నాయకురాళ్లు చర్చలు జరిపారు. శుక్రవారం హైదరబాద్‌లోని వినోద్ కుమార్‌ను కలిసి అంగన్‌వాడీల సమస్యలపై చర్చించారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 28 డిమాండ్లతో గత నెల 28న ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇచ్చి ఈ నెల 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నారు. గత 19 రోజులుగా అంగన్‌వాడీలు ఆందోళన చేస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఆద్వర్యంలో జెఏసి రాష్ట్ర అంగన్‌వాడీ నాయకత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్‌ను హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం అంగన్‌వాడీల సమస్యలపై చర్చలు జరిపినట్లు ప్రతినిధులు తెలిపారు. అంగన్‌వాడీల జీతాల పెంపు, గ్యాట్యూవిటీ, పెన్షన్, రిటర్మెంట్ బెనిఫిట్, ప్రమాద భీమా సౌకర్యం, హెల్త్ కార్డులు తదితర డిమాండ్లపై చాడ వెంకటరరెడ్డితో మాట్లాడి సిఎంతో చర్చించి రెండు రోజుల్లో సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలపై వినోద్ కుమార్‌ను కల్పించి రాష్ట్రంలో 70 వేల అంగన్‌వాడీల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించేలా తోడ్పాటును అందించిన వెంకటరెడ్డికి జెఏసి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి రాష్ట్ర అద్యక్షుడు ఎండి యూనస్, కార్యదర్శి టెకుమల్ల సమ్మయ్య, సిపిఐ కార్యవర్గ సభ్యులు ఇటి నరసింహా, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అద్యక్షురాలు ఎం సాయి ఈశ్వరి, ప్రధాన కార్యదర్శి నందూరి కర్ణకుమారి, ఉపాధ్య క్షురాలు కల్లూరి చందన, కార్యదర్శి డి రజిత, రాష్ట్ర కోశాధికారి పారిజాన్, రజిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 38శాతం మందికి బిపి, షుగర్

## దేశంలో 98శాతం మందికి సిపిఆర్ గురించి తెలియదు : మంత్రి హరీశ్‌రావు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 29:ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు ప్రముఖులు అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. సర్వే ప్రకారం రాష్ట్రంలో 24శాతం షుగర్,14శాతం బీపీ కేసులు ఉన్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఒకప్పుడు అంటువ్యాధులు ఎక్కువగా ఉంటే ఇప్పుడు అంటువ్యాధులు కానివి అధికమవుతున్నాయన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని దుర్గం చెరువు దగ్గర కార్డియాలజిస్ట్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నడక కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. దుర్గం చెరువు పార్కులో ఏర్పాటు చేసిన బీపీ కియోస్క్‌ను ప్రారంభించారు. అనంతరం గుండె సంబంధిత వ్యాధులు,గుండెపోటు మరణాలపై మంత్రి మాట్లాడారు. మారిన జీవిన శైలి,ఆహారపు అలవాట్లు, మానసిక ఒత్తిళ్ల వంటివి దీనికి కారణమని చెప్పారు. ఉచితంగా అందిస్తున్నారు. ప్రాథమిక దశలోనే బీపీ,షుగర్‌లను గుర్తించి చికిత్స తీసుకోకపోవడం వల్ల దీర్ఘకాలిక వాటివల్ల గుండె,కిడ్నీలు,కాలేయం వంటి ముఖ్యమైన అవయవాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. సడెన్ కార్డియాక్ అరెస్ట్ వల్ల దేశంలో ఏటా సుమారు 15లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. సమయం సందర్భంగా చిన్నా,పెద్దా అనే తేడా లేకుండా ఎవరికైనా సడెన్ కార్డియాక్ అరెస్ట్ వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అయితే సకాలంలో సీపీఆర్ చేయడం వల్ల వీరి ప్రాణాలు కాపాడటం సాధ్య మవుతుందన్నారు. సీపీఆర్ గురించి మన దేశంలో 98శాతం మందికి తెలియదన్నారు. ఇటీవల ప్రభుత్వం బీపీ,షుగర్ మందులను రోగాలకు కారణం అవుతున్నాయన్నారు.




# రాష్ట్రంలో 58శాతం పెరిగిన భూగర్భ జలమట్టం

## 2023 నాటికి పెరిగిన 739 టిఎంసిలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 29: రాష్ట్రంలో గడిచిన పదేళ్లలో భూగర్భ జలమట్టం 58శాతం పెరిగినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. 2013లో రాష్ట్రంలో భూగర్భ జలాలు 472 టీఎంసీలు ఉండగా... 2023 నాటికి 739 టీఎంసీలకు పెరిగినట్లు పేర్కొంది. నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ అధ్యక్షతన 2023 సంవత్సరానికి రాష్ట్ర భూగర్భ జల వనరులకు సంబంధించిన రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశమైంది. రాష్ట్ర భూగర్భ జలశాఖ, కేంద్ర భూగర్భ జలాల బోర్డు ఉమ్మడిగా అంచనా వేసిన భూగర్భ జలాలను సమావేశంలో ఆమోదించారు.గత తొమ్మిదేళ్లుగా రాష్ట్రంలో సగటున నాలుగు మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగినట్లు అంచనా వేశారు. రాష్ట్రంలోని 83శాతం మండలాల్లో భూగర్భ జలాలు పెరిగాయని, ఇది దేశంలోనే అత్యధికమని పేర్కొన్నారు. ఇదే సమయంలో భూగర్భ జలాల వినియోగం 58శాతం నుంచి 39శాతానికి చేరినట్లుగా గుర్తించారు. 19 శాతం తగ్గుదల ఉన్నట్లు తెలిపారు. మిషన్ కాకతీయ కింద 27,472 చెరువుల పునరుద్ధరణ,కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటి ఎత్తిపోత,ప్రాజెక్టుల ద్వారా చెరువుల నింపడం,చెక్‌డ్యాంలు,పర్కొలేషన్ ట్యాంక్స్,రీఛార్జ్‌షాఫ్ట్‌ల నిర్మాణం తదితర చర్యల ద్వారా భూగర్భ జలాలు పెరిగినట్లు రాష్ట్ర ప్రభుత్వం వివరించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం ప్రశంసించింది. రాష్ట్ర భూగర్భ జల శాఖ,కేంద్ర భూగర్భ జలాల బోర్డును రజత్‌కుమార్ అభినందించారు. విలువైన భూగర్భ జలాలను పొదుపుగా వాడుకొని, పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు.

### ఎన్నికల కోసం 26 మందితో

# బిజెపి ప్రత్యేక కమిటీ

హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త : ఎన్నికల కార్యచరణలో భాగంగా బీజేపీ 26 మందితో ప్రత్యేక కమిటీని నియమించింది. ఐదుగురు కేంద్ర మంత్రులతో సహా వివిధ రాష్ట్రాలకు చెందిన బీజేపీ ముఖ్యనేతలతో ఈ కమిటీని ఏర్పాటు చేసింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఏపీతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాల బీజేపీ ముఖ్యనేతలను తెలంగాణ ఎన్నికల్లో భాగస్వామ్యం చేసి కీలక బాధ్యతలను అప్పగించనున్నట్లు సమాచారం. ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక, గోవా, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన బీజేపీ నేతలను ఈ కమిటీలో సభ్యులుగా నియమించారు. ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డికి ఈ కమిటీ స్థానం కల్పించింది. ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ నేతలను సమన్వయం చేసుకోవడం, అభ్యర్థుల ఎంపికలో తోడ్పడు అందించడం, జాతీయ నేతల బహిరంగ సభలు నిర్వహణలో సమన్వయం చేయడం, ప్రజల్లోకి వెళ్లి అవసరమైన కార్యక్రమాల్లో తోడ్పాటు అందించడంతో పాటు హైదరాబాద్, తెలంగాణలోని ఆయా జిల్లాల ఓటర్లు లక్ష్యంగా పనిచేస్తుంది. కమిటీలో 26మంది నేతలు తెలంగాణలో ఎన్నికలు ముగిసే వరకు పూర్తి సమయాన్ని కేటాయించి ఎన్నికల్లో అప్పగించిన బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించనున్నట్లు తెలిసింది. ఈ కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర బీజేపీ నాయకత్వం, కేంద్ర మంత్రులు, పార్టీ జాతీయ నాయకత్వంతో కలిసి పనిచేయనున్నారు. అక్టోబరు 5వ తేదిన ఢిల్లీలో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఈ 26 మందితోను ప్రత్యేకంగా సమావేశమైన కార్యాచరణ వివరిస్తారని బీజేపీ వర్గాలు వెల్లడించాయి. అక్టోబరు 6వ తేదిన హైదరాబాద్‌లో జరిగే విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశంలో కూడా వీరిని భాగస్వామ్యం చేయనున్నారు. బీజేపీ జాతీయ నాయకత్వం మేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్‌చుగ్ ఈ 26 మంది కమిటీ సభ్యులకు రాతపూర్వకంగా సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.ఈసారి ఎలాగైనా తెలంగాణలో కమలం జెండాను ఎగరవేయాలనే లక్ష్యంతో బీజేపీ అధిష్టానం వ్యూహాలను రచిస్తోంది.ఈ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది.

# దేశానికి తీరని లోటు

### స్వామినాథన్‌కు గాంధీభవన్‌లో ఘననివాళి

హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త : హరిత విప్లవ సృష్టికర్త స్వామినాథన్ మూలంగానే మొదటి పంచవర్షప్రణాళిక విజయవంతమైందని దేశ ఆహార ఉత్పత్తులలో స్వావలంబనసాధించామని జాతీయ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. వ్యవసాయశాస్త్రవేత్త హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కు గాంధీభవన్‌లో శుక్రవారం కిసాన్ సెల్ ఆధ్వర్యంలో సంతాపసభను నిర్వహించి ఘన నివాళి అర్పించారు. కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి మాట్లాడుతూ దేశం ఈ రోజు సుభిక్షంగా ఉండటానికి స్వామినాథన్ ప్రధాన కారకుడని ఆయన అన్నారు. టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు కుమార్‌రావు, రామ్‌రెడ్డి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసగించడానికే ప్రధాని మోడీ రాష్ట్ర పర్యటన : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి

హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజలను మోసగించడం కోసమే ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనను చేపడుతున్నారని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రధాని మోడీ రాష్ట్రంలో పర్యటించే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. మోడీ పర్యటనను తెలంగాణ ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రంలో 97547 మిలియన్ యూనిట్లకు చేరనున్న విద్యుత్

హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త : తెలంగాణలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో 97547 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం ఉంటుందని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ అంచనా వేసింది. అలాగే రాష్ట్ర వార్షిక గరిష్ట ఇంధన డిమాండ్ 18501 మెగావాట్లకు చేరుకోవచ్చని లెక్కకట్టింది. రాష్ట్రంలో ప్రధానంగా హైదరాబాద్ దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో పరిశ్రమలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు వంటి వివిధ రంగాల వృద్ధి కారణంగా తెలంగాణలో విద్యుత్ డిమాండ్ గత కొన్నేళ్లుగా గణనీయంగా పెరుగుతోంది. ఈ మేరకు అథారిటీ తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఈ నెలలో గరిష్ట డిమాండ్ 18501 మిలియన్ యూనిట్ల వరకు ఉంటుందని వెల్లడించింది. అయితే ఇంధన అవసరాలు డిసెంబరు నెలలో 8622 మిలియన్ యూనిట్లకు, 2025 మార్చి నెలలో 10177 మిలియన్ యూనిట్లకు చేరుకునే వీలుందని స్పష్టం చేసింది.

రాష్ట్రంలో ఆగస్టు నెలలో 8554 మిలియన్ యూనిట్లు, సెప్టెంబరులో 8,514 మిలియన్ యూనిట్లు, అక్టోబరులో 8,213 మిలియన్ యూనిట్లు, డిసెంబరులో 8622 మిలియన్ యూనిట్లు, జనవరిలో 9054 మిలియన్ యూనిట్లు, ఫిబ్రవరిలో 9502 మిలియన్ యూనిట్లు, మార్చి నెలలో 10177 మిలియన్ యూనిట్ల మేర విద్యుత్ అవసరం ఉంటుందని అంచనా వేసింది. జాతీయ విద్యుత్ ప్రణాళిక (ఎన్ఈపి) ప్రకారం 2022 నుండి 2032 నాటికి తెలంగాణలో ఇంధన డిమాండ్ 5 శాతం పెరుగుతుందని అంచనా. అదే 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు 6 శాతానికి చేరుకుంటుందని పేర్కొంది. మరోవైపు రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్‌గా ఉన్న హైదరాబాద్‌లో 21799 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం ఉంది. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరానికి 30054 మిలియన్ యూనిట్లకు, 2029-30 ఆర్థిక సంవత్సరానికి 39267 మిలియన్ యూనిట్లకు పెరిగే వీలుందని లెక్కకట్టింది. ఇక తెలంగాణ విద్యుత్ శాఖ అధికారుల వివరాల ప్రకారం ప్రస్తుతం 18567 మెగావాట్ల మేర స్థాపిత విద్యుత్ సామర్థ్యం ఉండగా, వచ్చే ఏడాది నాటికి 25000 మెగావాట్లకు చేరుకుంటుంది. తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీఎస్ జెన్‌కో) వివరాల ప్రకారం 5/800 మెగావాట్ల పవర్ ప్లాంట్ల ద్వారా మొత్తం 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యూనిట్ల నిర్మాణాన్ని అంచనా వేస్తోంది. డిసెంబరు నెలలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను పూర్తి చేయడం, రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్‌ను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. కాగా తెలంగాణ విద్యుత్ గరిష్ట డిమాండ్, వార్షిక వినియోగం రెండింటిలోనూ తమిళనాడు కంటే వెనుకబడి ఉంది. తమిళనాడు వార్షిక గరిష్ట డిమాండ్ 20806 మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేసింది. అదే 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇంధన అవసరాలు 132871 మిలియన్లకు చేరుకోనున్నట్లు పేర్కొంది.

> వార్షిక గరిష్ట డిమాండ్ 18501 మెగావాట్లు అంచనా
> తమిళనాడు కంటే వెనకబడిన తెలంగాణ
> సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వెల్లడి

# హైదరాబాద్ మ్యాచ్‌లో పాక్‌పై విండీస్ గెలుపు

### గువాహటి మ్యాచ్‌లో శ్రీలంకపై బంగ్లా విక్టరీ

### పోటాపోటీగా ప్రాక్టీస్ మ్యాచ్‌లు

హైదరాబాద్, సెప్టెంబరు 29 : వన్డే వరల్డ్‌కప్ వార్మప్ మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై కివీస్‌జట్టు ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఈపోరులో న్యూజిలాండ్ 346 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగింది. 43.4 ఓవర్లలోనే టార్గెట్‌ను ఛేదించింది.రచిన్‌రవీంద్ర 72 బంతుల్లో 97 పరుగులుచేశాడు. 16 ఫోర్లు, ఒకసిక్స్‌తో రెచ్చిపోయాడు. మార్క్ చాప్‌మాన్ 65 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. డారిల్ మిచెల్ 59 కేన్ విలియమ్సన్ 54పరుగులతో అర్ధశతకాలతో జట్టుకు విజయం ఖరారుచేశారు. ఆరునెలల తర్వాత మొదటి మ్యాచ్ ఆడుతున్న కేన్ విలియమ్సన్ అద్భుత ఆటతీరుచూపించాడు. 54 పరుగుల తర్వాత కావాలనే గ్రౌండ్‌ను వీడాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన పాకిస్తాన్ 50 ఓవర్లలో 345 పరుగులుచేసింది. మహ్మద్ రిజ్వాన్ 94 బంతుల్లో 103 పరుగులుచేశాడు. తొమ్మిదిఫోర్లు, రెండుసిక్సర్లు కూడా ఛేజింగ్‌చేసాడు. బాబర్ ఆజామ్ 84 బంతుల్లో 80 పరుగులుచేశాడు. ఎనిమిదిఫోర్లు, రెండు సిక్స్‌లతో రాణించాడు. సౌద్‌షకీల్ 53 బంతుల్లో 75 పరుగులుచేసి మెరుపులు మెరిపించాడు. కివీస్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్ రెండు వికెట్లతో మెరిసాడు.



అలాగే అసోం రాజధాని గువాహటిలో జరిగిన మరో వార్మప్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ విక్టరీ నమోదుచేసింది. శ్రీలంకతోజరిగిన ఈ పోరులో బంగ్లాదేశ్ ఏడు వికెట్ల తేడాతో నెగ్గింది. లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్‌కేవలం మూడు వికెట్లు మాత్రమే నష్టపోయి 42 ఓవర్లలో 264 పరుగులుచేసి నెగ్గింది. తన్జిద్ హసన్ 84 పరుగులుచేసాడు. పదిఫోర్లు, రెండు సిక్స్‌లు రాబట్టాడు. లిట్టన్‌దాస్ 61 పరుగులుచేసి మెరుపులు మెరిపించాడు. మెహదీ హసన్ మిరాజ్ 65 పరుగులుచేసి నాటౌట్‌గా ఉంటే సీనియర్ బ్యాటర్ ముష్ఫికర్ రహీమ్ 35 పరుగులుచేసినా నాటౌట్‌గా నిలిచాడు. శ్రీలంక బౌలర్లు దుష్మాన్‌లో తేలిపోయారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 49.1 ఓవర్లలో 263 పరుగులకు ఆలౌట్ అయింది. నిస్సంక 64 బంతుల్లో 68 పరుగులుచేస్తే ధనంజయ డిసిల్వా 55 పరుగులుచేసి ఒక సిక్స్ రెండుఫోర్లు కూడా సాధించాడు. ఓపెనర్లు నిస్సంక, కుశాల్ పెరీరాలు శ్రీలంక ఇన్నింగ్స్‌ను ధాటిగా ఆరంభించారు. వీరు తొలి వికెట్‌కు ఏకంగా 104 పరుగులు జోడించారు. తర్వాత శ్రీలంక వరుసగా వికెట్లు నష్టపోయింది. ఇక ఆఫ్ఘనిస్తాన్ దక్షిణాఫ్రికా జట్లమధ్య జరగాల్సిన వార్మప్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించారు.

## ఇషాసింగ్ మరో 2 రజత పతకాలు దక్కించుకోవడంపై సిఎం హర్షం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 29: చైనాలో కొనసాగుతున్న ఆసియా క్రీడల్లో తెలంగాణ క్రీడాకారిణి ఇషాసింగ్ మరో రెండు సిల్వర్ మెడల్స్ దక్కించుకోవడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఎయిర్ పిస్టల్ షూటింగ్ విభాగంలో రెండు వెండి పతకాలను సాధించి, ఆసియా క్రీడల్లో వరుసగా మొత్తం నాలుగు పతకాలను దక్కించు కున్న క్రీడాకారిణిగా ఇషా చరిత్ర సృష్టించిందన్నారు. ఇషాసింగ్‌ను సిఎం కెసిఆర్ మరోసారి అభినందించారు. ప్రభుత్వం అం దించిన ప్రోత్సాహకాన్ని సద్వినియోగ గపరచు కుంటూ ఆసియా క్రీడల్లో ఇషాసింగ్ రాణిస్తూ, తెలంగాణతోపాటు దేశ ఖ్యాతిని మరో మారు చాటిందని సిఎం తెలిపారు.

## రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్

హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త : తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని 2028 సంవత్సరం నాటికి 20 లక్షల ఎకరాలకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. రాష్ట్రంలో వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయానికి ఆయిల్‌పామ్ సాగు వెన్నెముకగా మారే ప్రయత్నంలో భాగంగా ఈ విస్తీర్ణాన్ని పెంచనుంది. 2014లో ఆయిల్ పామ్ పంట కేవలం 45 వేల ఎకరాల్లోనే సాగైంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల ఎకరాలకు సాగు విస్తరించ చేసింది. దీన్ని వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఎకరాలకు చేరుకోవాలనే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టింది. ఇందుకు వివిధ ప్రోత్సాహకాలను అందిస్తోంది. తెలంగాణ రైతులు ఆయిల్‌పామ్‌ను సాగు చేసినట్లయితే పెద్ద మొత్తంలో విదేశీ మారక ద్రవ్య నిల్వలను ఆదా చేసుకోవచ్చని భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా 14 ఆయిల్‌పామ్ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ పరిశ్రమలు ఆయిల్ ఫెడ్ ద్వారా తమ ఉత్పత్తులను విక్రయించేలా ఏర్పాట్లు చేస్తోంది.

## విద్యార్థులకు ఉచిత ఇంటర్‌నెట్

### మేనిఫెస్టో కమిటీ అక్టోబర్ 2 నుంచి జిల్లాల పర్యటన

హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త : తెలంగాణ విద్యార్థులకు ఉచితంగా ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పిస్తామని టిపిసిసి మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మేనిఫెస్టో కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. అక్టోబర్ 2నుండి జిల్లాల పర్యటన చేసి మేనిఫెస్టో తయారికి వనరులు సేకరిస్తామని ఆయన చెప్పారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జిల్లాలో పర్యటించనున్నామని ఆయన తెలిపారు. అక్టోబర్ 2 ఉదయం ఆదిలాబాద్ సాయంత్రం నిజామాబాద్‌లో ప్రజాభిప్రాయం తీసుకుంటామని ఆయన చెప్పారు. ఆటోడ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాన్ని రూపొందిస్తున్నామని శ్రీధర్‌బాబు చెప్పారు. ముఖ్యంగా కోవిడ్ లాక్‌డౌన్ కారణంగా దెబ్బతిన్న అన్నివర్గాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికల ప్రణాళిక రూపొందిస్తామని ఆయన చెప్పారు. సిఆర్‌సి మాజీ జనార్దన్, ఇతర ఉద్యోగులు అందరికి న్యాయం చేసేలా మ్యానిఫెస్టో వుంటుందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో సీతక్క మాజీ మంత్రులు ప్రసాద్‌కుమార్,సంభాని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాల సంఘం డైరెక్టర్ల పదవులకు ఎమ్మెల్యేలు పోటీ

### వివాదాస్పదంగా మదర్ డెయిరీ ఎన్నికలు వాయిదా

హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త : నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం (మదర్ డెయిరీ బోర్డు) ఎన్నికలు అకస్మికంగా వాయిదా పడ్డాయి. సహకార సంఘంలో డైరెక్టర్ల పదవులకు ఎమ్మెల్యేలు పోటీ పడటంతో ఎన్నికల వివాదం రచ్చకెక్కింది. దీంతో డైరెక్టర్ల ఎన్నికల వివాదం కాస్తా ముదిరి తారాస్థాయికి చేరడంతో అధికారులు ఈ ప్రక్రియను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు కోఆపరేటివ్ చట్టానికి వ్యతిరేకంగా బోర్డు తీసుకున్న నిర్ణయంపై ప్రతిపక్షాలు, ఆశావహులు ఆందోళనకు దిగారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21వ తేదీ వరకూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంది. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రకటించాల్సి ఉంది. అదే రోజున ఎన్నికలను నిర్వహించాల్సి ఉంది. అయితే సహేతుకమైన కారణాలు చూపకుండా బోర్డులోని 15 మంది డైరెక్టర్లు సమావేశమై ఎన్నికల ప్రక్రియను నిలిపివేయాలంటూ ఏకపక్షంగా తీర్మానం చేశారు. కాగా ఈ నెల 30వ తేదీన మూడు డైరెక్టర్ల స్థానాలు ఖాళీ కానున్నాయి. రంగారెడ్డి జిల్లాలో ఒకటి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు స్థానాలకు ఎన్నికలను నిర్వహించాలి.

## అలిశెట్టి ప్రభాకర్ కుటుంబానికి అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం

### జియాగూడలో డబుల్‌బెడ్ ఇల్లు కేటాయించిన మంత్రి కెటిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 29: తన కవిత్వాన్ని నిర్భాగ్యుల గొంతుకగా మలచిన ప్రజా కవి, తెలంగాణ శ్రీశ్రీగా అభిమానులు పిలుచుకునే అభ్యుదయ కవి. దివంగత అలిశెట్టి ప్రభాకర్ కుటుంబానికి హైదరాబాద్‌లో డబుల్ బెడ్ రూం ఇల్లును కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. నాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేటి జగిత్యాల జిల్లాకు చెందిన అలిశెట్టి ప్రభాకర్ చిత్రకారుడుగా,ఫోటోగ్రాఫర్‌గా అభ్యుదయ కవిగా సమాజం కోసం నిరంతరం శ్రమించి తన జీవితాన్ని త్యాగం చేశారు. మనసున్న ప్రతి మనిషిని తన కవిత్వంతో అలిశెట్టి కదిలించాడు. నాటి ఉమ్మడి పాలనలో సామాన్యులకు జరిగే అన్యాయాలపై కలం పోరాటం చేసిన సృజనాత్మక కవి అలిశెట్టి, దారి తప్పిన సామాజిక పోకడలను పదునైన పదాలతో కూడిన సునిశిత వ్యంగ్యంతో సరిదిద్దే ప్రయత్నం చేశాడు. పేదరికం మీద, మహిళా సమస్యల మీద,పల్లె పట్నం బాధల మీద సమస్త సామాజిక రంగాలలో అసమానతలు, అన్యాయాల మీద తన కవితల బాణాలను గురిపెట్టి కొడుతూ సామాజిక విప్లవకు గురువుతున్న వర్గాల తరపున బాధ్యత కలిగిన సైనికుడుగా అక్షర పోరాటం చేసినవాడు అలిశెట్టి. సామాజిక బాధ్యతలే తప్ప తన ఇంటి బాధ్యత. తన వంటి బాధ్యత కూడా పట్టకుండా తన జీవితాన్ని కళకే అంకితం చేసిన త్యాగశీలి అలిశెట్టి. సమాజం కోసం తన జీవితాన్నే త్యాగం చేసి తనువు చాలించిన కవి అలిశెట్టి భార్య పిల్లలు కుటుంబం నేడు పేదరికంలో మగ్గుతుండడం,భార్య భాగ్యమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నదని తెలుసుకున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అలిశెట్టి కుటుంబానికి సరైన విధంగా సహాయం అందించే చర్యలు చేపట్టాలని మంత్రి కెటిఆర్‌ను ఆదేశించారు. సిఎం ఆదేశాల మేరకు మంత్రి కెటిఆర్ వెంటనే స్పందించి అలిశెట్టి ప్రభాకర్‌కు డబుల్ బెడ్ రూం ప్లాట్‌ను ఇప్పించేందుకు తన కార్యాలయాన్ని ఆదేశించారు. మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకు దివంగత అలిశెట్టి ప్రభాకర్ భార్య భాగ్యమ్మ పేరుతో ఆసిఫ్‌నగర్‌లోని జియాగూడలో నిర్మించిన డబుల్ బెడ్‌రూంల సముదాయంలో ఒక దానిని కేటాయిస్తూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. తమకు డబుల్ బెడ్ రూం కేటాయించినందుకు అలిశెట్టి ప్రభాకర్ భార్య భాగ్యమ్మ,కుమారులు సంగ్రామ్, సంకేత్ సహా ఇతర కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు,మంత్రి కెటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కవిగా తన తండ్రి త్యాగాలను గుర్తించి తమను కష్టకాలంలో ఆదుకుని తమతో కూడు నిలిపినందుకు సిఎం కెసిఆర్‌కు రుణపడి ఉంటామని అలిశెట్టి కుమారుడు అన్నారు.

## ఇంటర్ విద్యార్థులు గ్రూప్ మార్పునకు పరీక్ష ఫీజు చెల్లించే దాకా అవకాశం

### డిఐఇఒలకు ఇంటర్ బోర్డు కార్యదర్శి ఉత్తర్వులు

హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థులు తమ గ్రూప్ మార్పు, సెకండ్ ల్యాంగ్వేజ్ మార్పుకు పరీక్ష ఫీజు చెల్లింపు వరకు అవకాశం కల్పించారు. రాష్ట్రంలోని ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సెకండ్ లాంగ్వేజ్ మార్పుకోవడానికి, అలాగే మీడియం మార్పు, గ్రూప్ మార్పు చేసుకోవడానికి వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపు వరకు అవకాశం కల్పించారు. ఈ మేరకు ఇంటర్ పరీక్షల జాయింట్ సెక్రటరీకి ఇంటర్ బోర్డు కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో గ్రూపు మారాలనుకునేవారు, మీడియం మారాలనుకునే వారికి ఈ అవకాశాన్ని కల్పించాలని ఉత్తర్వుల్లో ఇంటర్ బోర్డు కార్యదర్శి పేర్కొన్నారు. న ఇప్పటి వరకు ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజు తేదీలు ప్రకటించలేదు.

## నియోజకవర్గ అభివృద్ధి నిధులపై హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త : నియోజకవర్గాల అభివృద్ధి నిధులకు సంబంధించి హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నియోజకవర్గాల అభివృద్ధి నిధుల మంజూరు విషయంలో తెలంగాణ సర్కార్ వివక్షత చూపుతోందని ఎమ్మెల్యే సీతక్క (దాసరి అనసూయ) ఈ పిటిషన్‌ను వేశారు. ప్రధానంగా ములుగు నియోజకవర్గానికి నియోజకవర్గ అభివృద్ధి నిధులను విడుదల చేయడం లేదని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నందున తన నియోజకవర్గానికి నిధులు ఇవ్వడం లేదని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గాల అభివృద్ధి నిధుల మంజూరులో జిల్లా మంత్రి ప్రమేయం చట్ట విరుద్ధమని చెప్పారు. దీనికి సంబంధించిన జీవో 12ను కొట్టివేయాలని ధర్మాసనాన్ని కోరారు. వెంటనే తన నియోజక వర్గానికి నిధులు విడుదలకు ఆదేశించాలన్నారు. ఈ నేపథ్యం లో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటరు దాఖలు చేయాలని చెబుతూ విచారణను అక్టోబరు 9వ తేదీకి వాయిదా వేసింది.

## కామన్ పిజి ఎంట్రన్స్ కౌన్సెలింగ్ మొదటి దశలో 22,599 సీట్ల కేటాయింపు

### అక్టోబర్ 4లోపు కాలేజీల్లో చేరాలి

హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త : రాష్ట్రంలోని 7 యూనివర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2023 మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. మొదటి విడతలో 22,599 సీట్లను కేటాయించారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, మహత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, జేఎన్‌టీయు, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయాల్లోని వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తున్నారు. కౌన్సెలింగ్‌కు సంబంధించి ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 22 వరకు అవకాశం కల్పించారు. 23న దరఖాస్తుల్లో తప్పులను సరిచేసుకోవడానికి అవకాశమిచ్చారు. ఈ నెల 23 నుంచి 26 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 26న అభ్యర్థులు ఇచ్చిన వెబ్ ఆప్షన్లకు ఎడిట్ అవకాశం కల్పించారు. శుక్రవారం మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. 30,176 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా... వారిలో 22,599 మందికి సీట్ల కేటాయింపు చేశారు. వారిలో 6103 మంది పురుషులు కాగా.. 16,496 మంది మహిళలున్నారు. సీటు పొందిన వారు అక్టోబర్ 4 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. అక్టోబర్ 4 వరకు అభ్యర్థులు తమ ఒరిజినల్ టీసీ(ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్)ని సమర్పించి కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

## కెసిఆర్‌కు భయం పుట్టింది

### కౌలు రైతుల సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యం

### కాంగ్రెస్ వ్యూహ కమిటీ ఛైర్మన్ ప్రేమ్‌సాగర్‌రావు

హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త : కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల్లో విశ్వాసం కోల్పోతుందని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు చూసి కెసిఆర్‌కు భయం పట్టుకొంది అని కాంగ్రెస్ ఎన్నికల వ్యూహ కమిటీ ఛైర్మన్ ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. శుక్రవారం బిరాన్‌పోర్ట్‌లో స్ట్రాటజీ కమిటీ సమావేశం ప్రేమ్‌సాగర్ అధ్యక్షత జరిగింది. ఈ సమావేశంలో సాగర్, ఉత్తమల్లి శంకర్, జంగయ్యయాదవ్, ఆడం సంతోష్, కేదమూడీలు పాల్గొన్నారు. ఛైర్మన్ ప్రేమ్‌సాగర్‌రావు మాట్లాడుతూ ఎన్నికల్లో అనుసరించే వ్యూహం నివేదికను వచ్చే వారం తెలంగాణ ఇంచార్జ్ మాణిక్‌రావుఠాక్రేకు అందజేస్తామని ఆయన తెలిపారు. ప్రతిపక్షాల వ్యూహాలకు ధీటుగా కాంగ్రెస్ వ్యూహం వుంటుందని ఆయన చెప్పారు. కెసిఆర్ హయాంలో మహిళా సాధికారత పూర్తిగా కుంటుపడిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో 75 నుంచి 80సీట్ల వరకు కాంగ్రెస్ గెలుస్తుందని ప్రేమ్‌సాగర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై ప్రజల్లో మంచి స్పందన కనపడుతోంది. వ్యవసాయదారులను వ్యవసాయం చేసే రైతును కాంగ్రెస్ ప్రధానంగా గౌరవిస్తామని ఆయనఅన్నారు.

# ప్రభాస్ 'సలార్ పార్ట్1 సీజ్‌ఫైర్'

ప్రభాస్,ప్రశాంత్‌నీల్ కాంబోలో రాబోతున్న సలార్ పార్ట్1 సీజ్‌ఫైర్.. సినిమా రిలీజ్ డేట్‌ను హోంబలే ఫిల్మ్స్ ప్రకటించింది.. భారీ మాస్ యాక్షన్‌తో తెరకెక్కిన సలార్ సినిమా డిసెంబర్ 22న థియేటర్లలోకి రాబోతోందని నిర్మాణ సంస్థ ప్రకటించింది.. సలార్ టీజర్ రిలీజ్ చేసినప్పటి నుంచి ఈసినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, సినిమాపై అంచనాలు పెంచేసింది.. సలార్ ప్రపంచాన్నిఎపుడెపుడు చూస్తామా? అని ఆడియెన్స్ ఎదురుచూస్తున్నారని మేకర్స్ తెలిపారు. హోంబలే సంస్థ ఇపుడు ఆడియెన్స్‌కు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇచ్చేందుకు



రెడీగా ఉంది.. వరుసగా సినిమాలను ప్రేక్షకులముందుకు తీసుకురాబోతోంది.. యువ, కాంతారా2, రఘు తాత, రిచర్డ్ అంటోనీ, కేజీయఫ్3, సలార్ పార్ట్2, టైసన్ వంటి సినిమాలతో మున్ముందు ప్రేక్షకులను థ్రిల్ చేయబోతోంది.. క్రిస్మస్‌సీజన్‌లో సలార్ సినిమాను రిలీజ్ చేయటంతో ప్రేక్షకుల్లో నూ భారీ అంచనాలు నెలకొన్నాయి.. రిలీజ్ డేట్ పోస్టర్‌ను చూసి ప్రభాస్ ఫ్యాన్స ఫుల్‌ఖుషి అవుతున్నారు.. ప్రభాస్ చేతిలోకత్తి, ఒంటికి అంటిన రక్తం చూస్తేనే ఈసినిమాలోఎలాంటి యాక్షన్ సీక్వెన్స్ ఉండబోతున్నాయో అర్థం అవుతుంది.. పృధ్వీరాజ్ సుకుమారన్, శ్రుతిహాసన్, జగపతి బాబు వంటివారు ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు.. ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా డిసెంబర్ 22న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది.

# షూటింగ్ పూర్తిచేసుకున్న 'ఎంగేజ్మెంట్'

సూరమ్ మూవీస్ బ్యానర్‌పై నిర్మిస్తూ, రోడియం ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పిస్తున్న తాజా చిత్రం ఎంగేజ్మెంట్... రాజు బొనగాని దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రవీర్‌శెట్టి, ఐశ్వర్య గౌడ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం విజయవంతంగా షూటింగ్ పూర్తిచేసుకుంది..



ఈసందర్భంగా చిత్ర నిర్మాత జయరామ్ దేవసముద్ర మాట్లాడారు. ఈచిత్రాన్ని ఆగస్టు నుంచి సెప్టెంబర్ చివరి వరకు కూపర్గు, చిన్మంగళూర్, మైసూర్, గోవా, ముంబై, చెన్నై, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ఏకధాటిగా చిత్రీకరణ జరిపినట్టు తెలిపారు. ప్రొడక్షన్ పరంగా ఏ విషయం లోనూ కాంప్రమైజ్ అవ్వకుండా గొప్ప నిర్మాణ విలువలతో చిత్రాన్ని రూపొందించామని, సినిమా అవుట్ పుట్ బాగా వచ్చిందన్నారు. అనుకున్న టైంలో దర్శకుడు రాజు తన ప్రతిభతో చిత్రాన్ని అద్భుతంగా చిత్రీకరించారని తెలిపారు.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోందని అన్నారు.. త్వరలోనే మరిన్ని వివరాలు అందజేస్తామని మేకర్స్ తెలిపారు. ఈచిత్రంలో హీరోగా ప్రవీర్‌శెట్టి చక్కగా నటించాడని, ప్రేక్షకులకు కచ్చితంగా మెప్పించే పెర్ఫామెన్స్‌ను అందించాడని అన్నారు. హీరోయిన్ ఐశ్వర్య గౌడ ఇందులోమెస్మరైజ్ చేసే తన పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకుందని తెలిపారు. టీం అంతా కష్టపడిందన్నారు. యూత్ ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నట్టు చెప్పారు. పాన్‌ఇండియా మూవీగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, బెంగాలీ, ఒడియా భాషల్లో విడుదల చేస్తున్నట్టు తెలిపారు.

# విజయ్ అంటోనీ 'హిట్లర్'

పలు వైవిధ్యమైన చిత్రాలతోసాత్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటున్న హీరో విజయ్ అంటోనీ తన కొత్తసినిమా హిట్లర్‌తో తెరపైకి రాబోతున్నారు. చెందూర్‌ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంస్థ తమ 7వ ప్రాజెక్టుగా హిట్లర్ సినిమాను నిర్మిస్తోంది.. డిటి రాజా, డిఆర్‌సంజయ్ కుమార్ నిర్మాతలు. హిట్లర్ సినిమాను యాక్షన్ థ్రిల్లర్ కథతోదర్శకుడు ధన రూపొందిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.. ట్రైన్ జర్నీలోఉన్న హీరో విజయ్ అంటోనీ ఒక క్రైమ్ ఇన్సిడెంట్



ను ఎదుర్కొన్నట్టు మోషన్ పోస్టర్‌లోచూపించారు.. ఇదే ట్రైన్‌లో హీరోయిన్ రియా సుమన్‌ను హీరో కలుసుకుంటాడు.. గన్ పేలుస్తున్న గౌతమ్ మీనన్ ఓకీలకపాత్రలోకన్పించారు.. మోషన్ పోస్టర్‌లో విజయ్ అంటోనీ ఫ్రెష్‌లుక్‌లో ఉన్నారు. చివరలో ఆయన జోకర్ గెటప్‌లో కన్పించటం ఆసకినతకరంగా ఉంది.. ప్రజాస్వామ్యం పేరుతో కొందరు పాలకులు నియంతల్లా వ్యవహరి స్తున్నారు. అలాంటి నియంతను ఎదుర్కొనే ఓ సాధారణ పౌరుడి కథే హిట్లర్ అని మేకర్స్ తెలిారు. హిట్లర్ ఒక పేరు కావచ్చు.. కానీ ఇపుడున్న ప్రజాస్వామయ్య పరిస్థితుల్లో ఆ పేరు నియంతలకు మారుపేరుగా మారిందని, అందుకే ఈసినిమాకు ఆ టైటిల్‌ను పెట్టామని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలోఉంది.. త్వరలో పాన్‌ఇండియా స్థాయిలో హిందీతోపాటు తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో థియేటర్లలోకి రిలీజ్ చేయబోతున్నారు.





# నేడు 'ఆస్కార్' గ్రహీత చంద్రబోస్‌కు సత్కారం

జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ప్రముఖ గేయరచయిత చంద్రబోస్‌ను ఘనంగా సత్కరించాలని సినీనటుడు ప్రదీప్ ఆధ్వర్యంలో ఐ ప్లైస్టేషన్ నిర్ణయించింది ఈనెల 30న సాయంత్రం 5.30 గంటలు హైదరాబాద్ శిల్పకళావేదికలో కార్యక్రమం జరగనుంది.. చంద్రబోస్ రచించిన గీతాల గురించి, ఆయనే స్వయంగా తన మనసు లోని మాటలను తెలియజేస్తూ, ఆ పాటలను ప్రముఖ గాయనీగాయకులు గీతామాధురి, దీపు పివిఎస్‌ఎన్ రోహిత్, సత్య యామిని, అతిథి భావరాజు, సాయిచరణ్‌ల ఆలపించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొంటారనితెలిపారు. మురళీమోహన్, హీరో శ్రీకాంత్, సంగీత దర్శకురాలు శ్రీలేఖ, రచయిత రామజోగయ్యశాస్త్రి, ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి, ఐఎఎస్ అధికారి ఇంతియాజ్ తదితరులు హాజరుకానున్నారు.



# ఊహాకందని మలుపులతో 'మే నేమ్ ఈజ్ శృతి'

'దేశముదురు' సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో అరంగేట్రం చేసిన హన్సిక అనతికాలంలోనే అగ్రకథానాయికగా గుర్తింపు సొంతం చేసుకుంది.. పలు సూపర్‌హిట్ చిత్రాల్లో నాయికగా నటించిన ఆమె కథానాయికగా నటిస్తున్న లేడీఓరియెంటెడ్ చిత్రం..మై నేజ్ ఈజ్ శృతి. శ్రీనివాస్ ఓంకార్ దర్శకత్వం వహిస్తున్నారు. వైష్ణవి ఆర్ట్స్ పతాకంపై బురుగు రమ్య ప్రభాకర్ నిర్మాత. నిర్మాణంతర కార్యక్రమాలను జరుపుకుంటున్న ఈచిత్రం త్వరలోనే విడుదల కానుంది.. తాజాగా పోరాటం పోరాటం అనే లిరికల్ వీడియోను విడుదల చేశారను.. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లా డుతూ, కృష్ణకాంత్ రచించిన ఈపాటకు మార్కె .కె. రోబిన్ సంగీతం అందించారని



తెలిపారు.. ఇప్పటిదాకా రానటువంటి ఓ విభిన్నమైన కాన్సెప్ట్‌తోఈచిత్రం రూపొందుతోందని తెలిపారు. ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠభరితంగా ఉంటుందన్నారు. సినిమాలోఉండే ట్విస్టులు అందరినీ కట్టిపడేస్తాయని తెలిపారు. చివరి వరకు ఎవరి ఊహకందని కథాంశంతో ఉంటుందన్నారు. తప్పకుండా అన్నివర్గాలను ఆకట్టుకునేలా ఉంటుందన్నారు. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో హన్సిక మాట్లాడుతూ, శృతి అనే యువతిగా ఈసినిమాలో కన్పిస్తానని, తన భావాల్ని ధైర్యంగా వెల్లడించే యువతిగా విభిన్నంగా పాత్ర ఉంటుందన్నారు. ఆద్యంతం మలుపులతో ఆసక్తికరంగా సాగుతుందన్నారు..

# 'మధుపూడి గ్రామం అనే నేను'

ఆత్మ తన కథ తానే చెబితే ఎలా ఉంటుంది అనే ఆసక్తికరమైన కథాంశంతో తెరకెక్కిన చిత్రం మధురపూడి గ్రామం అనే నేను.. శివ కంఠమనేని హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రానికి కళ్యాణ్‌రామ్ 'కత్తి' ఫేం మల్లి దర్శకత్వం వహిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తునాననరు.. జి.రాంబాబు యాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ పతాకంపై కెఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మించారు.. తాజాగా ఈచిత్రాన్ని అక్టోబర్ 13న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నట్టు యూనిట్ తెలిపింది.. దర్శకుడ మల్లి మాట్లాడుతూ, ఒక డిఫరెంట్ స్క్రిన్‌ప్లే బేస్డ్ సినిమా చేద్దామని ఈచిత్రాన్ని నిర్మించటం జరిగిందన్నారు. లవ్, ఫ్రెండ్‌షిప్, పాలిటిక్స్, యాక్షన్, ఎమోషన్ ఇలా ఒక ఊరిలోఏమతే ఎగ్జయిటింగ్ అంశాలు ఉంటాయో అవన్నీ ఈ మట్టి కథలో ఉన్నాయన్నారు. ఒంగోలు, చీరాల బ్యాక్‌డ్రాప్‌లో జరిగే కథ అన్నారు. అక్టోబర్ 13న విడుదల చేస్తున్నట్టు నిర్మాతలు ప్రకటించారు. త్వరలోట్రైలర్‌ను విడుదలచేయనున్నట్టు తెలిపారు.

# వరుణ్‌తేజ్ 'ఆపరేషన్ వాలెంటైన్' విశేషాలు

మెగా ప్రిన్స్ వరుణ్‌తే తెలుగు, హిందీ ద్విభాషా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్' పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది.. ఈచిత్రంలో వరుణ్‌తేజ్ బ్రేవ్ ఎయిర్‌ఫోర్స్ పైలట్‌గా నటిస్తున్నారు.. వాస్తవ సంఘటనల ఆధారంగా , ఆ స్ఫూర్తితోఇప్పటి వరకు చూడని, భయంకరమైన వైమానిక దాడుల, భారత వైమానికి దళ ధైర్యసాహసాలను చూపే చిత్రంగా రూపొందుతోంది.. జాతీయ నేపథ్యం, గ్రాండ్ స్కేల్ మేకింగ్‌తో ఈచిత్రం భారీ బజ్‌ను సంపా దించుకుంది.. సినిమా నాన్ థియేట్రికల్ హక్కులు, శాటిలైట్, డిజిటల్ స్ట్రీమింగ్, ఆడియో అన్ని భాషలకు సంబంధించిన ఇతర హక్కులతో సహా రూ.50 ప్లస్ కోట్లు సోల్డ్ అయ్యాయి.. వరుణ్‌తేజ్‌కి ఇప్పటి వరకు ఇదే బిగ్గెస్ట్‌ప్రైస్...తెలుగు, హిందీ భాషల్లో ఈసినిమా థియేట్రికల్ రైట్స్ కోసం మేకర్స్ భారీ డీల్స్ వస్తున్నాయి. ఈవిజువల్ గ్రాండియర్‌తో వరుణ్‌తేజ్ హిందీలోకి ఎంట్రీ ఇస్తున్నారు.. రాడార్ ఆఫీసర్ పాత్రను పోషించిన మానషి చిల్లర్ తెలుగులోకి ఎంట్రీ ఇస్తున్నారు.. ఈచిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్,రినైసన్స్ పిక్చర్స్ నుంచి సందీప్ ముద్దా నిర్మించారు. నందకుమార్ అబ్బినేని, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ సహా నిర్మాతలు, అనుభవజ్ఞులైన యాడ్ ఫిల్మ్ మేకర్, సినిమాటోగ్రాఫర్ విఎఫ్‌ఎక్స్ నిపుణుడు శక్తి ప్రతాప్ సింగ్‌హడా ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈఏడాది డిసెంబర్ 8న తెలుగు, హిందీ భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది.



# 'జంధ్యాల గారి జాతర 2.0'

సన్ స్టూడియో బ్యానర్‌పై, శ్రీనిధి క్రియేషన్స్ సమర్పణలో నిర్మిస్తున్న చిత్రం జంధ్యాలగారి జాతర 2.0. శుక్రవారం ప్రముఖుల సమక్షంలో పూజా కార్యక్రమాలు జరుపుకుంది.. పృధ్వీ హీరో. హీరోయిన్ల మధ్య మొదటి సన్నివేశానికి యాక్షన్ చెప్పారు.. ఈసందర్భంగా పృధ్వీ మాట్లాడారు.. టైటిల్ చూడగానే చాలా అద్భుతంగా అన్పించిందన్నారు.. ఫుల్‌లెన్త్ కామెడీ చిత్రంగా తెలుగు పరిశ్రమలో ఒక ముద్ర వేసుకుంటుందని అన్నారు.. హీరో క్రిష్, హీరోయిన్ కప్వీలకు శుభాకాంక్షలు తెలిపారు.. అలాగే తన కూతురు శ్రీలు కూడ ఈసినిమాలో నటించటం సంతోషంగా



ఉందన్నారు.. డైరెక్టర్ వాల్మీకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు అని తెలిపారు. కచ్చితంగా సినిమా పెద్దహిట్ అవుతుందని పేర్కొన్నారు. పూర్తి హాస్యభరిత చిత్రగా తెరకెక్కిస్తున్నట్టు చిత్ర దర్శకుడు వాల్మీకి తెలిపారు.. ఈసినిమాకు జంధ్యాలగారి పేరు పెట్టడటంతో ప్రేక్షకులకు మంచి అంచనాలు ఏర్పడుతాయని, అయితే ఈసినిమా కచ్చితంగా అందరి అంచనాలను అందుకుంటుందని పేర్కొన్నారు. హీరో క్రిష్ సిద్ధిపల్లికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో హీరో క్రిష్ సిద్ధిపల్లి, నటుడు రఘుబాబు, హీరోయిన్ కప్వీ, యాని మాస్టర్ పాల్గొన్నారు.

# శ్రద్ధ శ్రీనాధ్, కిశోర్‌ల 'కలియుగం'

తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో త్వరలో 'కలియుగం' అనే సినిమా రిలీజ్ కానుంది. జెర్సీ ఫేమ్ శ్రద్ధశ్రీనాథ్, కాంతార ణేమ్ కిశోర్ ఈసినిమాలోపోటా పోటీగా నటిం చారు.. ఈ సినిమా ఇప్పటివరకు భారతీయ సినీ ఇండస్ట్రీలో తెరకెక్కని అద్భుతమైన కథతోహారర్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతోంది.. 2064 సంవత్సరంలో ఈ మానవాళికి ఏమవుతుంది.. .ఎలాంటి మార్పులు వస్తాయి..అనే విషయాలను ఆధారంగా చేసుకుని ఇండియాలోనే తొలిసారిగా పోస్ట్,



అపోకలిప్స్ కాన్సెప్ట్‌తో ఈ సినిమాను నిర్మింపజేశారు.. భారీస్థాయిలో నిర్మాణమవుతున్న ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో బిజీగా ఉంది.. అద్భుతమైన గ్రాఫిక్స్, హాలీవుడ్ స్థాయి మేకింగ్‌ఈ సినిమాను మరోస్థాయికి తీసుకువెళు తుం దని అంటున్నారు.. ఆర్‌కె ఇంటర్నే షనల్ బ్యానర్‌లో కెఎస్‌రామకృష్ణ, నిర్మించారు.. ప్రమోద్ సుందర్ తొలిసారిగా మెగాఫోన్ పట్టి ఈసినిమాను డైరెక్టు చేస్తున్నారు. ఇండియా ఫేమస్ సినిమాటోగ్రాఫర్ పిసి శ్రీరామ్ దగ్గర చాలా ఏళ్లు అసిస్టెంట్‌గా పనిచేసిన రామ్ చరణ్ ఈసినిమాకు సినిమాటో గ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. డాన్ విన్సెంట్ సంగీతం అందిస్తున్నారు. త్వరలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.. దక్షిణ భారత భాషలతోపాటు హిందీలో కూడ ఈసినిమాను భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు.



# ఈడెన్‌బర్గ్ కామెడీ అవార్డును గెలుచుకున్న తొలి భారతీయురాలు




కామెడీ చేసే స్త్రీలు తక్కువ.దానికి కారణం ఎప్పటి నుంచో స్త్రీల నవ్వు మీద అదుపు ఉండటమే. నవ్వని స్త్రీలు ఎదుటి వారిని ఏం నవ్విస్తారు? థ్యాంక్స్ టు స్టాండప్ కామెడీ. ఇటీవల కొంతమంది స్టాండప్ కామెడీలో పేరు గడిస్తున్నారు. ముంబై కమెడియన్ ఉరుజ్ అష్ఫాక్ ఏకంగా ఈడెన్‌బర్గ్ కామెడీ అవార్డును గెలుచుకుంది. ఈ అవార్డు ఇలా భారతీయులకు రావడం ఇదే మొదటిసారి. 'ఈడెన్ బర్గ్ కామెడీ అవార్డ్స్'ను కామెడీ ఆస్కార్‌గా భావిస్తారు. అందువల్ల 28 ఏళ్ల ఉరుజ్ అష్ఫాక్ 2023 సంవత్సరానికి బెస్ట్ న్యూకమర్ అవార్డును గెల్చుకోవడం చాలా పెద్ద విషయంగా చెప్పుకోవాలి. ప్రతి సంవత్సరం ఈడెన్ బర్గ్‌లో జరిగే ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఒక రకంగా సంప్రదాయ ఫెస్టివల్స్ మీద తిరుగుబాటు లాంటిది. ఇక్కడ ఎంట్రీలు, ఎగ్జిట్‌లు ఉండవు. ఎవరైనా వచ్చి తమ కళను ప్రదర్శించవచ్చు. అందుకే ప్రపంచవ్యాప్త కళకారులు భారీగా తరలివచ్చి తమ కళలను ప్రదర్శిస్తుంటారు. వాటిని చూడటానికి జనం పోటెత్తుతారు. ఈ సందర్భంగానే కామెడీ అవార్డ్స్ ఇస్తారు. ఈసారి ఉరుజ్ అష్ఫాక్ చేసే 'ఓ..నో' అనే షో బెస్ట్ న్యూకమర్ అవార్డ్ గెల్చుకుంది. భారతీయులలో అందునా స్త్రీలలో ఇలా అవార్డు గెలుచుకున్నవారు ఇంతకు మునుపు లేరు.

**తాబూదాచి నుంచి...**

ఉరుజ్ అష్ఫాక్ అబూదాబిలో పుట్టి పెరిగి స్వదేశమైన భారత్‌కు తల్లిదండ్రులతో పాటు 12 ఏళ్ల వయసులో తిరిగి వచ్చింది. ఆ తర్వాత చదువంతా ముంబైలో సాగించింది. చిన్నప్పటి నుంచి చాల మాటకారి అయిన ఉరుజ్ సైకాజీలో డిగ్రీ చేశాక 2014 నుంచి స్టాండప్ కామెడీ చేయడం మొదలెట్టింది. స్టాండప్ కామెడీ అప్పుడప్పుడే ఒక ఉపాధిగా మారుతున్నా అది మగవాళ్ల వ్యవహారంగానే ఉండింది. అందువల్ల ఆమెకు కంటెంట్ రాసే పని ఎక్కువగా దొరికేది తప్ప షో దొరికేది కాదు అయినప్పటికీ ఉరుజ్ చిన్నా చితకా సందర్భాలలో దొరికిన సమయంలో నవ్వించే ప్రయత్నం చేసేది. అయితే 2017 కేవలం మహిళా స్టాండప్ కమెడియన్స్ కోసం నిర్వహించిన 'క్వీన్స్ ఆఫ్ కామెడీ'లో ఉరుజ్ చేసిన కామెడీ విపరీతంగా గుర్తింపు పొందింది, ఇక ఆమె వెను తిరిగి చూళ్లేదు.

**మైక్రో ఫోనే ఆయుధం.....** స్టాండప్ కామెడీ చేసేవాళ్ల దగ్గర మైక్రోఫోన్ తప్ప వేరే ఆయుధం ఉండదు. ఆ మైక్రోఫోన్‌లో వారు పలికే ప్రతి మాట ఎదురుగా ఉన్న ఆడియెన్స్‌ను వ్యంగ్యంగా పదునుగా తాకి హాస్యం పుట్టించాలి. అయితే ఇక్కడ మనోభావాలు దెబ్బతీయకూడదు. అలాగే పిచ్చి జోకులు వేయూడదు. అలా చేస్తే నవ్వు కాస్త నవ్వుల పాలవుతుంది. అయితే ఉరుజ్ ప్రత్యేకత ఏమిటంటే ఆమె చాలా వేగంగా మాట్లాడుతూ సందర్భానికి తగినట్టుగా పంచ్ వేసి ఆకట్టుకుంటుంది. ఆమెవన్నీ స్వీయ జీవితంలోని సంఘటనలే. వాటినే చెప్తూ నవ్విస్తుంది. ముఖ్యంగా ఈ కాలంలోని మానవ సంబంధాలు ఎలా ఉన్నాయో చెప్తే అందరూ భుజాలు తడుముకుంటూ వింటారు. 'క్యాజువల్ రిలేషన్‌షిప్స్' పేరుతో ఈ కాలపు స్త్రీల-పురుష సంబంధాలను ఆమె విమర్శించే తీరు ఆలోచింప చేసింది. తనను తాను నాస్తికురాలిగా చెప్పుకునే ఉరుజ్ నిర్బంధ సంప్రదాయాలపై కూడా జోకులు పేల్చడం కద్దు. 'మర్యాదస్తులను ఒకో ్గసారి చిన్నబుచ్చడానికి వెనుకాడను. సరిహద్దుల్లోనే ఉంటే హాస్యం పుట్టదు. గీత దాటాలి' అనే ఉరుజ్ కత్తి మీద సాము వంటి హాస్యంలో ఒక స్త్రీగా రాణిస్తూ ఉండటం కచ్చితంగా మెచ్చుకోవాల్సిన సంగతి. ❑



# ఇలా చేస్తే కనుబొమ్మలు ఒత్తుగా..

కొంతమందికి కనుబొమలు బాగా పలుచగా, ఉండీ లేనట్టుగా కనిపిస్తాయి. కనుబొమలు తీరైన ఆకృతితో, దట్టంగా ఉంటేనే ముఖారవిందం ఆకర్షణీయంగా కనిపిస్తుంది. పలుచని కనుబొమ్మలను ఒత్తుగా నల్లగా మార్చుకోవడానికి ఇలా ప్రయత్నించి చూడండి.

**ఆముదం :** జుట్టు పెరుగుదలకు దోహదపడే వాటిలో ఆముదం ముందు వరుసలో ఉంటుంది. దీనిని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు, విటమిన్ ఇ, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. దూదిని ఆముదంలో ముంచి పలుచని బ్రబోస్ మీద అద్దుకుని ఐదు నిమిషాలు మర్దన చేయాలి. రోజూ ఇలా చేయడం వల్ల వెంట్రుకలు ఒత్తుగా పెరుగుతాయి.

**ఉల్లిపాయ రసం :** ఉల్లిపాయలో ఉండే సల్ఫర్ జుట్టు త్తుగా పెరిగేలా చేస్తుంది. ఉల్లిపాయ రసాన్ని రోజూ కనుబొమలకు రాసుకోవాలి. రెండు మూడు వారాల్లోనే చక్కని ఫలితం కనిపిస్తుంది.

**ఆలివ్ ఆయిల్ :** ఫీనాలిక్ కాంపౌండ్స్ ఉండే ఆలివ్ నూనెను కనుబొమ్మలకు రాస్తే.. వెంట్రుకలు నల్లగా పెరుగుతాయి. ❑

# పట్టు ఆధునిక శైలిలో కట్టు !

ఆడ పిల్లలు పండగలకు, వేడుకలలో పట్టు కట్టి మెరిసిపోవాలనుకుంటారు. కానీ, చీరలు ధరించి ఎక్కువ సేపు ఉంచుకోవడం కష్టమే అని వెనక్కి తగ్గుతుంటారు. దీంతో ఎంతో ఇష్టపడి కొనుక్కున్నవీ, అమ్మ, అమ్మమ్మలవీ ఎన్నో బీరువాల్లో పడి ఉంటాయి. ఇలాంటి వారి మనసు తెలుసుకునే డిజైనర్లు ఇండోవెస్ట్రన్ స్టైల్‌లో కుర్తీలు, గౌనులూ, స్కర్టులూ కుట్టేస్తున్నారు. అలాంటి కొన్ని మోడళ్లు ఇవి. మీకూ నచ్చాయి కదూ!







**చెలి చిట్కా**

ఇడ్లీలకి మినపప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి.❑

**ఆరోగ్య భాగ్యం**

# పిల్లల్లో కిడ్నీ వ్యాధులు



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

పిల్లల్లో రెండు కిడ్నీలు బీన్స్ ఆకారంలో చిన్నాగా ఉండి వాటి నిర్వహణ పెద్దవారి కంటే భిన్నంగా ఉంటుంది. 11-13% మంది పిల్లలు కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నారని అంచాన. అంటే 100మంది భారతీయుల్లో 17 మంది పిల్లలు సాధారణ యూరిన్ ఇన్ఫెక్షన్ నుండి తీవ్రమైన కిడ్నీ ఫెయిల్యూర్‌తో బాధపడుతున్నారు. ఇది 3-15 సంవత్సరాల పిల్లల్లో ముఖ్యంగా మగ పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది.

**కారణాలు :** పుట్టుకతో వచ్చే లోపాలు (ఒక కిడ్నీ ఉండడం, సెప్సిస్), నెలలు నిండకుండా పుట్టే పిల్లలు, వంశపారం పర్యంగా వచ్చే మూత్రపిండల సిస్టులు, వ్యాధులు, న్యూమోనియా యూరిన్ ఇన్ఫెక్షన్ ఈ కొలై బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వల్ల వచ్చే హీమోలైటిక్ యురేమిక్ సిండ్రీమ్, లూపస్ వంటి చర్మ వ్యాధులు, నెఫ్రోటిక్ సింద్రోమ్, గ్లోమిరులో నెఫ్రైటిస్, పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధి, డయాబెటిస్, అధిక రక్తపోటు, హెపటైటిస్, విటమిన్ డి లోపం, మూత్ర నాళాల్లో అడ్డంకులు, కిడ్నీలో రాళ్ళు, మూత్రనాళాలు, కిడ్నీ ఇన్ఫెక్షన్స్, మూత్రం మూత్ర వాహిక నుండి కిడ్నీ వైపు వెనక్కి పోవడం (వెసికో యురెటిక్ రిఫ్లెక్స్) నిద్రలో పక్క తడపడం, తరచూ జ్వరాలు, అంటు వ్యాధులతో బాదపడేవారు, మల విసర్జన సమయంలో వెనుక నుంచి ముందు వైపుకు కడిగే అలవాటు ఉండడం, స్టీరాయిడ్స్, పసరు మందులు, నాటు మందులు ఆంటిబయాటిక్స్ ఎక్కువగా వాడడం, అతిసారం, డీ హైడ్రేషన్, రకాల స్రావాలు, శాస్త్రచికిత్స షాక్ వంటివి కొన్ని ముఖ్యమైన కారణాలు.

**రకాలు:** కిడ్నీ వ్యాధులు రెండు రకాలుగా వస్తాయి. త్వరగా తగ్గిపోతుంది. ఒక్కోసారి నెగ్లెక్ట్ చేసిన, సరైన చికిత్స తీసుకోకపోయిన అది క్రానిక్ కిడ్నీ డీసీజ్‌గా మారుతుంది.

**క్రానిక్ కిడ్నీ డిసీజ్ :** (సికెడి): ఇది 3-6 నెలలోపు మెల్లగా వచ్చి తీవ్రమైన పర్మనెంట్ కిడ్నీఫెయిల్యూర్ కల్గించే దీర్ఘకాలిక వ్యాధి.

**వ్యాధి లక్షణాలు :** శరీరం, ముఖంలో వాపు, ఆకలి తగ్గడం, ఎదుగుదల లోపం, పాలిపోయిన చర్మం, రాష్, నోరు దుర్వాసన, వినికిడి సమస్యలు, వళ్ళు నొప్పులు, ఎముకలు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, కడుపుబ్బరం, పచ్చకామెర్లు, రక్తహీనత, చలి, జ్వరం, చిరాకు, మూత్రవిసర్జన తక్కువ లేదా ఎక్కువసార్లు పోవడం, మూత్ర విసర్జన కష్టంగా, మంటగా, చుక్కలు చుక్కలుగా పోవడం మూత్రం పోసే సమయంలో ఏడవడం, మూత్రం నురుగుగా, అధిక పసుపు, ఎరుపురంగులో, పోవడం, పొత్తికడుపులో నొప్పి, చర్మం దురదలు, నీరసం అలసట, నడిచినా పడుకున్నా ఆయాసం, బరువు పెరగడం వంటి వ్యాధి లక్షణాలు కిడ్నీ వ్యాధుల్ని బట్టి ఉంటాయి.



**రిస్క్ :** నెలలు నిండకుండా పుట్టిన పిల్లలు, గ్లోమిరులోనెఫ్రైటిస్, కారిడ్యాక్ ఆరెస్ట్, షాక్, సర్జరీ, రక్తస్రావాలు, తరుచుగొంతు చర్మ వ్యాధులతో బాధపడేవారు రికెట్స్, పోషకాహార లోపం తల ఆకృతి విభిన్నంగా (పుర్రె మెత్తగా ఉండడం) ఉండే పిల్లల్లో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్:** కిడ్నీ ఫెయిట్యూర్ గుండె, రక్తనాళాలవాపు, అపస్మారకం, ఊపిరి తిత్తుల్లో నీరు చేరడం, పక్షవాతం, రక్త హీనత, కండరాలు, కీళ్ళనొప్పులు, కాళ్ళు చేతుల్లో నర్వ్, డామేజ్, చర్మం పొడారి దురదలు రావడం, కన్‌ఫ్యూజన్ ఆహారం తీసుకోక పోవడం, ఎదుగుదల లోపం, తరుచు యూరిన్ ఇన్ఫెక్షన్స్ రావడం వంటి కాంపికేషన్స్, కల్గుతాయి. ❑

# ఆ గాయాలు పోయేలా..



అవాంఛిత రోమాలు తొలగించేందుకు రేజర్‌ను ఉపయోగించినప్పుడు కొందరిలో దురద, మంట వంటివి కలుగుతాయి. వంటింట్లో దొరికే కొన్ని వస్తువులతో వీటి నుంచి ఉపశమనాన్ని పొందొచ్చు..

**టీట్రీ ఆయిల్ :** గోరువెచ్చని నీటిలో కొన్ని చుక్కల టీట్రీ ఆయిల్ వేయాలి. ఆపై టవల్‌ను ఇందులో ఐదు నిమిషాలు నానబెట్టాలి. తర్వాత దాంతో గాయాల వద్ద నెమ్మదిగా ఒత్తితే మంట తగ్గుతుంది.

**కలబంద :** అలోవెరా గుజ్జును సమస్య ఉన్న చోట రాస్తుండాలి. కలబందకు మాయిశ్చరైజింగ్, యాంటీఇన్‌ఫ్లమేటరీ లక్షణాలుంటాయి. ఇది చర్మంపై ఏర్పడినమచ్చలు, మంట నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

**కొబ్బరి నూనె :** దద్దుర్లు, వాపు ఉన్నచోట కొబ్బరి నూనె రాయాలి. యాంటీ బ్యాక్టీరియల్ గుణాలున్న ఈ నూనె వాపును తగ్గిస్తుంది. గాయాన్ని నయమయ్యేలా చేస్తుంది. 4. బేకింగ్ సోడా : దీనిలో కాస్త నీటిని పోసి పేస్టులా తయారుచేసుకోవాలి. సమస్య ఉన్న చోట ఈ మిశ్రమాన్ని అప్లై చేసి, పావుగంట తర్వా కడిగేయాలి. ఇది ఎర్రటి పొక్కులను తగ్గిస్తుంది. ❑

# పుండరీకవరదుడు

పవిత్ర పండరీపురక్షేత్రంలో నడుమున రెండు హస్తాలుంచి ఠీవిగా దర్శనవిచ్చే దేవుడే విఠలుడు అని పిలువబడే పాండురంగడు. ఆయనను ఆరాధించి భక్తితో పునీతులైన వారిలో పుండరీకుడు, తుకారాం, సతీసక్కుబాయిల జన్మధన్యమై, ముక్తిని పొంది తరించారు. ఇక పాండు రంగదేవుడి కథ విషయానికి వస్తే పూర్వం ఒక శోత్రీయ కుటుంబంలో పుత్రుడిగా పుట్టి, సకల వ్యసనాలకు బానిసై తల్లిదండ్రులను భార్యను భాధించిన, వాడు పుండరీకుడు అనేక దురాగతాలు చేసిన దుర్మార్గుడిగా జీవనం సాగించి, చివరకు, పశ్చాత్తాపంతో తల్లిదండ్రులసేవలో, నిమగ్నమై తనను పిలిచిన భగవంతుడిని గుమ్మంలోనే నిలిపివేసి ఆ ప్రదేశంలోనే చిరస్థాయిగా పాండురంగదేవుడిని ప్రతిష్టింప చేసిన పరమ పావనుడు పుండురీకుడు. అలాగే తుకారాం అన్న భక్తుడు తననమ్మిన విఠలుడినే విపరీతంగా అర్చించి స్వకుంటుంబసౌఖ్యం విడనాడి చివరకు స్వర్గం చేరుకున్న పరమపాండురంగ సేవకుడు. సక్కుబాయి, కృష్ణుడు, విష్ణువునే, సతతం, తన మనసులో ధ్యానిస్తూ అత్తవారింట్లో అష్ట కష్టాలకులోనై నవేళ దేవుడే దిగి వచ్చి ఆమెకు సహాయం అందించాడు. ఎప్పటికైనా పుండరీపురం వెళ్లి, పాండురంగడిని కళ్ళారా ఆయనను చూడాలనుకున్న సక్కుబాయిని ఆ ఇంటి నుండి తప్పించి సాక్షాత్తు శ్రీకృష్ణుడే ఆమెను పండరికి పంపించిన ఘట్టం సతీ సక్కుబాయి విశేషభక్తికి తార్కాణం. ఇలా ఎందరో భక్తులను కరుణించి, సాక్షాత్కారాలతో వారిని తనలో ఐక్యం చేసుకున్న క్షేత్రమే పండరీపురం. మహారాష్ట్రలో చంద్రభాగ నదీ సమీపంలో పండరీపురక్షేత్రం నెలకొని 'విఠోబా' అనిపిలువగానే పలికే దైవం, పాండురంగడికి ఏటేటా అనేక ఉత్సవాలు, కన్నుల పండుగగా జరుగుతూ ఉంటాయి. మచిలీపట్నంలో చిలకలపూడిలో ఉన్న పాండురంగడిని ఎందరో భక్తులు దర్శించి పుణ్యం పొందుతారు. కృష్ణుడన్నా, విష్ణువన్నా, పాండురంగడేనని భక్తుల నమ్మకం. కొలిచిన వెంటనే కోరిన వరాలిచ్చే పాండురంగడు. అందరికీ ఆరాధ్య దైవం. రంగారంగా అని ఆప్యాయంగా రంగడి భజనాలు చేసే వారి చేంతనే ఉండి రక్షించే వాడే పాండురంగడు. సాధారణంగా దేవతల ఆకృతిలా కాక, విలక్షణ విగ్రహంతోవిఠోబా, ఏకాదశి పర్వదిన ప్రత్యేకతలతో అలవారే పుండరీకవరదుడు.

**- యం.వి.రమణకుమారి**

ఆధ్యాత్మికం

# రసగుల్లాలతో ఐస్క్రీం

**కావల్సినవి :...** వెనీలా ఐస్‌క్రీమ్- నాలుగుకప్పులు, రసగుల్లాలు-ఎనిమిది, స్ట్రాబెరీ-ఆరు, బాదం పలుకులు-రెండు టేబుల్ స్పూన్లు.

**తయారీ విధానమిలా :**

- గడ్డకట్టిన ఐస్‌క్రీమ్‌ను రిఫ్రిజిరేటర్ నుంచి తీసి పదినిమిషాలు బయటపెట్టాలి, రసగుల్లాలను గట్టిగా పిండి సిరప్‌ను తీసేయాలి.
- పూర్తిగా పిండకూడదు. కొద్దిగా సరిప్ తేమ ఉండేలా పిండాలి. పిండిన రసగుల్లాలను చిన్నచిన్న ముక్కలు చేయాలి.
- స్ట్రాబెరీలను కూడా కడిగి సన్నగా తరగాలి. ఇప్పుడు ఐస్‌క్రీమ్‌లో రసగుల్లాలముక్కలు వేసి కలపాలి.
- దీనిలో స్ట్రాబెరీ ముక్కలు, బాదం పలుకులు వేసి మరోసారి చక్కగా కలపాలి.
- ఈ ఐస్ క్రీమ్ మిశ్రమాన్ని గిన్నెలో వేసి మూతపెట్టి రాత్రంతా లేదా కనీసం నాలుగు గంటల పాటు రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి.
- రిఫ్రిజిరేటర్‌లో నుంచి తీసిన పదిహేను నిమిషాల తరువాత రసగుల్లా ఐస్‌క్రీమ్‌ను సర్వ్‌చేసుకోవాలి.



# వన్డేవరల్డ్‌కప్‌తో ఆర్థికవ్యవస్థకు 13వేల కోట్ల రాబడి




న్యూఢిల్లీ: భారత్‌లో అక్టోబరు ఐదునుంచి ప్రపంచకప్ ప్రారంభం అవుతుంటే ఈ మెగా టోర్నీ నిర్వహణ వల్ల భారత క్రికెట్‌మండలికి నష్టం వస్తుంటే భారత్‌లోని టోర్నీ మార్కెట్‌కు మాత్రం వేలకోట్లు లాభం వస్తోందని తెలుస్తోంది. వన్డే వరల్డ్‌కప్ 2023కి ఆతిథ్యంకోసం సుమారు రెండువేల కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఇందులో రూ.1500 కోట్లను బిసిసిఐ భరిస్తుంది. హోస్టింగ్ ఫీజురూపంలోరూ.200 కోట్లనుసైతం బిసిసిఐ ఐసిసికి చెల్లిస్తుంది. అంతేకాకుండా భారత ప్రభుత్వానికిరూ.936 కోట్ల రూపాయలు పన్నులురూపంలో చెల్లించాలి. టికెట్లఅమ్మకాలు, ప్రసార హక్కులు, స్పాన్సర్‌షిప్‌లు తదితరరూపాల్లో బిసిసిఐకి ఆదాయం సమకూరుతుంది. అయినా బిసిసిఐకి భారీగానే నష్టం వాటిల్లనుంది. వరల్డ్‌కప్ నిర్వహణద్వారా బోర్డుకువచ్చే నష్టం రూ.955 కోట్లు అని అంచనా. దీనితో పన్ను మినహాయించాలని బిసిసిఐ ప్రభుత్వాన్ని కోరనున్నది. ప్రపంచకప్ ద్వారా భారత ఆర్థికవ్యవస్థకు రూ.13,500 కోట్లు ప్రయోజనం కలుగుతుందని బిక్యూప్రైమ్ రిపోర్ట్ నివేదిక విడుదలచేసింది. మ్యాచ్‌లుచూసేందుకు విదేశాలనుంచి కూడా ఫ్యాన్స్ వస్తున్నారు. విమాన టికెట్లు, హోటల్‌గదులు, క్రికెట్ మ్యాచ్‌ల టికెట్లు రూపంలో భారీ ఆదాయం వస్తోంది. విమానయానం, ఆతిథ్యరంగాలకు భలే గిరాకీ ఏర్పడింది. వీటన్నింటివల్ల భారత ఆర్థిక వ్యవస్థకు 13,500 కోట్లు లాభం కలుగుతుందని అంచనా.

భారత్‌లో పర్యాటకంపైనే 5705 కోట్లవరకూ విదేశీ ఫ్యాన్స్‌నుంచి రాబడులు అందుతాయని అంచనా. 2015లోప్రపంచకప్‌కి ఆస్ట్రేలియా న్యూజిలాండ్‌లు ఆతిథ్యం ఇస్తే ఆదేశాల ఆర్థికవ్యవస్థకు 347 మిలియన్ డాలర్లమేర లబ్ధికలిగింది. 2019లో ఆతిథ్యం ఇచ్చిన ఇంగ్లండ్ మార్కెట్‌కు 447.8 మిలియన్ డాలర్ల లబ్ధిచేకూరింది. మార్కెట్‌కు ఏకంగా 1.6 బిలియన్ డాలర్లమేర ప్రయోజనం ఉందని అంచనావేసింది.



## ఆసియా క్రీడలకు బయలుదేరిన క్రికెట్‌టీమ్

హ్యాంగ్జౌ: చైనాలోని హ్యాంగ్జౌనగరంలో జరకుగుతున్న ఆసియా క్రీడల్లో పురుషుల క్రికెట్ జట్టు రెడీ అవుతోంది. రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వంలోని భారత పురుషుల క్రికెట్‌జట్టు చైనాలోని హ్యాంగ్జౌ నగరానికి చేరుకుంది. ఇప్పటికే ఈ క్రీడల్లో హర్మన్‌ప్రీత్‌కౌర్ ఆధ్వర్యంలోని మహిళల జట్టు గోల్డ్‌సాధించింది. ఇతర క్రీడల్లోకూడా భారీ క్రీడాకారులు పతకాలనుసాధిస్తున్నారు. ఆసియా క్రీడల్లో చాలా ఏళ్ల తర్వాత క్రికెట్‌ను మళ్లీచేర్చారు. మహిళల జట్టు పూర్తిస్థాయి జట్టును పంపిచ్చడంతో ఆ జట్టు గోల్డ్ కొట్టింది. ఇక గైక్వాడ్ ఆధ్వర్యంలోని ద్వితీయశ్రేణి జట్టును బిసిసిఐ ఏసియన్‌గేమ్స్‌కనఓసం ఎంపిక చేసింది. జాతీయ క్రికెట్ అకాడమీ చీఫ్ వివిఎస్ లక్ష్మణ్ ఈ జట్టుకు హెడ్‌కోచ్‌గా ఉన్నాడు. ఐసిసి ర్యాంకింగ్స్‌తో ఈటోర్నీలో భారత జట్టు నేరుగా క్వార్టర్స్‌కు అర్హత సాధించింది. భారత్‌తోపాటు పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లు కూడా క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరాయి. గ్రూప్‌దశ మ్యాచ్‌లు అక్టోబరు రెండుతో ముగుస్తాయి. భారత్ తన తొలిమ్యాచ్‌ను అక్టోబరు 3న ఆడనుంది. ప్రత్యర్థి ఎవరనేది ఇంకా డిసైడ్‌కాలేదు. టి20 ఫార్మాట్‌లో పోరు జరుగుతుంది. ఈమ్యాచ్ గెలిస్తే భారత్ సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. అక్టోబరు ఆరున సెఫైనల్, ఫైనల్‌మ్యాచ్ అక్టోబరు ఏడున జరుగుతుంది. ఈమ్యాచ్ గెలిచిన జట్టు స్వర్ణపతకం సాధిస్తుంది. రన్నరప్ టీమ్‌కు రజతపతకం దక్కుతుంది. మూడోప్లేస్‌కోసం జరిగే మ్యాచ్‌లో విజేతగా నిలిచిన జట్టుకు కాంస్యపతకం లభిస్తుంది. జట్టులో రుతురాజ్‌గైక్వాడ్, యశస్విజైస్వాల్, రాహుల్‌త్రిపాఠి, రింకూసింగ్, తిలక్‌వర్మ,జితేష్‌శర్మ, వాషింగ్టన్‌సుందర్, షాబాజ్ అహ్మద్; రవిబిష్ణోయ్, ఆవేశ్‌ఖాన్, అర్షదీప్‌సింగ్; ముకేష్‌కుమార్, శివంమావి, శివందూబే, ప్రభ్‌సిమ్రన్ సింగ్ లు జట్టుసభ్యులుగా ఎంపికయ్యారు.



## తొలిమ్యాచ్‌కు ఆసీస్ కెప్టెన్ దూరం?

అహ్మదాబాద్: గతప్రపంచకప్‌కు రన్నరప్‌లుగా నిలిచిన న్యూజిలాండ్‌కు ఈ ప్రపంచకప్ ఆరంభంలో షాక్ తగిలింది. అహ్మదాబాద్‌లో జరిగే వరల్డ్‌కప్ తొలిమ్యాచ్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ ఆడటంలేదని తేలింది. ఈ ఏడాదిజరిగిన ఐపిఎల్ తొలిమ్యాచ్‌లోనే బౌండరీవద్ద విలియమ్సన్ గాయపడిన సంగతి తెలిసిందే. ఈగాయం వల్ల ఇప్పటివరకూ విలియమ్సన్ పెద్దగా క్రికెట్ ఆడలేదు. మళ్లీగ్రౌండ్‌లోకి వచ్చిన ఆతడిని ప్రపంచకప్ కోసం ఎంపికచేసారు. గత వరల్డ్‌కప్‌లో ఫైనల్ వరకూవెళ్లిన కివీస్ ఇంగ్లండ్‌చేతిలో ఓటమి చెందింది. ఆమ్యాచ్ సూపర్ ఓవర్‌కూడా డ్రా కావడంతో ఎక్కువ బౌండరీలు కొట్టిన జట్టును విజేతగా ప్రకటించారు. ఈసారి కూడా ఈ రెండుజట్లమధ్యనే పోటీ ఆరంభం అవుతోంది. ఇలా ఒక టీమ్ పర్మనెంట్ కెప్టెన్ గతంలో వరల్డ్‌కప్‌లో తొలతిమ్యాచ్‌ను మిస్ అయినపుడు అదే కెప్టెన్ చివరికి ట్రోఫీ నెగ్గాని ఫ్యాన్స్ కామెంట్లు పెడుతు న్నారు. 2015లో అప్పటి ఆసీస్‌కెప్టెన్ మైకేల్‌క్లార్క్ ఆ ఏడాది వరల్డ్‌కప్‌తొలిమ్యాచ్ మిస్ అయ్యాడు. చివరకు ఆతని కెప్టెన్సీలో ఆసీస్ ఆ వరల్డ్‌కప్ ట్రోఫీ ఆడింది. ఇదే విషయం చెపుతున్న అభిమానులు ఈసారి ఆ సెంటిమెంట్ వర్కవుట్ అవుతుందని చెపుతున్నారు.

## ప్రపంచకప్ కామెంటేటర్లనుప్రకటించిన ఐసిసి



దుబాయి: భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్‌కప్‌కు అంతర్జాతీయ క్రికెట్‌మండలి వ్యాఖ్యాతల పేర్లను ప్రకటించింది. 31 మంది సభ్యులతోకూడిన వ్యాఖ్యాతల వివరాలను శుక్రవారంప్రకటించింది. ఈప్యానెల్‌లోభారత్; ఆస్ట్రేలియా, పాకిస్థాన్, న్యూజిలాండ్ దేశాలకు చెందిన దిగ్గజ ఆటగాళ్లు ఉన్నారు. భారత్‌ఋంచి ఆరుగురికి మాత్రమే ఈసారి ఛాన్స్ లభించింది. టీమిండియా దిగ్గజ క్రికెటర్లు రవిశాస్త్రి, సునీల్ గవాస్కర్‌లతోపాటు దినేశ్‌కార్తీక్, సంజయ్ మంజ్రేకర్, అంజుమ్ చోప్రా, హర్షాభోగ్లే ప్రపంచకప్ వ్యాఖ్యాతల జాబితాలో ఉన్నారు.

టీమిండియా మాజీ ఓపెనర్ బిజెపి ఎంపి గౌతమ్ గంభీర్‌కు క్యామెంట్రీ ప్యానెల్ ఛాన్స్ రాలేదు. న్యూజిలాండ్‌నుంచి ఇయాన్ స్మిత్, సౌమన్ డౌల్, కేటీ మార్టిన్‌లకు ఛాన్స్‌వస్తే ఇంగ్లండ్‌నుంచి ఇయాన్‌మోర్గాన్, నాసర్ హుస్సేన్, మైఖేల్ ఆథర్టన్, మార్క్ నికోలస్; ఇయాన్ వర్డ్ ఉన్నారు. పాకిస్థాన్‌నుంచి రమీజ్‌రాజా వకార్‌యూనిస్ అథర్ ఆలీఖాన్, వెస్టిండీస్‌నుంచి ఇయాన్ బిషప్, శామ్యూల్‌బద్రి, దక్షిణాఫ్రికానుంచి షాన్ పోలాక్, కస్తూరినాయుడు, నటాలీ జెర్మనోస్; జింబాబ్వేనుంచి ఎంపులలో ఎంబాంగ్వా, శ్రీలంకనుంచి రెసల్ ఆర్నాల్డ్ కామెంట్రీ జాబితాలో చేరారు. వార్మప్ మ్యాచ్‌లనుంచే బాధ్యతలు స్వీకరించనున్నారు. ఐదునుంచి మెగా టోర్నీ షురూ అవుతుంటే తొలిమ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్‌లు తలపడుతున్నాయి.

## బంగ్లా క్రికెటర్లమధ్య రాజుకున్న చిచ్చు



ఢాకా: వన్డే వరల్డ్‌కప్ పుణ్యమా అని క్రికెటర్లమధ్యకూడా గొడవలు పెరిగిపోతున్నాయి. బంగ్లా జట్టులో ఇదే జరుగుతోంది. ఆ టీమ్ వెటరన్ బ్యాటర్ తమీమ్ ఇక్బాల్, కెప్టెన్ షకీబల్ హాసన్‌లమధ్య ఉప్పునిప్పుగా వ్యవహారం కొనసాగుతోంది. ఆసియాకప్‌కు కొన్నిరోజుల ముందే జట్టు కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పిన తమీమ్ క్రరికెట్‌నుంచి కూడారిటైర్మెంట్ తీసుకున్నాడు. తమీమ్ మళ్లీ యూటర్న్ తీసుకుని ఆసియాకప్ ఆడకపోయినా ప్రపంచకప్‌లో ఆడతాడని అంతా భావించారు. అయితే టోర్నీలో కేవలం నాలుగైదు మ్యాచ్‌లే ఆడతానని తమీమ్ ఆఫర్ ఇచ్చాడట. దీనితో షకీబల్ అసలు టీమ్‌లో తమీమ్ అక్కర్లేదని చెప్పాడట. ఠఅంతేకాకుండా తమీమ్‌పై షాకింగ్ కామెంట్స్ చేసాడు.

బోర్డు అధికారులు తనను మిడిలార్డర్‌లో ఆడమన్నారని, కానీ తనకు అదిఇష్టంలేదన్నాడు. దీనిపై షకీబల్ హాసన్ మాట్లాడుతూ ఇది చిన్నపిల్లల గొడవలా ఉందని, బ్యాట్‌నాది కాబట్టి నేనే ఆడతానంటున్నాడు. రోహిత్ వంటి బ్యాటర్లుకూడా ఏడోస్థానంలో మొదలై ఓపెనర్‌కువచ్చాడని గుర్తుచేసాడు. జట్టుకోసం కాకుండా వ్యక్తిగత ప్రాప కంకోసం ఆలోచిస్తే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని షకీబల్ మండిపడ్డాడు.ఇలాంటి అన్‌ఫిట్‌ప్లేయర్‌ను తీసుకెళ్లలేనని షకీబల్‌అన్నాడుదీనితో ఇరువురి మధ్య టఫ్‌ఫైట్ నడుస్తోంది.

## 38గంటలు ఎకానమీ క్లాస్‌లో నరకం!

### ఇంగ్లండ్ క్రికెటర్ జానీ బెయిర్‌స్టో



గువాహటి: ప్రపంచకప్‌కోసం ఇంగ్లండ్‌క్రికెట్‌జట్టు భారత్‌కు చేరింది. గువాహటి వేదికగా టీమిండియాతో వార్మప్ మ్యాచ్‌లో తలపడుతోంది. జట్టుప్రయాణంపై మాత్రం జానీ బెయిర్‌స్టో తీవ్ర అసహనం వ్యక్తంచేసాడు. దాదాపు 38 గంటల పాటు ఎకానమీక్లాస్‌లోనేప్రయాణించినట్లు వెల్లడించాడు. తనను అయోమయానికి గురిచేసిందన్నాడు. అంతా గందరగోళంగా మారింది. విమానం లోకి ప్రవేశించాక దాదాపు 38గంటలకు పైగా ప్రయాణం సాగిందని బెయిర్‌స్టో ఇన్‌స్టాస్టోరీపోస్టుచేసాడు. ఇమేజ్‌లో కెప్టెన్ జోస్ బడట్లర్, వోక్స్‌లుకూడా కనిపించారు. వారిద్దరితోపాటు ఇతరప్రయాణీకులు కూడా ఉన్నారు. తాజాగా గువాహటికి భారత్, ఇంగ్లండ్ ఆటగాళ్లు చేరుకున్నారు. శనివారం రెండుదేశాలమధ్య వార్మప్ మ్యాచ్ జరుగుతుంది. ఇంగ్లండ్ ఆటగాళ్లు మొయిన్ ఆలీ, ఆదిల్‌రషీద్, జోరూట్, బెన్‌స్టోక్స్‌తోపాటు సహాయక కోచింగ్ సిబ్బంది జట్టుకోసం కేటాయించిన బస్సులో హోటల్‌కుచేరారు. ఇంగ్లండ్ జట్టులో జోస్ బట్లర్, మొయిన్ ఆలీ, గ్యాస్ ఆట్కిన్‌సన్, జానీ బెయిర్‌స్టో, హ్యారీబ్రూక్, సామ్‌కరన్, లియామ్ లివింగ్‌స్టోన్, డేవిడ్ మలన్, ఆదిల్‌రషీద్, జోరూట్, బెన్‌స్టోక్స్, రీస్‌టోప్లే, డేవిడ్‌విల్లే, మార్క్‌వుడ్, క్రిస్ వోక్స్‌లున్నారు.

# గూగుల్, మెటా, ఎక్స్‌కు భారత్ షాక్!

వాషింగ్టన్, సెప్టెంబరు 29: మెటా, ఎక్స్, గూగుల్ సంస్థలకు భారత్ భారీ షాక్ ఇవ్వనుంది. త్వరలో ఆయా సంస్థల నుంచి 18శాతం ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ వసూలు చేయనున్నట్లు తెలుస్తోంది. పలు నివేదికల ప్రకారం, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్ డైరెక్ట్ టాక్స్ అండ్ కస్టమ్ విభాగం ఐజిఎస్టీ నుంచి ఒఐడిఎఆర్ సంస్థలకు ఇకపై మినహాయింపు ఇవ్వబోదని తెలుస్తోంది. అక్టోబర్ నుంచి భారత్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న విదేశీ అడ్వర్టైజింగ్, క్లౌడ్ సర్వీస్, మ్యూజిక్, సబ్‌స్క్రిప్షన్ సర్వీసులు, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ సేవలందిస్తున్న ఆయా కంపెనీల నుంచి ఐజిఎస్‌టిని వసూలు చేసేందుకు కేంద్రం సిద్ధమైందంటూ ఈ అంశంలో ప్రమేయం ఉన్న ఓ సీనియర్ ప్రభుత్వ అధికారి తెలిపారు. ప్రస్తుతం ఒఐడిఎఆర్ సంస్థలు ఎలాంటి టాక్స్ చెల్లించే పనిలేదు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆయా సంస్థలకు పన్ను




నుంచి మినహాయింపులు ఇస్తున్నాయి. కేవలం బిజినెస్ టూబిజినెస్ సర్వీస్‌లు అందించే కంపెనీలు మాత్రమే టాక్స్‌లు చెల్లిస్తున్నాయి. తాజాగా పన్నుల విభాగం తీసుకున్న నిర్ణయంతో ఒఐడిఎఆర్ సంస్థ లైన మెటా, ఎక్స్, గూగుల్ వంటి సంస్థలమీద పన్నుభారం పడనుంది. ఒడిఐఆర్‌ని ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్ డేటాబేస్ యాక్సెస్ అండ్ రీట్రీవల్ సర్వీసెస్ అని పిలుస్తారు. ఈ విభాగంలో సేవలందించే సంస్థలు వ్యక్తులు లేదంటే కస్టమర్లతో ఎలాంటి భౌతిక సంబంధంఉండదు. ఆన్‌లైన్ ద్వారా వినియోగదారుల అవసరాల్ని తీర్చుతాయి. గూగుల్, మెటా, ఎక్స్‌తో పాటు ఆన్‌లైన్ ద్వారా కస్టమర్ల అవసరాల్ని తీర్చే కంపెనీలు ఈ ఒఐడిఐఆర్ విభాగం కిందకే వస్తాయి.

## జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ పతనం

ముంబై, సెప్టెంబరు 29: దేశంలో అత్యంత విలువైన కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పేరుగాంచింది. అయితే జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ డీమెర్జర్ అనంతరం కంపెనీ స్టాక్ విలువ దాదాపు 11శాతం పడిపోయింది. జులై 20నుంచి చూస్తే దాదాపు లక్షా 90వేల కోట్ల మార్కెట్ విలువ ఆవిరైంది. జెఎఫ్ఎస్ డీమెర్జర్ తర్వాత పరిస్థితిని గమనిస్తూ వచ్చిన బ్రోకరేజ్ సంస్థలు, రిలయన్స్‌పై సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు అన్నీ బై రేటింగ్ ఇస్తున్నాయి. కొన్నైతే ఏకంగా టార్గెట్ ప్రైస్ 3వేల వరకు చెబుతుండడం విశేషం. వీటికి తోడు క్యూఐఎ, కెకెఆర్ వంటి స్ట్రాటజిక్ ఇన్వెస్టర్స్ కూడా రిలయన్స్ రిటైల్ వెంచర్స్‌లో వాటా దక్కించుకున్నారు. ఎడిఐఎ 600 మిలియన్ డాలర్లను రిటైల్ బిజినెస్‌లో ఇన్వెస్ట్ చేయాలని చూస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే రిలయన్స్‌పై బై రేటింగ్‌కు తాము కట్టుబడి ఉన్నట్లు నోమురా ఇండియా పేర్కొంది. 2024లో తన రెఫైనరీ బిజినెస్ ద్వారా కంపెనీకి మంచి మార్జిన్ లభిస్తున్నట్లు తెలిపింది. రిఫైనరీ మార్జిన్స్‌లో పెరుగుతున్న ప్రతి డాలర్‌కు ఎబిటా 2 శాతం, ఇపిఎస్ 5శాతం ఉండనున్నట్లు పేర్కొంది. భారీగా వృద్ధి అవకాశాలు ఉన్న కొత్త రంగాల్లోకి రిలయన్స్ అడుగుపెడుతుండడం కలిసిరానున్నట్లు ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ మోర్గాన్ స్టాన్లీ తెలిపింది. తద్వారా దాదాపు 15 స్థిరమైన వృద్ధితో రాబడిని పెంచుకోనున్నట్లు వెల్లడించింది. బ్రాడ్‌బ్యాండ్ బిజినెస్‌లో పెరుగుతున్న చందాదారులతో పాటు గ్యాస్‌ఉత్పత్తి కూడా వృద్ధి చెందుతున్నట్లు తన నోట్‌లోపేర్కొంది. తద్వారా మార్జిన్‌లు మరింత మెరుగుపడతాయని భావిస్తోంది. మరిన్ని కొత్త స్టోర్లను జోడించడంతో కన్స్యూమర్ రిటైల్ బిజినెస్ కూడా బాగా వృద్ధి చెందుతున్నట్లు మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది.




## మాస్టర్ కాంపోనెంట్స్ లిస్టింగ్ అంతంతే!


ముంబై, సెప్టెంబరు 29: దేశీయ స్టాక్ మార్కెట్లో శుక్రవారం మాస్టర్ కాంపోనెంట్స్ కంపెనీ ఎంట్రీ ఇచ్చింది. అయితే షేర్ల లిస్టింగ్ చాలా మందకొడిగా జరిగింది. ఐపిఒ ధర అయిన రూ.140 కంటే స్వల్పంగా 0.28శాతం అధిక ధరకు మార్కెట్లోకి అడుగుపెట్టాయి. దీంతో మంచి లాభాలను ఆశించిన ఇన్వెస్టర్లు నిరాశకు గురయ్యారు. ఐపిఒ కోసం ఒక్కో లాట్‌లో 1000 షేర్ల చొప్పున కంపెనీ విక్రయించింది. మాస్టర్ కాంపోనెంట్స్ తన ఐపిఒ ద్వారా రూ.15.43 కోట్లను మార్కెట్ల నుంచి సమీకరించింది. ఈ ఐపిఒలో మొత్తంగా 7లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. దీనిద్వారా రూ.9.80 కోట్లను సమీకరించింది. అలాగే ఆఫర్ ఫర్ సేల్ రూపంలో 4.02 లక్షల ఈక్విటీ షేర్లను విక్రయించి రూ.563 కోట్లను సేకరించింది. ఐపిఒ ద్వారా వచ్చిన సొమ్మును కార్పొరేట్ లక్ష్యాలు, వర్కింగ్ కేపిటల్ అవసరాల కోసం వినియోగించాలని నిర్ణయించింది. కంపెనీ ప్రధానంగా మౌల్డింగ్ వ్యాపారంలో ఉంది. ఎలక్ట్రికల్, ఇండస్ట్రియల్, మెడికల్, ఆటోమోటివ్ రంగాలఉత్పత్తులకు అవసరమైన కాంపొనెంట్స్ తయారీ వ్యాపారంలో కంపెనీ ఉంది. ఈ రంగంలో ఇప్పటికే గట్టి పోటీ ఉన్నందున కొన్ని బ్రోకరేజీలు ఈ ఐపిఒను కొనుగోలు చేయకుండా ఉంటే మంచిదనే అభిప్రాయాన్ని వ్యక్తంచేశాయి. అందువల్ల గ్రేమార్కెట్లో కంపెనీ షేర్లకు ఎలాంటి ప్రీమియం కూడా పలకలేదు.




# వాణిజ్యం

## భారత్ అత్యంత విలువైన బ్రాండ్‌గా టిసిఎస్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: భారత్‌లో అత్యంత విలువైన బ్రాండ్‌గా ఐటి దిగ్గజ సంస్థ 'టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్' తన స్థానాన్ని ఈ యేడాదీ నిలబెట్టుకుంది. కంపెనీ బ్రాండ్ విలువ 43 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు మార్కెటింగ్ డేటా, అనలిటిక్స్ సంస్థ తన నివేదికలో పేర్కొంది. బిజినెస్ టెక్నాలజీ కేటగిరీలో కఠినమైన పరిస్థితులు ఉన్నప్పటికీ, టిసిఎస్ ఈ ఘనత సాధించినట్లు తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న డిజిటల్ పరివర్తనను టిసిఎస్ విజయవంతంగా సొమ్ము చేసుకుంటోందని విశ్లేషించింది. ఈ యేడాది అగ్రగామి 75 విలువైన భారతీయ బ్రాండ్‌ల విలువ 4 శాతం తగ్గి 379 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్లు మార్కెటింగ్ డేటా, అనలిటిక్స్ సంస్థ కంటార్ తన నివేదికలో పేర్కొంది. కంపెనీ విక్రయాల్లో విదేశీ అమ్మకాల వాటా గణనీయంగా ఉన్న కారణంగా టిసిఎస్, ఇన్ఫోసిస్ వంటి బ్రాండ్ల విలువ తగ్గిందని తెలిపింది. అంతర్జాతీయ విపణుల్లో కీలకంగా వ్యవహరిస్తున్న సర్వీసెస్ ప్లాట్‌ఫామ్స్, బిజినెస్ టెక్నాలజీ రంగంలోని కంపెనీల బ్రాండ్ల విలువ పడిపోయినట్లు వెల్లడించింది. అంతర్జాతీయ ఒత్తిళ్లు, మందగమన భయాలు, భౌగోళిక రాజకీయాల అనిశ్చితులు ప్రభావం చూపినట్లు వివరించింది. ఈ యేడాది టిసిఎస్ బ్రాండ్ విలువలో 6శాతం, ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువలో 17శాతం క్షీణత నమోదైనట్లు తెలిపింది. బ్రాండ్‌లవిలువ విషయంలో భారత్ బలంగా ఉందని కూడా నివేదిక వెల్లడించింది. ప్రపంచవ్యాప్త బ్రాండ్ల విలువలో 20శాతం క్షీణత కనిపించగా, భారత్‌లో అది నాలుగుశాతంగానే నమోదైనట్లు పేర్కొంది. కరోనా తర్వాత వచ్చిన రికవరీ ప్రభావం తగ్గినప్పటికీ, దేశీయ వినియోగం వల్ల భారత్ ఈ విషయంలో బలంగా ఉందని వివరించింది. ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో బ్రాండ్ విలువ 23శాతం పడిపోగా, భారత్‌లో మాత్రం ఇది 14శాతానికే పరిమితమైందని తెలిపింది. దేశ జిడిపి యేటా ఏడు శాతం సిఎజిఆర్ చొప్పున వృద్ధి చెందినట్లు గుర్తు చేసింది. అదే బ్రాండ్‌ల విలువ మాత్రం 19శాతం పెరిగినట్లు తెలిపింది. రాబోయే యేళ్లలో మరింత వేగవంతమైన వృద్ధి నమోదవుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. కేటగిరీల వారీగా చూస్తే టెక్నాలజీ తర్వాత వాహన రంగ బ్రాండ్ల విలువలో అత్యధికంగా 19శాతం వృద్ధి నమోదైనట్లు పేర్కొంది. టిసిఎస్ బ్రాండ్ విలువం 59శాతం పెరిగి 1.90బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు తెలిపింది. తర్వాత మహీంద్రా విలువ 19శాతం పెరిగి 2.01 బిలియన్ డాలర్లకు చేరినట్లు వెల్లడించింది. మొత్తం భారతీయ బ్రాండ్‌ల విలువకు ఆర్థిక సేవలు, టెలికం విభాగాలు కూడా గణనీయ వాటాను సమకూర్చాయని తెలిపింది.




## డ్రైవర్ ఖాతాలో రూ.9వేల కోట్లు..బ్యాంకు సిఇఒ రాజీనామా

తిరువనంతపురం, సెప్టెంబరు 29: ఒక పెద్ద పొరపాటు ఏకంగా సంస్థ అధినేత రాజీనామాకు దారితీసింది. చెన్నైకి చెందిన ఓ క్యాబ్ డ్రైవర్ ఖాతాలో పొరపాటున రూ.9వేల కోట్లు జమ అయ్యాయి. తమిళనాడు మర్కంటైల్ బ్యాంకులో ఈ ఘటన జరిగింది. చెన్నైకి చెందిన క్యాబ్ డ్రైవర్ రాజ్ కుమార్‌కు తమిళనాడు మర్కంటైల్ బ్యాంకులో ఖాతా ఉంది. పొరపాటున అతడి ఖాతాలో వారంక్రితం రూ.9వేల కోట్లు జమ అయ్యాయి. అది చూసి రాజ్‌కుమార్ ఆశ్చర్యపోయాడు. దాని నిజం అని నమ్మకుండా, స్కామ్ అని అనుమానించాడు. ఇది నిజమా లేక నకిలీయా? అని తెలుసుకుందామని చెప్పి, తన స్నేహితుడికి రూ.21వేలు బదిలీ చేశాడు. సాఫీగానే బదిలీఅయ్యాయి. అరగంట తర్వాత జరిగిన పొరపాటును బ్యాంకు గుర్తించింది. రాజ్‌కుమార్ ఖాతా నుంచి జమ అయిన మొత్తాన్ని వెనక్కి తీసేసుకుంది. ఇప్పుడు తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు ఎండి, సిఇఒ ఎస్ కృష్ణన్ తన పదవికి రాజీనామా చేశారు. తన పదవీకాలం ఇంకా రెండేొంతులు మిగిలి ఉన్నప్పటికీ వ్యక్తిగత కారణాల వల్లే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, సెప్టెంబరు 29: దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 320.90 పాయింట్లు పెరిగి 65,828.41 వద్ద నిలిచింది. నిఫ్టీ 114.75 పాయింట్లు పెరిగి 19,638.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.04 వద్ద నిలిచింది. ఎన్‌టిపిసి, టాటా మోటార్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, ఎస్‌బిఐ, అల్ట్రాటెక్ సిమెంట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సిఎల్ టెక్, టెక్ మహీంద్రా, టిసిఎస్, ఇన్ఫోసిస్, టైటాన్, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## ఎయిర్‌టెల్‌కు ట్రాయ్ రూ.2.81 కోట్ల పెనాల్టీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: ప్రముఖ టెలికం సంస్థ భారతీ ఎయిర్‌టెల్‌కు టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ రూ.2.81 కోట్ల జరిమానా విధించింది. అనధికారిక వాణిజ్య కాల్స్‌ను నిరోధించడంలో విఫలమైనందుకు పెనాల్టీ విధించింది. టెలికం కమర్షియల్ కమ్యూనికేషన్స్ కస్టమర్ ప్రిఫరెన్స్ రెగ్యులేషన్స్, 2018 నిబంధనలు ఉల్లంఘించినందుకు 2021 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి గానూ ట్రాయ్ ఈ జరిమానా విధించినట్లు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఎయిర్‌టెల్ పేర్కొంది. అయితే ట్రాయ్ ఆదేశాలను సమీక్షిస్తున్నామని, ఈ విషయంలో తదుపరి ఏం నిర్ణయం తీసుకోవాలన్నది పరిశీలిస్తున్నామని ఎయిర్‌టెల్ పేర్కొంది. మరోవైపు చందాదారులను ఇబ్బంది పెడుతున్న ప్రచార సందేశాలు, కాల్స్‌ను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని గతంలో టెలికం సంస్థలకు ట్రాయ్ ఆదేశాలు జారీచేసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.